01-10Pg1exHMNWJQEBPRCKLT.qxd:01-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:00 AM Page 1

సూపర్ GST సూపర్ సేవింగ్స్
డబుల్ ఇంజిన్ సర్కార్ - ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 & జీఎస్టీ 2.0

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం

సూపర్ GST సూపర్ సేవింగ్స్
డబుల్ ఇంజిన్ సర్కార్ - ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 & జీఎస్టీ 2.0

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 241 పేజీలు: 16 వెల: 6.50


## పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

**22 సెప్టెంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చిన తగ్గించిన GST రేట్లు**

రోజువారీ ఉపయోగించే అనేక వస్తువులపై
**0% లేదా 5% GST**
ఇప్పుడు ప్రధానంగా
2 పన్ను స్లాబ్ లు మాత్రమే

**సూపర్ GST సూపర్ సేవింగ్స్**

ప్రతి కుటుంబానికి ₹15,000 వరకు ఆదా!

వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల!

సులభతరమైన GST స్లాబ్ పద్ధతి

పన్ను తగ్గింపుతో సంక్షేమం... ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానం...

**99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితం... (లేదా) కేవలం 5% లేదా 18% GST మాత్రమే..**

| | గతంలో | ఇప్పుడు | ఆదా |
|---|---|---|---|
| కిరాణా సామాగ్రి | 18/12/5% | NIL/5% | 13% వరకు ఆదా |
| రోజువారీ నిత్యావసరాలు | 18/12% | 5% | 13% వరకు ఆదా |
| ఆరోగ్యం & జీవిత బీమా | 18% | NIL | 18% వరకు ఆదా |
| దుస్తులు & పాదరక్షలు | 12% | 5% | 7% వరకు ఆదా |
| మందులు | 12% | NIL/5% | 7-12% వరకు ఆదా |
| స్టేషనరీ | 12/5% | NIL/5% | 7% వరకు ఆదా |

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



**వీటిపై కూడా GST రేట్ తగ్గింపు**

| | సేవింగ్స్ |
|---|---|
| ట్రాక్టర్లు (1800 సిసి వరకు) | దాదాపు ₹ 40,000 |
| చిన్న కార్లు (1500 సిసి వరకు) | దాదాపు ₹ 70,000 |
| సైకిళ్లు/స్కూటర్లు (350 సిసి వరకు) | దాదాపు ₹ 8,000 |
| టెలివిజన్లు | దాదాపు ₹ 3,500 |
| ఎయిర్ కండిషనర్లు | దాదాపు ₹ 2,800 |

**GST బెటర్ & సింపుల్!**
జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్క నెలలో మీరు ఎంత ఆదా చేస్తున్నారో ఈ QR కోడ్ ద్వారా తెలుసుకోండి.

**డబుల్ ఇంజిన్ సర్కార్ - ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 & జీఎస్టీ 2.0**

01-10pg2exHMNWJQER.qxd:01-10pg2exHMNWJQER.qxd 1/1/02 6:46 AM Page 1





మంగళవారం వికె మల్హోత్రా భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఎపిలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సిఎం ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సిఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఎపిలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పి4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఎపిలో ఎయిర్‌బస్ ప్రాజెక్టు

>> గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరో స్పేస్ పాలసీని వివరించారు. తద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ప్రధాన యూనిట్‌తో పాటు సరఫరాదారులు, ఎంఎస్‌ఎంఇలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయాలని మంత్రి నారా లోకేష్ ఎయిర్ బస్ ను కోరారు. దీనివల్ల టైమ్ లైన్ రిస్కులు తగ్గడంతో పాటు లోకలైజేషన్ పెరిగి తక్కువ ఖర్చుతో విస్తృతస్థాయిలో తయారీ సాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్‌లలో అనేక సైటింగ్ ఆప్షన్స్ ఉన్నాయని, అవి ఎయిర్ బస్ ప్రోగ్రామ్ అవసరాలకు, సరఫరాదారుల క్లస్టరింగ్, రవాణ సౌకర్యాలు, భవిష్యత్ విస్తరణలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు. ఈ భేటీ కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా న్యూఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడిదారుల ప్రాధాన్య విధానాన్ని, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్ధిష్ట గడువులోగా ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలతో పాటు చంద్రబాబు బ్రాండ్, ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డ్‌ను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఎపి దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ రాష్ట్రంలో యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఎపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# పెట్టుబడుల ధామం ఎపి

>> వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జిఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపిఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఎపి సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది."అని ముఖ్యమంత్రి వివరించారు."తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ది కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఎపి కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఎపిలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎపిని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సిఎం చంద్రబాబు చెప్పారు.

# నిర్మాణ అనుమతుల ఫీజు రూపాయే

>> రూపాయి ఫీజు చెల్లిస్తే అనుమతులిచ్చేలా ఏర్పాట్లు చేసింది. ఈ నిర్ణయంతో ప్రజలకు ఏటా రూ.6 కోట్ల ఫీజుల భారం తప్పనుంది. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏటా 35 వేలకు పైగా ఇళ్లు,అపార్ట్‌మెంట్లు,ఇతర నిర్మాణాలకు అనుమతులిస్తున్నారు. వీటిపై ఫీజుల కింద రూ.1,500 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. మొత్తం అనుమతుల్లో పేద, మజధ్య తరగతి కుటుంబాలు 50 చదరపు గజాల్లోపు విస్తీర్ణంలో నిర్మించుకుంటున్న ఇళ్లు 25-30% వరకు ఉంటున్నాయి. రెండస్థుల్లో వీరు నిర్మించుకుంటున్నా ఇళ్లకు ఫీజుల కింద రూ.3 వేలు నుంచి రూ.4వేల వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో పేదలకు ఈ భారం తగ్గనుంది50 చదరపు గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు మిగతా నిర్మాణాల్లా పనులు పూర్తయినట్లుగా ధృవీకరణ అవసరం లేదు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం తీసుకోవాల్సిన పనికూడా లేదు. ఇందుకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం సవరించింది. ఇళ్లనిర్మాణానికే రూపాయి ఫీజు వర్తిస్తుంది. ఇదే స్థలంలో దుకాణాల వంటివి నిర్మిస్తే వాటికి యథా ప్రకారం ఫీజులు చెల్లించాలి 60 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలంఉండి.. దాన్ని 50 గజాలకు కుదించి చేపట్టేఇళ్ల నిర్మాణాలకు రూపాయి ఫీజు వర్తించదు. ప్రభుత్వ వివాదాస్పద స్థలాల్లో ఇళ్ళ నిర్మాణాలకు అనుమతులు తీసుకున్నట్లు తనిఖీల్లో వెల్లడైతే వాటిని రద్దు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.



మంగళవారం ఉదయ్‌పూర్‌లో బాలేశ్వరి మాతను రూ.51,51,151 కరెన్సీ నోట్లతో అలంకరించిన దృశ్యం

# కరెన్సీ నోట్లతో దుర్గామాత అలంకరణ

**ఉదయ్‌పూర్ (రాజస్థాన్), సెప్టెంబరు 30:** దసరా నవరాత్రుల సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌లో బాలేశ్వరి మాతను మంగళవారంనాడు దుర్గాష్టమి సందర్భంగా రూ.51,51,151 కరెన్సీ నోట్లతో అలంకరించి పూజలు నిర్వహించారు. బాలేశ్వర్ యువ మండల్ నేతృత్వంలో రూ.50, రూ.100, రూ.200,రూ.500 నోట్లతో దుర్గామాతను అలంకరించారు. గత మూడేళ్లుగా కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ చేస్తున్నామని, తొలి ఏడాది రూ.11,11,111లతో, రెండో ఏడాది రూ.21,21,121, మూడో రూ.31,31,131, నాల్గో ఏడాది అంటే ఈ సంవత్సరం రూ.51,51,151ల విలువైన కరెన్సీ నోట్లతో బాలేశ్వరి మాతను అలంకరించినట్లు బాలేశ్వర్ యువ మండల్ నిర్వాహకులు తెలిపారు. దుర్గాదేవి విగ్రహం చుట్టూ అన్ని వైపులా కరెన్సీ నోట్లను వేలాడదీసి ఉంటాయి. అమ్మవారి కిరీటం కూడా పూర్తిగా నోట్ల పొరలతో అలంకరించారు. ఇక ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో దుర్గామాత మండపాన్ని 400ఏళ్లనాటి రాజా రతన్ సింగ్ రాయల్ మాన్షియన్‌ను పోలి ఉండేలా రూపొందించారు. రూ.1.51 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. ఈ కరెన్సీ నోట్లతో అలంకరించిన దుర్గామాతను దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలు తరలివస్తున్నారు.

# బేబీ కిట్‌లో మరో రెండు వస్తువులు

>> వేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీ కిట్' పేరుతో పథకాన్ని పునః ప్రారంభించాలని నిర్ణయించింది. మొదట్లో 11 వస్తువులతో బేబీ కిట్ పంపిణీ చేయాలనుకుంది. ఈ కిట్‌కు అయ్యే ఖర్చును రాష్ట్ర బడ్జెట్ నుంచి అమలు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

గతంలో వీటికి ప్రజాదరణ ఉండడంతో బేబీ కిట్‌ల సరఫరా పథకాన్ని పునః ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని 2014-19లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసింది. తర్వాత అధికారంలో వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం కొన్ని సంవత్సరాలు అమలు చేసి రద్దుచేసింది. ప్రస్తుతం నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 13 వస్తువులతో కూడిన బేబీ కిట్ అందుబాటులో తీసుకురానున్నారు. రాష్ట్రంలో సగానికి పైగా ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి. త్వరలోనే తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ద్వారా 26 జిల్లాల్లోని డిఎంహెచ్‌వోలు, డిఇహెచ్‌ఎస్‌లు, జిజిహెచ్‌లకు రెండు సంవత్సరాల పాటు 'రేట్ కాంట్రాక్ట్' పద్ధతిలో కిట్లు సరఫరా చేసేలా జూన్‌లో టెండర్లు పిలిచింది. పలు సంస్థలు ఆసక్తి చూపించాయి. సీఎం ఆదేశాల మేరకు అదనంగా రెండు వస్తువులను చేర్చాల్సి రావడంతో మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఈపథకం అమలుకు రూ.65 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం నిధులివ్వగానే వెంటనే టెండర్లు పిలిచేందుకు ఏపీఎంఎస్ఐడీసీ సన్నాహాలు చేస్తోంది. బేబీ కిట్‌లో దోమ తెరతో కూడిన పరుపు, వాటర్ ప్రూఫ్ షీటు, దుస్తులు, న్యాప్కిన్లు, తువాలు, సబ్బు, సబ్బు పెట్టె, పౌడర్, ఆయిల్, షాంపూ, బొమ్మ ఇలా 11 వస్తువులు ఇచ్చేవారు. అయితే ఇప్పుడు ఫోల్డబుల్ బెడ్, బ్యాగ్‌నూ ఇవ్వనున్నారు. దీనితో వాటి సంఖ్య 13కి చేరింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చి, డిశ్చార్జి అయ్యేటప్పుడు తల్లులకు ఉచితంగా ఈ కిట్లు అందజేస్తారు. గతంలో ఒక్కో కిట్‌కు రూ.1,504 ఖర్చు అయ్యేదని అంచనా వేస్తే, ఈ రెండు వస్తువుల చేరికతో అదనంగా రూ.450 వ్యయం కానుంది



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి

## వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం

## కేంద్ర ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు వినతి

**విజయవాడ సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు.

పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు.

వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ సీఎం రమేష్ తదితరులు సీఎం చంద్రబాబును అనుసరించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాల్గొన్నారు.

# ప్రకాశం వద్ద తీవ్రస్థాయికి వరద

>> మండలం రామాపురం వద్ద వరద నీరు భారీగా రావడంతో ఆ గ్రామస్తులను పునరావాస శిబిరాలకు అధికారులు తరలించారు.

**లంక గ్రామాలకు ముప్పు**

వరద మరింత పెరిగితే గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడనుంది. నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి.

**ఒకటిన మరో అల్పపీడనం**

అక్టోబరు ఒకటిన బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. సోమవారం ఉత్తరాంధ్రతోపాటు నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కృష్ణా, గోదావరి పరీ వాహక ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్, నాలుగు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. పర్యాటకశాఖ బోట్లను తాళ్లతో కట్టేశారు. కృష్ణా నది పరీవాహక లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. గురటూరు జిల్లాలోని తుళ్లూరు, తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు చేరింది. తుళ్లూరు, కొల్లిపర మండలాల్లోని లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. కొల్లిపర, దుగ్గిరాల తుళ్లూరు, తాడేపల్లి మండలాల్లో 12 వేల ఎకరాల్లో వరి పంట నీటమునిగింది. కంద, అరటి, పసుపు, కూరగాయల తోటలు నీట మునిగాయి. దాదాపు నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు నీట మునిగినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, అమరావతి, అచ్చంపేట, మాచవరం మండలాల్లో పది వేల ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. కృష్ణాతీరంలోని ఎనిమిది మండలాల్లో పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కృష్ణాలో 1634 మంది రైతులకు సంబంధించిన 2174 ఎకరాలు ఉద్యానవన పంటలు నీట మునిగాయి. కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లోని అరటి, కంద, బొప్పాయి, తమలపాకులు, కూరగా యలు, మల్బరీ తదితర పంటలు ముంపుకు గురయ్యాయి. ఉత్తర కోస్తా బంగాళాఖాతం అనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆ ప్రాంతంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణం కేంద్రం మంగళవారం వెల్లడించింది. రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇక ఉత్తర అండమాన్ పరిసర ప్రాంతాలలో మంగళవారం అంటే.. ఈ రోజు ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని.. అది రేపు అంటే.. అక్టోబర్ 1వ తేదీ నాటికి మధ్య బంగాళఖాతంలో అల్పపీడనంగా మారుతుందని స్పష్టం చేసింది.

2వ తేదీ నాటికి పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి.. అది వాయుగుండంగా మారుతుందని చెప్పింది. ఇది 3వ తేదీ నాటి దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా జిల్లాల మధ్య తీరం దాటే ఆవకాశం ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు.. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. అందులోభాగంగా జిల్లా కలెక్టర్లకు కీలక సూచన చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. చెట్ల కింద నిలబడరాదన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# విద్యార్థులకు టీచర్లే మార్గదర్శకులు

>> సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. ఆలా కాకుండా సింప్లి సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్‌లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువుకుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఎఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీపై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డిఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డిఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డిఎస్సీని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకృతం కావాలని కోరారు. మెగా డిఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభా పేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేసారు.ఎస్ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డిఎస్సీలో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు.

అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు. మెగా డిఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణలకు రూ. 50,000 చెక్‌లను మంత్రి పార్థసారథి అందించారు. అదేవిధంగా ఎస్ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్థసారథి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కె. శ్రీనివాస్, ఐపిఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్వీజీ ఆంజనేయులు, మెగా డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
నవమి సా.6.56
పూర్వాషాఢ ఉ.8.04
వర్జ్యం : సా.4.26-సా.6.07
దు.ఉ.11.34-మ.12.22
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**వృషభం:** గృహం, స్థలాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లాభిస్తాయి.

**సింహం:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు. మానసిక ప్రశాంత పొందుతారు.

**కన్య :** రాజకీయ, కళా రంగాల వారికి విదేశీ పర్యటనల సూచన.

**తుల :** చేపట్టిన పనులలో అనేకమైనవాటిని విజయవంతంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. నూతన వ్యక్తులు పరిచయాలు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** ఒత్తిడుల నుండి బయట పడతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జిఎస్టీ తగ్గింపుతో సాగుకు ఊపిరి

>> సేవింగ్స్' కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చడలవాడ నాగరాణి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. పరిణితితో కూడిన కలెక్టర్ డ్రైవింగ్ చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. మంత్రి శ్రీనివాస వర్మ కూడా నాగరాణితో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు కూడా ట్రాక్టర్ నడిపి రైతులకు ప్రోత్సాహం ఇచ్చారు.

సెప్టెంబర్ 22 నుండి కొత్త జిఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని మంత్రి వివరించారు. 12 లేదా 7 శాతం ఉన్న పన్ను ఇప్పుడు 5 శాతానికి పరిమితం కావడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య, విద్య, బీమా రంగాల్లో కూడా జిఎస్టీ తగ్గిందని తెలిపారు. కొన్ని వస్తువులు జీరో శాతానికి తగ్గించబడ్డాయని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు పాకాల వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా వ్యవసాయ రంగం 2 శాతం వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఇప్పుడు జిఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబం నెలకు రూ 3,000 - 5,000 వరకు ఆదా చేసుకోవచ్చని అన్నారు.

కలెక్టర్ నాగరాణి జిఎస్టీ తగ్గింపు వల్ల సాధారణ ప్రజలకు నిజమైన ఉపశమనం లభిస్తోందని చెప్పారు. ఆహారం, మందులు, పాఠ్యపుస్తకాలు, బట్టలు, రవాణా వంటి వాటికి పన్నులు తగ్గించారని వివరించారు. మత్స్యకారులు, చిన్నతరహా వ్యాపారులు, నేత కార్మికులు, శిల్పులు, జిమ్‌లు, టూరిజం, లాజిస్టిక్స్ రంగాల వారికి ఉపయోగం కలుగుతుందని తెలిపారు.

జీఎస్టీ స్లాబులు నాలుగు నుంచి రెండు మాత్రమే మిగిలాయని చెప్పారు. రాష్ట్రానికి ఏడాదికి రూ. 8,000 కోట్ల నష్టం వచ్చినా ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా హస్తకళలు, నూలు రంగానికి జీరో శాతం జిఎస్టీ అమలు పెద్ద ఊరట అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

01-10Pg3fKV.qxd:01-10Pg3fKV.qxd 1/1/02 6:47 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 241 పేజీలు: 16 వెల: 6.50

## అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి : కేంద్రమంత్రితో సిఎం

2లో




# పెట్టుబడుల ధామం ఎపి

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మా విధానం

ఇన్వెస్ట్‌మెంట్ల ఆకర్షణలో మాకు ట్రాక్ రికార్డు ఉంది

తీర ప్రాంతం మాకున్న బలం

విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలు రావాలి

ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సిఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం.

ప్రధాని మోడీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పి4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సిఎం చెప్పారు. 2026 జనవరి నాటికి ఎపి రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే... అందులో ఎపిలోనే 160 గిగా

>>2


మంగళవారం న్యూఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డుతో సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహననాయుడు, మంత్రి లోకేష్, ఇతరులు

## రాష్ట్రానికి ఎయిర్‌బస్ ప్రాజెక్టు

సంస్థ బోర్డుతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

ఏరోస్పేస్ హాబ్‌గా రాష్ట్రం, యూనిట్‌కు పూర్తిగా సహకారం : మంత్రి

**విజయవాడ, సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎయిర్‌బస్ ప్రాజెక్టు ఏర్పాటుకు అన్నివిధాలుగా సహకరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాన యూనిట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ క్లస్టర్‌ను ఏర్పాటుచేస్తే అందుకు అవసరమైన అన్నింటిని అందుబాటులో ఉంచుతామన్నారు. విమానాల తయారీ సంస్థ, ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం రాష్ట్రం మరో ముందడుగు వేసింది. న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీలో ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్‌తో పాటు ఎయిర్ బస్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మేకిన్ ఇండియా, స్వదేశీకరణ అవకాశాల అన్వేషణలో భాగంగా ఎయిర్ బస్ బోర్డ్ మొదటిసారి భారతదేశానికి రావడం జరిగింది. రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్ ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్1, టైర్2 సరఫరాదారుల సహా ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు. ఎపిలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమి లభ్యతతో పాటు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి,

>>2

## రాజమండ్రి-తిరుపతి మధ్య విమానం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాజమండ్రి - తిరుపతి మధ్య అలయన్స్ ఎయిర్ కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ప్రారంభోత్సవం అక్టోబర్ 1, 2025 ఉదయం 9 గంటలకు రాజమండ్రి విమానాశ్రయంలో జరుగుతుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారు. ఈ కొత్త సర్వీసుతో ప్రజలు సులభంగా, త్వరగా రాజమండ్రి - తిరుపతి మధ్య ప్రయాణించ గలుగుతారు.

## చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు

ప్రభుత్వ నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో చిరు కాంట్రాక్టర్లకు ప్రభుత్వం దసరా శుభవార్త తెలిపింది. 2014-19 మధ్య పనులు చేసిన చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నిర్ణయించింది.దాదాపు ఏడేళ్లుగా ఈ బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో రూ.5 లక్షల మేర బిల్లుల చెల్లింపునకు ఆర్థికశాఖ నిర్ణయం తీసుకుంది. ఎపిలో 2019 నుంచి ఇప్పటివరకు చేపట్టిన పనులకు రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపుకు ఎపి ఆర్థికశాఖ నిర్ణయం తీసుకుంది. దీనివలన ఎపిలో దాదాపు రూ.400 కోట్ల మేర చిరు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.

## పేదల ఇళ్ల నిర్మాణ అనుమతుల ఫీజు రూపాయే

పేద, మధ్యతరగతికి తగ్గనున్న భారం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** పుర,నగరపాలక సంస్థలు,నగర పంచాయితీల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్ల నిర్మాణ అనుమతుల ఫీజులు భారం కాకుండా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50 చందరపు గజాల్లోపు విస్తీర్ణంలో చేపట్టే జీ+1,ఆ లోపు భవన నిర్మాణానికి ఫీజు రూపాయింగా నిర్ణయించింది. ధరఖాస్తుతోపాటు ఇంటి నిర్మాణానికి సంబంధించి డ్రాయింగ్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి

>>2

# విద్యార్థులకు టీచర్లే మార్గదర్శకులు


మంగళవారం డిఎస్సీ సక్సెస్ మీట్‌లో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి

'సింప్లీ సిటింగ్, మంత్లీ టేకింగ్'లా ఉపాధ్యాయులు ఉండకూడదు..

మంచి ఉపాధ్యాయుడు ఒక భావితరాన్ని మార్చగలడు: మంత్రి పార్థసారధి

**విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. మంగళవారం నగరంలో మెగా డిఎస్సీ 2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొలుసు పార్ధసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డిఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు.

డిఎస్సీలో ఉద్యోగం సాధించినవారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్‌కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్దులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్‌లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు.

ఒకప్పుడు టీచర్‌లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్‌లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా,

>>2



## ఎన్టీఆర్ బేబీ కిట్‌లో మరో రెండు వస్తువులు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన వారికి ఉచితంగా అందించే ఎన్టీఆర్ బేబీ కిట్‌లో మరో రెండు అదనపు వస్తువులు చేర్చారు. ఇటీవల ఈ కిట్‌ను పరిశీలించిన సిఎం చంద్రబాబు నాయుడు అదనంగా ఫోల్డబుల్ బెడ్, బ్యాగ్‌ను చేర్చాలని ఆదేశించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ దీని కోసం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం సుమారు 3.20 లక్షల మంది తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. శిశు ఆరోగ్య సంరక్షణ కోసం 2016లో టిడిపి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆతర్వాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం కొన్నాళ్లు అమలు చేసి నిలిపి

>>2


మంగళవారం జిఎస్టీ అవగాహన ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి, ట్రాక్టర్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ

## జిఎస్టీ తగ్గింపుతో సాగుకు ఊపిరి

-కేంద్రమంత్రి భూపతిరాజు

సంస్కరణల అవగాహన ర్యాలీలో ట్రాక్టర్ నడిపి ఆకట్టుకొన్న కలెక్టర్ నాగరాణి

**విజయవాడ సెప్టెంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ తగ్గించడం రైతులకు పెద్ద ఊరట కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. భీమవరం లూథరన్ స్కూల్ మైదానంలో మంగళవారం 'సూపర్ జిఎస్టీ - సూపర్

>>2

# ప్రకాశం వద్ద తీవ్రస్థాయికి వరద

నీట మునుగుతున్న ఇళ్లు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

నది ఘాట్లలో స్నానాలపై నిషేధం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ వరద ఉధృతి తీవ్రస్థాయికి చేరుతుంది.ఆనకట్ట వద్దకు 6,86,074 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది.ఇక్కడ రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఏడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దసరా శరన్నవరాత్రులకు వచ్చే యాత్రికులు నది ఘాట్లలో స్నానాలు చేయరాదని, జల్లు స్నానం మాత్రమే ఆచరించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ స్నానాల కోసం నదిలోకి దిగకూడదని హెచ్చరించింది.


ప్రకాశం బ్యారేజీ వద్ద వరద దృశ్యం

**పునరావాస శిబిరాలకు తరలింపు**

ఏకకాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని పలుగ్రామాల్లోకి వరదనీరు చేరింది. పల్నాడు జిల్లా దాచేపల్లి

>>2

## వచ్చే ఫిబ్రవరికి ముందే హెచ్-1బి వీసాల్లో మార్పులు

5లో

మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కాని మంచివారుగా మారటం అరుదు.

-స్వీడెన్ బర్గ్

# ఇక 'పైరసీ' ఆటకట్టేనా!

పైరసీ అనగానే చలనచిత్ర ప్రపంచాన్ని ఊపేస్తున్న రక్కసి. దీని బారినపడి తెలుగు చిత్రసీమలో డబ్బు పోసి చిత్రనిర్మాణం సాగిస్తున్న నిర్మాతలకు దాదాపు రూ.3700కోట్ల నష్టం వాటిల్లిందని తేల్చారు. ఇది ఏమంత చిన్న మొత్తం కాదు. సినిమాల మీద ఆధారపడి ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. చిన్నాచితక ఎవరైతేనేం సినీ కార్మికుల ఎంతో మందికి కూడు పెట్టే ఈ రంగం మూలబడితే వారి జీవన విధానానికే గొడ్డలిపెట్టు అవుతుంది. ఏదో సినిమా తీసాక పైరసీ జరిగితే నష్టం కేవలం నిర్మాతకేననుకుంటే పొరపాటు. నష్టాలొస్తే మరో సినిమా తీయడం కష్టం. ఈ నేపథ్యంలో సినీ రంగం కుంటుపడుతుంది. ఎన్నాళ్లుగానో చిత్ర రంగానికి పెను సవాల్‌గా మారిన పైరసీముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోగలగడం అభినందించదగిన విషయం. చాలా సంవత్సరాలుగా అగ్ర కథానాయకుల చిత్రాలు పైరసీకి గురికాగా సినీ హీరోలు మహేష్‌బాబు, చిరంజీవి వంటి వారు 'పైరసీ' మంచి పద్ధతి కాదని సందేశాలు ఇస్తూనే ఉన్నారు. మన భాషా చిత్రాలకే పైరసీ పరిమితంకాలేదు.పరభాషా చిత్రాలను పైరసీకారులు వదలి పెట్టలేదు. దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠాను పట్టుకున్న ఖ్యాతి నగర పోలీసులకు దక్కింది. చెట్టు చాటునో, పుట్ట చాటునో దాగినేరానికి పాల్పడిన వారు దొరకడం సులభమేమో కానీ సినీ థియేటర్లలోఅత్యంత రహస్యంగా కెమెరాలతో పకడ్బందీ ప్లాన్‌తో సినిమాలను కాపీ చేసేవారిని పట్టుకోవడానికే చాలా రోజులు పట్టింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన దేశంలో మాయచేయడం కష్టమైన పనేం కాదు. మంచికి ఉపయోగపడే పరికరాలే చెడుకు, అక్రమ సంపాదనకు మార్గాలుగా అక్కరకొస్తున్నాయి. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు చెందిన యాంటీ వీడియో పైరసీ సెల్ ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. సర్వర్ హ్యాకింగ్‌తోపాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారు. తమిళనాడులోని ఓ ప్రధాన పట్టణం కరూర్‌కు చెందిన ప్రధాన నేరస్తుడు సిరిల్ ఇన్‌ఫంట్ రాజ్, సుధాకరన్‌లు,అశ్వీన్‌కుమార్ (బీహార్) జానా కిరణ్ కుమార్ (హైదరాబాద్) అర్సలన్ అహ్మద్( నార్త్‌గోవా)లతో ఒక ముఠాగా ఏర్పడి పైరసీ కార్యకలాపాలను విజయవంతంగా చేయగలుగుతారని పోలీసుల దర్యాప్తులో తేలింది. వారు పైరసీ చేసిన చిత్రాల సంఖ్య తక్కువేమీ కాదు. వారుగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని పైరసీ వీడియోలను రహస్యంగా విక్రయిస్తున్నారు. పైరసీ వద్దంటూ ఎవరెన్ని విజ్ఞాపనలు చేసినా ఎక్కడా ఆగలేదు. కోట్లాది రూపాయల నష్టంతో నిర్మాతలు దిగాలు పడిపోయిన సందర్భాలే ఎక్కువ. కొంతమంది పైరసీ ముఠా నెట్‌వర్క్ సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్‌లోఉన్నారని తెలిసి అక్కడి వారి వ్యవహారాలను కూడా ఛేదించారు.

తాజాగా కుబేర, హరిహర వీరమల్లు, సింగిల్, హిట్ వంటి చిత్రాలను కూడా పైరసీచేశారు. వీరు పైరసీ చేసిన వెంటనే వాటిని తమిళ్ బ్లాస్టర్స్, మూవీ రూల్స్, తమిళ్ ఎంవీసైట్లలో ఉంచుతారు. ఈముఠా నాయకుడు కంప్యూటర్‌సైన్స్ ఇంజినీరింగ్ చేసిన కరూరు నివాసి, 2020 నుంచి నాలుగు వెబ్‌సైట్లు నడుపుతున్నాడు. ఎంతో పకడ్బందీగా ఎవరికీ తెలియకుండా పైరసీ వ్యాప్తి తద్వారా ఈజీమనీ సంపాదించడమే అతని ప్రధాన వ్యాపకం. గత యేడాది ఈపైరసీ అధికస్థాయిలో జరిగినటు నగరపోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ మీడియాకు ఈ ముఠా పాల్పడిన చిత్ర విచిత్ర విశేషాలను అందించారు. ఈ ముఠా సభ్యులు రహస్యంగా పైరసీ చేయడం వాటిని విస్తృత పరిచే విషయంలో తీసుకునే జాగ్రత్తలు తదితర పాటించే మెళకువలన్నిటినీ కూలంకషంగా వెల్లడించారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడిని, ప్యాస్‌వర్డ్‌లను హ్యాక్ చేస్తున్నారని, ఒకవేళ హ్యాక్ అవకపోతే ఏజెంట్లకు కెమెరాలిచ్చి వాటిని రహస్యంగా రికార్డు చేయిస్తుంటారని లోగుట్టును పోలీసులు గుర్తించారు. పాప్‌కారన్ డబ్బా, కోకో టిన్, షర్ట్ జేబులో కెమెరాలు, సెల్‌ఫోన్‌లతో కెమెరాలు పెట్టి ఆయా సినిమాలు చిత్రీకరిస్తున్నారు. గత ఏడాదిన్నరలో నిందితుడు జానా కిరణ్ 40 సినిమాలను రహస్యంగా చిత్రీకరించాడు. సినిమా విడుదలైన తొలి రోజునే వాటిని చిత్రీకరించేవాడు. ప్రతి సినిమాకు 300నుంచి 400డాలర్ల బిట్‌కాయిన్స్ రూపంలో తీసుకునేవాడు. ఈటివి విన్ కంటెంట్‌ను కూడా వదిలిపెట్టలేదు. ఇదిలా ఉండగా గత యేడాది మొత్తం సినిమా ఇండస్ట్రీకి సుమారు రూ.22,400 కోట్ల నష్టం రాగా తెలుగు ఇండస్ట్రీకి సుమారు రూ.3,700 కోట్లు నష్టం వాటిల్లింది. గత ఐదేళ్లలో 500చిత్రాల పైరసీకి పాల్పడిన అంతర్ రాష్ట్రముఠా ఆటకట్టించడం ఇప్పటికైనా నెరవేరడం చాలా మంచిదయ్యింది. డిజిటల్ మీడియాను హ్యాక్ చేయడం, థియేటర్లలో రికార్డు చేసి పైరేటెడ్ సినిమాలను వెబ్‌సైట్‌ల ద్వారా ఇంత విస్తృతంగా పంపిణీ చేయడంలో ఈ ముఠా ఆరితేరింది.ఇలాంటి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోగలిగితేనే మరికొందరు మంచి మంచి సినిమాలను నిర్మించగలుగుతారు.. వీరిని అరెస్టు చేసిన సందర్భంలో వెబ్‌కామ్, స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్స్,హార్డ్‌డిస్కులు, ల్యాప్‌టాప్‌లు డాంగెల్స్, పెన్‌డ్రైవ్‌లు వంటి అత్యాధునిక ఎలక్ట్రానిక్ వస్తువులనూ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఐదేళ్లుగా ఈముఠా పోలీసుల కన్నుకప్పి తిరుగుతోందంటేవారు ఏ మేరకు సాంకేతిక నిపుణులో అర్థమవుతోంది. కంటెంట్, రొబస్ట్, ఫోరెన్సిక్స్, వాటర్ మార్కింగ్‌లనే చైన్ కస్టడీని వినియోగిస్తున్నా ఫలితాలు కనపడలేదు. తాజాగా పైరసీ రాకెట్ ముఠాను పట్టివేత సినీ నిర్మాతలను ఆనందంలో ముంచెత్తింది. సినీ రంగం మూడుపువ్వులు ఆరుకాయల చందాన విలసిల్లగల తరుణం ఆసన్నమైంది.

అన్ని స్వర్గాలకంటే కూడా భూమి చాలా ఉన్నతమయినది. విశ్వంలోనే ఇది ఒక గొప్ప పాఠశాల.



స్వామి వివేకానంద

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



జార్జ్ ఇలియట్

# మాబ్ సైకాలజీకి మందులేదా?

ఎన్నో దుర్ఘటనలు, ఊరేగింపులలో దేవాలయాలల్లో, పుష్కరాలలో బహిరంగ సభలలో, జనసమూహాలు ఎక్కడున్నా, తొక్కిస లాటలూ జరగటం సర్వసాధారణమయింది. ఇలాంటివాటిని అరికట్టి ప్రజల ప్రాణాలూ, గౌరవ జీవితాలనూ కాపాడటా నికి మార్గాలు లేవా? ఎందుకు లేవు? క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, మొదట పాలకులు నేర్చుకోవాలి. అలనాడు జరిగిన రైల్వే ప్రమాదానికి కేంద్ర మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తప్పుకున్నారు. అటు తర్వాత ఎందరో నాయకులు ప్రత్యక్ష బాధ్యత లేకపోయినా బాధ్యత నెత్తిమీద వేసుకొని మార్గదర్శకులుగా ఉన్నారు. ఇప్పుడు అలాంటి దార్శనికత దుర్లభం అయింది. ప్రజల్లోంచి ప్రజాప్రతినిధులోంచి పాలకుల్లోంచి అలాంటి మార్గదర్శకులు వచ్చినప్పుడే మానవ తప్పిదాలను అరికట్టడానికి ఈ ప్రజాస్వామ్యంలో రహదారి ఏర్పడుతుంది.అది సాధ్యమా? సాంకేతిక పరిజ్ఞానాన్నిఅంది పుచ్చుకున్న ఈ కాలంలో ఆన్‌లైన్‌లో ఇలాంటి సమావేశాలు జరుపుకొని తమ సందేశాలను అదించి స్వీయ నియంత్రణతో సక్రమంగా బాధ్యత నిర్వహించుకోవచ్చు కదా! ప్రజలు అప్పుడు క్రమశిక్షణకు కట్టుబడే అవకాశం ఉంటుంది కదా!



రావులపాటి సీతారాం రావు

నాగరిక సమాజ నిర్మాణంలో అసంకల్పితంగా అనాగరికంగా తయారవుతున్నామా అనే సందేహం ఈ మధ్య జరుగుతున్న దుర్ఘటనలు తెలియపరుస్తున్నాయి. కరూర్ దుర్ఘటన (తమిళనాడులో జరిగింది) ఒక్కటి చాలు! ఇలాంటి వాటికి అడ్డం పట్టటానికి. అట్టహాసంగా ప్రతిక్రియా ఉండాలనే తాపత్రయం మన దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన రోజురోజుకూ పెచ్చుమీరిపోతున్నది. రాజకీయాల్లోకి సినిమా నటులు వస్తే రాజకీయ ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయనే ఆలోచనలు కాస్త పేరు తెచ్చుకున్న, తెచ్చుకుంటున్న ఏ నటుడికైనా, నటులకైనా ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చు. ముఖ్యంగా జన బాహుళ్యంలో పేరున్న జనం మధ్య పెరిగిన ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశిస్తే, వారికున్న విషయ పరిజ్ఞానంతోటి, అపారమైన అనుభవం తోటి సమాజానికి తమవంతుగా, ఇతోధికంగా సేవతోపాటు సహాయ సహకారాలు అందించే అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. అంత మాత్రాన వారి రాకతో ప్రతిపక్షాలూ, తమను కాదనుకొనేవారు ఉలిక్కిపడేలా భారీ సభలూ, సమావేశాలు పెట్టి అదుపు చేయలేని సంఖ్యలో జనసమూహాలను రప్పించి అక్కడ ఏదైనా జరుగుతే తమకేమీ సంబంధంలేదని,అది పోలీసుల,ప్రభుత్వాల బాధ్యత అని సుతారంగాచెప్పి తప్పుకోవటం సరికాదేమో! బాధ్యత అనేది కేవలం పోలీసులకూ, ప్రభుత్వాలకే సంబంధించిన సమస్య అనుకుంటే, ప్రజాస్వామ్య పరధులను అవగాహన చేసుకోలేదని భావించక తప్పదు. సినిమా నటులను ప్రేమించనివారు చాలా తక్కువ మంది! నిత్య జీవితంలో వారు భాగమయ్యారు. ఈ మధ్య టివిలూ, మరికొన్ని సౌకర్యాలు వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించడానికి దృశ్య మాధ్యమాలు విరివిగా అందుబాటులో ఉండటంతో సినిమాలు చూడటం తక్కువయింది. కానీ పేరుగాంచిన నటుల ఫ్యాన్స్ మాత్రం హెచ్చుసంఖ్యలో జన జీవనంలో భాగం కావటమే కాకుండా, వారు అభిమానించే నటుల మీద యీషణ్మాత్రం కూడా విమర్శలు కానీ, విరుపులు కానీ రానీయకుండా వారి చుట్టూ రక్షణ నిలయాలుగా అభిమాన ఈ సంఘాలు పనిచేయడం ముదావహం. కానీ తప్పొప్పుల విచక్షణ లేకుండా ప్రతిదీ తాము భావించిందే కరెక్టు అని అనుకోవటంలో సమాజంలోని హెచ్చుమందికి ఇబ్బందులు కలుగుతున్నాయి. తమ పేరుతో ఫ్యాన్స్‌సంఘాలు శృతిమించుతున్న సమయాలలో ఈ సంఘాలలో ఉన్న చాలా మంది ప్రసిద్ధులైన నటులు వీరివల్ల ఏ ఇబ్బందులు కలిగినా ఆ సంఘాలను తప్పుపట్టడానికి వెనుకాడటంలేదు. అయినా సరే కొన్నిసార్లు రాజకీయ కార్యకర్తల మాదిరే వెనుకడుగు వేయకుండా తమ మాటే నెగ్గించుకొనే ప్రయత్నం ఈ సంఘాలు చేస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అదృష్టవశాత్తు ఇంతవరకూ ఏ ప్రాముఖ్యత కలిగిన విషయంలోనూ వారు నిర్ణయాత్మకంగా ఉండకపోవడంతో టీ కప్పులో తుపాను మాదిరి ఆ సంఘటనలు చల్లారిపోతున్నాయి. సాధ్యమైనంతవరకూ అభిమాన సంఘాలు ఒక సమస్యను హైటెల్ చేయడం వరకే చేస్తున్నారు. అంతకు మించి ఇబ్బందికరంగా వ్యవహరించకపోవటం గమనార్హం. సమస్యల్లా ఆకతాయిలు విచ్చలవిడిగా తిరిగేవారు, గుంపులు గుంపులుగా నిర్వాహకుల సహకారంతో సభలకు పెద్ద ఎత్తున రావటం మాబ్‌గా రూపాంతరం చెంది ఈ పోలీసుల



మాటకానీ, నిర్వాహకుల మాటకానీ లెక్క చేయకుండా ప్రాణాంతకమైన పరిస్థితులు కల్పించడం ఈ మధ్య ఎక్కువయింది. పైగా కార్యనిర్వాహకులకు పూర్తిగా వారెవరో తెలియదు. పోలీసులు కండిషన్లను లెక్కచేయటం లేదని నిర్వాహకులకు చెబుతున్నప్పుడు వారిని కూడా లెక్కచేయకుండా మాబ్ మెంటాలిటీతో తొక్కిసలాట లాంటి సంఘటనలకు కారణమవుతున్నారు. గుంపులో గోవిందలా వారి పనిఉంది. ఎంత మంది పోలీసులున్నా, బలప్రయోగం చేసినా, పరిస్థితులు అదుపు తప్పటం ఇలాంటి అన్ని సంఘటనల్లోనూ సంభవిస్తున్నాయి. కరూర్ సంఘటన సందర్భంగా నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్‌లోని విషయాలు ఎంతవరకూ వాస్తవాలను ప్రతిబింబిస్తున్నాయో తెలియదు కానీ, ప్రాథమికంగా అనే సాక్షాలుగా కోర్టులలో నిలబడితే, ఇలాంటి ఘటనల్లో అనవసరంగా కోల్పోయిన నిండు ప్రాణాలను,పసి ప్రాణాలను, తల్లుల, తండ్రుల గుండె కోతలను కళ్లముందుంచుతాయి. పోలీసులు ఎలాంటి నిబంధనలు పెట్టి ఈ బహిరంగ సభకు అనుమతి ఇచ్చారో అప్రమత్తం! ఎందుకంటే అలాంటి నిబంధనలు కేవలం కాగితాలకే పరిమిమవుతున్నాయి.శాంతి భద్రతల సమస్యలు ఏర్పడినప్పుడు నిర్వాహకులు, నాయకులూ తమవంతు పాత్రను పోషించకుండా, సమూహాలను నియంత్రించకుండా భారమంతా దేవుడికి వదిలేసి పలాయనం చిత్తగిస్తున్నారు. భారతదేశంలో స్వతంత్ర్యం రాక మునుపు, పరాయి పాలనలో మగ్గుతున్నప్పుడు జాతిపిత గాంధీ మహాత్ముడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరాకరణోద్యమంలోనైనా, సత్యాగ్రహంలోనైనా సభలూ, సమావేశాలు చేసినప్పుడు ప్రజలు అదుపు తప్పితే ఆ సభలనూ, సమావేశాలనూ ఊరేగింపులనూ వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించి మధ్యలోనే నియంత్రించడానికి, ఆపు చేయడానికి వెనుకాడకపోయేవారు. నిజానికి పరాయి పాలనలో అధికారాలను ధిక్కరించడానికి సహాయ నిరాకరణోద్యమానికి నడుం కట్టినప్పుడు అంతగా నైతిక విలువలను పాటించాల్సిన అవసరం లేదని ఒక్క క్షణమైన ఆలోచించకపోయే నాయకుడు అవటంచేతనే గాంధీ మహాత్మాగా, జాతిపితగా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. నాయకుడు ముందుండి నడిపించినప్పుడే నాయకులు అని పిలిపించుకోటానికి అర్హత లభిస్తుంది. అప్పుడే సార్థకత నాయకత్వానికి సమకూరుతుంది. స్వతంత్ర భారతదేశంలో మన ప్రజలను మనం పాలించుకుంటున్న రోజుల్లో గతకాలంలోని నాయకులు పాటించిన విలువలను ఇప్పుడు జ్ఞాపకం చేయాలనిపిస్తున్నది. కానీ ఇప్పుడు అవి ఎంతవరకు ఈ కాలపు రాజకీయ ప్రతినిధులూ, నాయకులూ ప్రజలూ పరిగణనలోకి తీసుకోగలరు అని ఆలోచించటానికి కూడా మనస్కరించటం లేదు. కాలం మారిపోయింది. విలువలు అడుగంటాయి. లక్ష్యం సాధించడానికి మార్గం మహత్తరంగా నిర్ణయించుకోవాలన్న నిబంధనలు అటకెక్కాయి. నేనూ,నా అధికారం,నా స్వార్థం నిలువెల్లా ఆక్రమించుకున్నప్పుడు అహం ఏ చిన్న మంచి ఆలోచననైనా మధ్యలోనే త్రుంచేస్తుంది. నా బాధ్యతఅంటూ ఏదీ లేదు. పక్కవాడిదే బాధ్యత, తప్పు నాది కాదు. ఈ సమాజానిదే అన్న ధోరణిలో తప్పించుకొని పోవటానికి అలవాటుపడ్డ వారికి ఎవరేమి చెప్పగలరు. చట్టాలు నిబంధనలూ పరిస్థితులకు అనుగుణంగా మార్చినా ఎవరు పట్టించుకొనే స్థితిలోఉన్నారు?పాతకాలపు సెక్షన్లు 30,144 సి.ఆర్.పి.సి కాగితాలలో, ప్రాథమిక రిపోర్టులలో, దర్యాప్తులలో వినవచ్చేవే. అంతకంటే వాటికి విలువనివ్వటం అనవసరం. ఎప్పుడో నిజానికి అవి అటకెక్కాయి. ఇలాంటి ఎన్నో దుర్ఘటనలు, ఊరేగింపులలో దేవాలయాలల్లో, పుష్కరాలలో బహిరంగ సభలలో, జనసమూహాలు ఎక్కడున్నా, తొక్కిసలాటలూ జరగటం సర్వసాధారణమయింది. ఇలాంటివాటిని అరికట్టి ప్రజల ప్రాణాలూ, గౌరవ జీవితాలనూ కాపాడటానికి మార్గాలు లేవా? ఎందుకు లేవు? క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, మొదట పాలకులు నేర్చుకోవాలి. అలనాడు జరిగిన రైల్వే ప్రమాదానికి కేంద్ర మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తప్పుకున్నారు. అటు తర్వాత ఎందరో నాయకులు ప్రత్యక్ష బాధ్యత లేకపోయినా బాధ్యత నెత్తిమీద వేసుకొని మార్గదర్శకులుగా ఉన్నారు. ఇప్పుడు అలాంటి దార్శనికత దుర్లభం అయింది. ప్రజల్లోంచి ప్రజాప్రతినిధులోంచి పాలకుల్లోంచి అలాంటి మార్గదర్శకులు వచ్చినప్పుడే మానవ తప్పిదాలను అరికట్టడానికి ఈ ప్రజాస్వామ్యంలో రహదారి ఏర్పడుతుంది.అది సాధ్యమా? సాంకేతిక పరిజ్ఞానాన్నిఅంది పుచ్చుకున్న ఈ కాలంలో ఆన్‌లైన్‌లో ఇలాంటి సమావేశాలు జరుపుకొని తమ సందేశాలను అదించి స్వీయ నియంత్రణతో సక్రమంగా బాధ్యత నిర్వహించుకోవచ్చు కదా! ప్రజలు అప్పుడు క్రమశిక్షణకు కట్టుబడే అవకాశం ఉంటుందికదా! ●

# అన్ని దానాలలో రక్త దానమే మిన్న

కామిడి సతీష్ రెడ్డి

రక్తదానం ప్రాణదానంతో సమానం. అత్యవసర సమయాలలో శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరం ఉంటుంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంగా జరుపుకుంటారు. 1975 సంవత్సరంలో స్వరూప కృష్ణన్,డా.జె.జి.జొలిల చొరవతో ఈ రక్తదాన దినోత్సవం ప్రారంభం అయినది. రక్తదానం చేయాలని ప్రోత్సహిస్తూ రక్తదానం ఆవశ్యకతను తెలియపరచడం రక్తదాన దినోత్సవం ప్రాముఖ్యతగా చెప్పవచ్చు.నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రక్తదానంపై ప్రజలకు యువతకు అవగాహన లేదు. రక్తదానం చేస్తే నీరసించి పోతామని, బలహీనపడి పోతామని అపోహ ప్రజల్లో బలంగా ఉంది. వివిధ స్వచ్ఛందసంస్థలు, రెడ్క్రాస్ లాంటివి గ్రామాల్లో ,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత మాత్రం రక్తదానం అంటేనే రెండు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఒకవేళ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల నుండి ప్రోత్సాహం లేకపోవడంచే రక్తదానం చేయడానికి అనేకమంది వెనుకంజ వేస్తున్నసంఘటనలు కోకొల్లలు.ప్రతి ఆరోగ్యవంతుడిలో సుమారు 5నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ఎవరైనా రక్తదానం చేయడానికి అర్హులు. ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఓమారు అనగా సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానంచేయవచ్చు. 45 కిలోల బరువు పైన ఉన్న వారు మాత్రమే రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి నుండి రక్తదాత 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తదానం చేసేవ్యక్తిని వైద్యుల సంరక్షణలో కొన్ని వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. హైపటైటిస్ బి, హెచ్ఐవి,రక్తహీనత, బలహీనత, షుగర్,దీర్ఘకాలిక వ్యాధులతో, బాధపడేవారు రక్తదానం చేయడానికి అనర్హులు. ఒకవేళ తెలియక చేసి రక్తం ఉపయోగపడదు. రక్తదానం చేసిన వారికి పూర్తిస్థాయిలో రక్తం 21రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతుంది.రక్తంలో మొత్తం ఎనిమిది గ్రూపులు ఉన్నాయి 4 నెగటివ్ గ్రూపులు నాలుగు పాజిటివ్ గ్రూపులు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీవోనెంబర్ 184ద్వారా ఆ రోజు స్పెషల్ క్యాజువల్ మంజూరు చేయబడుతుంది. ప్రపంచంలో అధిక మొత్తంలో ఓ పాజిటివ్ వారే అధికంగా ఉన్నారు. ఒక యూనిట్ సుమారు 500 మిల్లీ లీటర్లు రక్తంలో మూడు నిండు ప్రాణాలు కాపాడవచ్చు. రక్తదానం చేసేవారు మిగతా వారికన్నా చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు. రక్త గ్రూపులు దేశవ్యాప్తంగా వాని శాతం ఓ పాజిటివ్ 46,ఏ పాజిటివ్ 37శాతం, బి నెగటివ్ 8శాతం, యే నెగటివ్ 4 శాతం, నెగిటివ్ 2, ఏబి నెగెటివ్ ఒక శాతం.ఒక శాతం ఏ బి పాజిటివ్. ఒక శాతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెడ్ క్రాస్ అనే అంతర్జాతీయ సంస్థ,ఆయా జిల్లాల ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న రక్తనిధి కేంద్రాలు అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరిస్తున్నాయి. ప్రతిఏటా వందలాది రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేల యూనిట్ల రక్తం సేకరిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో రక్తదాన కేంద్రాలు ఉన్నాయి. అనేక మంది తమ జన్మదినాలు ,పెళ్లి రోజును పురస్కరించుకొని కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తమ మిత్రులు,బంధువులు, సన్నిహితుల ద్వారా రక్తాన్ని సేకరిస్తున్నారు.బ్లడ్ బ్యాంకులకు అందజేస్తూ తమ దాతృత్వంతో, ఉదారతను చాటుతున్నారు. ప్రైవేటు బ్లడ్ బ్యాంకులలో కల్తీ రక్తాన్ని విక్రయిస్తున్నట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి.రెడ్‌క్రాస్,ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలలోనామ మాత్రపు డబ్బులతో రక్తాన్ని విక్రయిస్తున్నారు. సమాజంలో ఇప్పటివరకు రక్తదానం చేయని వారు అధిక సంఖ్యలో ఉన్నారు. రక్తదానం చేయడం అంటే ఓ మనిషిని బ్రతికించేది. రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది.ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు, గోడ పత్రికలు, సదస్సుల ద్వారా గ్రామ ప్రజలు యువతలో, మహిళా సంఘాలద్వారా విస్తృత ప్రచారం చేయాలి. రక్తదానం మించిన దానం లేదు అనే నినాదాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. ●

# ప్రజావాక్కు



## ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదం

భారత ఐటీ రంగంఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నా,హెచ్1బివీసాలపై అధిక ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ప్రపంచ వలస విధానాలు క్రమంగా కఠినతరమవుతున్న ఈ పరిస్థితుల్లో, స్థిరమైన వ్యూహాలను అవలంబించడం అనివార్యం. స్థానిక నియామకాలనుపెంచడం,రిమోట్‌డెలివరీ విధానాలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడంద్వారా సంస్థలు తమ స్వావలంబనను నిర్ధారించుకోవాలి.అదేసమయంలో స్వదేశీ ప్రతిభను పెంపొందించడం అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం. భారతీయ యువత, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు, తమ ప్రతిభనుప్రదర్శించిస్థానికస్థాయిలో స్టార్ట్‌అప్స్‌ను స్థాపిస్తే, దేశీయఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు, గ్లోబల్ టెక్ రంగంలో మన స్థానం మరింత బలపడుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ఆధిపత్య ధోరణి

సోనమ్ చేసిన తప్పేమిటి తమ ప్రాంతం పైన ఉన్న ప్రేమను తెలియజేయడమే కదూలేదా తనప్రాంతం, అస్తిత్వం నిలుపుకోవదానికి ప్రయత్నించడమేకదా తమ ప్రాంత వనరులపైన తమ అధికారమేఉండాలి అని కోరుకోవడమే కదా, ప్రభుత్వంతో ఇదేతంటా పోరులు చేస్తున్న ఉద్యమానికి సాంఘిక సామాజిక ఆర్థిక కారణాలు ఉంటాయి అయితే ప్రభుత్వం దానిని దేశ రక్షణకు భంగం అంటుంది.శాంతి భద్రతల సమస్యగా చూపడం సామాజిక ఉద్యమ కారులు అయితే వాళ్ళు నడిపే సంస్థలకి నిధులు వేరే దేశాల నుండి వస్తున్నాయి. ప్రచారంలోకి తేవడం ఆధిపత్య ధోరణి ప్రదర్శించడం పరిపాటిగా మారింది.

- భారత అవినాష్, జనగామ

## నూతన ఛైర్మన్ ఎంపికలో జాప్యంవద్దు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ ప్రస్తుత ఛైర్మన్ పదవీ కాలం అక్టోబర్9తో ముగుస్తుంది.పదులసంఖ్యలో నియామకాలు చివరిదశలో ఉన్నాయి.తదుపరి ఛైర్మన్ ఎంపిక ఆలస్యం అయితే ఇంకొన్ని నెలలు నిరుద్యోగులు తమ ఫలితాల కోసం,నూతన నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితివస్తుంది.ప్రభుత్వం త్వరితగతిన నూతన ఛైర్మన్ ఎంపిక ప్రక్రియ చేపట్టాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

## స్థానిక సంస్థల ఎన్నికలు

అక్టోబర్9న విడుదలకానున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాజకీయ వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చబోతోంది. అయితే ఈ ఎన్నికలలో అత్యంత చర్చనీయాంశం బీసీలకు 42శాతం రిజర్వేషన్. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశ్యం సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వడం. కానీ ఈ నిర్ణయం చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ ప్రస్తుతం హైకోర్టులో నిలిచిపోయింది. సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసింది స్థానిక సంస్థల రిజర్వేషన్ల మొత్తం శాతం 50మించకూడదని. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయితే, ఆపరిమితి దాటుతుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజకీయ పరంగా బీసీవర్గాల మన్నన పొందేలా కనిపిస్తోంది. కానీ అది న్యాయస్థానాల పరిశీలనలో ఎంతవరకు నిలబడుతుందన్నది ప్రశ్నార్థకమే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## భవిష్యత్తు అగమ్యగోచరం

అమెరికా దన్నుతో పాలస్తీనాలోని గాజా సిటిపై పూర్తి పెత్తనం సాధించడానికి ఇజ్రాయల్ కొనసాగిస్తున్న దారుణ మారణ హోమాన్ని చాలాదేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందుకు సాక్షిగా మొన్న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహు ప్రసంగం ప్రారంభిస్తుండగా అక్కడ హాజరయిన చాలా దేశాల నాయకులు తమ సీట్లలో నుండి నిరసనను తెలియజేస్తూ బయటకు వెళ్ళిపోయారు. వీరినందరిని ప్రజా వ్యతిరేకులుగా, ఉగ్రవాద సమర్థకులుగా చిత్రీకరించి తన ఉపన్యాసాన్ని కొనసాగించడం జరిగింది. ఉక్రెయిన్ రష్యాల అధినేతలు సంవత్సరం పైగా తమ ఆస్తిపాస్తులను, అమాయక ప్రజలప్రాణాలను పణంగా పెట్టి మారణా యుద్ధాలతో ఆడుకుంటున్నారు.భవిష్యత్తుఅగమ్య గోచరంగా కనుపిస్తున్నది.

- ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది.ప్రధానంగా,2013 భూసేకరణ చట్టంప్రకారం, భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు.అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతుఉత్పత్తులకు అనుకూలమైనవిధంగామార్చాలి.రైతుకువాస్తవలాభంచేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంక్షేమ వసతి గృహాల సమస్యలు పట్టవా?

బి. వీరభద్రం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో 7,65,705 మంది విద్యార్థులు నివాసం ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 10 నెలల క్రితం డైట్ చార్జీలు పెంచేందుకు అప్పటి బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ప్రస్తుత టీజీపీఎస్సీ ఛైర్మన్ ఆధ్వర్యంలో వేసిన ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు డైట్ చార్జీలు 40 శాతం పెంచింది. ఉన్నతాధికారుల కమిటీ జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచనలను పరిగణలోకి తీసుకొని, చివరిసారిగా 2017లో మెస్‌చార్జీలు పెంచినప్పుడు నిత్యావసరాల ధరలు, ప్రస్తుతం రెండు రెట్లు పెరిగిన ధరలను బేరీజు వేసుకొని, సుమారు 22రకాల నిత్యావసరాల ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం పెరుగుదల అధ్యయనం చేసి, పలు సూచనలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు పెంచాలని, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఉన్నతాధికారుల కమిటీ ప్రభుత్వం ఎదుట పలు ప్రతిపాదనలతో కూడిన రిపోర్ట్‌ను ఉంచింది. ఉన్నతాధికారుల కమిటీ మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని సూచన చేస్తూనే, ప్రతి నెల వసతిగృహాలకు గ్రీన్ ఛానల్ ద్వారా డైట్ బిల్లులు చెల్లించాలని ఉన్నతాధికారుల కమిటీ కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలు, కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లో విద్యార్థిని మరణించడం కారణంగా ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను దారి మళ్ళించడం కోసం, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుండి మెస్ చార్జీలు పెంచాలని వస్తున్న ఒత్తిడిల తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగానున్న సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భాజా భజంత్రీలతో అమలుకు సాధ్యంకాని, ప్రభుత్వమే తయారు చేసిన కామన్ మెనూతో హంగూ, ఆర్భాటంగా నూతన డైట్ అమలు ప్రారంభమనీ, ఇక విద్యార్థులకుఆకలి బాధలు ఉండవనీ, ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కావనీ, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకూ తగు చర్యలు తీసుకొని 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు ప్రజాప్రతినిధులు అసాధ్యమైన హామీలిచ్చి సన్నాయి నొక్కులు నొక్కారు. 10నెలలైనా చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. పెరుగుతున్న వడ్డీల భారం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల కమిటీ చేసిన ప్రతిపాదనలలో కేవలం మెనూ చార్జీలు పెంచడం మాత్రమే కాదు, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా



డైట్‌చార్జీలు సంక్షేమ వసతి గృహాలకు చెల్లించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రతీనెల డైట్ చార్జీలు చెల్లించకుండా, విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలతో డైట్ అందించడం సాధ్యపడదు. గతం కంటే నేడు పెరిగిన చార్జీలతో విద్యార్థులకు డైట్ అందిస్తున్న కారణంగా సంక్షేమ వసతి గృహాధికారులకూ డైట్ చార్జీలు సకాలంలో చెల్లించకపోవడంతో అదనపు భారంగా మారింది. ఫైనాన్షియర్స్‌ల దగ్గర వడ్డీలు, ఇఎమ్ఐ లతో పర్సనల్‌లోన్లు, తమ పుస్తెల తాడులమ్మి, తాకట్టు పెట్టి, విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల్లో రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన దుస్థితి ఏర్పడింది.అద్దె భవనాల కిరాయిలూ, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించడం లేదు.రాష్ట్రంలో సుమారు 2300ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, 400కు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రైవేటు బిల్డింగ్ ఓనర్లకు కిరాయిలు చెల్లించకపోగా బిల్డింగులకు తాళాలు వేసినసందర్భాలు లేకపోలేదు. కనీసం కరెంట్ బిల్లులు చెల్లించకపోయినా డిస్కంలు నిరంతరాయంగా పవర్‌సప్లై చేస్తున్నాయి. సంక్షేమ వసతి గృహాలకు, గురుకులాలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు, పాలు, కోడిగుడ్లు,చికెన్, అరటిపండ్లు అందించే టెండరుదారులు తమ బిల్లులు చెల్లించకపోవడంతో చేతులెత్తేశారు. కొన్నిచోట్ల 15రోజులకు సరిపడా ఒకేసారి కూరగాయలు వేస్తే మురిగిపోతున్న సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటు టెండర్ దారులకు, బిల్డింగ్ ఓనర్లకుబిల్లులు చెల్లించకపోవడంతో సంక్షేమ వసతి గృహాల అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులపైన తీవ్ర ఒత్తిడులు తీసుకొస్తున్నారు. కేజీబీవీలలో చదువుకునే విద్యార్థులు ఇతర గురుకులాలు,ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో పోలిస్తే తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌళిక సదుపాయాలు, నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇతర విద్యార్థులతో పోల్చినప్పుడు తమకు కల్పిస్తున్న సదుపాయాలు చాలా పరిమితమైనవి. అక్కడ పనిచేసే ఉద్యోగులు తమని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవిత భీమా, ఆరోగ్య భీమా తమకు వర్తింపజేయాలని, 20సంవత్సరాలుగా శ్రమదోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వం కేజీబీవీలు పట్ల వివక్ష వీడాలి. ప్రతిఏటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యపెరుగుతున్న డ్రా పౌట్స్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతియేటా సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల సంఖ్యతగ్గిపోతుంది. వసతిగృహాల వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది.వసతి గృహాల్లో నాసిరకం భోజనం, అపరిశుభ్ర పరిసరాలు, వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, అధికారుల నిర్లక్ష్యం, చాలీచాలని తిండి కారణంగా తల్లిదండ్రులు విసుగెత్తి విద్యార్థులను ఇండ్లకు తీసుకెళ్తున్నారు. దీనితో ఏటేటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలపై దృష్టి సారించి తగు సదుపాయాలు కల్పించాలి. లేనిపక్షంలో సంక్షేమవసతి గృహాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ విధానాలతో మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది. ●

1-10Pg5FV.qxd/p:1-10Pg5FV.qxd 1/1/02 7:23 AM Page 1



# వచ్చే ఫిబ్రవరికి ముందే హెచ్-1బి వీసాల్లో మార్పులు

## అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** హెచ్-1బి వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకునే వారికే అమలు చేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. '2026 నుంచి ఈ ప్రక్రియ అంతా అమలులోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయి' అని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హెచ్-1బి కోసం ప్రస్తుతం ఉన్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.

వీసాలపై అమెరికా కాంగ్రెస్‌లో మరో బిల్లు..

హెచ్-1బి, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యుఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సెనెటర్లు చక్‌గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరకట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.



# లడఖ్ ప్రజలను మోసగించిన ప్రధాని మోడీ

## రాహుల్ గాంధీ ఆరోపణ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** లడఖ్ ప్రజలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం డిమాండ్ చేసారు. హింసా రాజకీయాలను ఆపాలని విన్నవించారు. ఇటీవల లేహ్‌లో నలుగురు ప్రాణాలను బలిగొన్న హింసపై న్యాయపరమైన విచారణను జరిపించాలన్నారు. కాల్పుల్లో మరణించిన బాధితుల్లో ఒకరు సైనికుల కుటుంబానికి చెందినవారని రాహుల్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తండ్రి సైనికుడు, కొడుకు కూడా సైనికుడే వారి రక్తం దేశభక్తితో ప్రవహిస్తుంది. అయినప్పటికీ, లద్దాఖ్‌తోపాటు అతడి హక్కుల కోసం నిలబడినందుకు బీజేపి ప్రభుత్వం దేశ ధైర్యవంతుడైన కొడుకును కాల్చి చంపింది. ఈ రోజు దేశానికి సేవ చేసినందుకు లభించే ప్రతిఫలమా?'అని రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో విమర్శించారు. "లద్దాఖ్‌లో జరిగిన హత్యలపై న్యాయ విచారణ జరగాలని దోషులకు సాధ్యమైనంత కఠినమైన శిక్ష విధించాలి అనేది మా డిమాండ్ అన్నారు. మోడీ జీ, మీరు లద్దాఖ్ ప్రజలను మోసం చేశారని రాహుల్ ఆరోపించారు. లద్దాఖ్ ప్రజలు తమ హక్కులను డిమాండ్ చేస్తున్నారని, అందుకు వారితో చర్చించాలని కోరారు. హింస, భయ రాజకీయాలను ఆపాలని అన్నారు. అంతకుముందు సెప్టెంబర్ 24న లేహ్‌లో నిరసనల సందర్భంగా హింస చెలరేగింది. స్థానిక బీజేపీ కార్యాల యానికి నిప్పు పెట్టారు. ఈ ఘర్షణల్లో నలు గురు మరణించారు. అయితే లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్య మం ఇటీవల హింసాత్మకంగా మారాయి.

# అమెరికా ఆనాడు యుద్ధం వద్దని ఒత్తిడి తెచ్చింది..

## కేంద్ర మాజీ హోంమంత్రి చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబై ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబై దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబై ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ముంబై ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్పడానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు. యుద్ధంపై ముందుకు వెళ్లొద్దని తమను కోరారని వెల్లడించారు. పాకిస్థాన్‌కు బదులు చెప్పాలని తన మనసులో ఉందని, దీనిపై ప్రధానమంత్రి, ఇతర ముఖ్య వ్యక్తులతో చర్చించానని చెప్పారు. అయితే భౌతికంగా కాకుండా దౌత్యమార్గాలను ఉపయోగించాలని చివరికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. ముంబై దాడుల అనంతరం హోం మంత్రి బాధ్యతలు తీసుకునేందుకు తొలుత చిదంబరం నిరాకరించారని, పాకిస్థాన్‌పై మిలటరీ చర్యను ఆయన కోరుకున్నప్పటికీ ఆయనపై ఇతరులు విజయం సాధించారని అన్నారు. పాక్‌పై ప్రతీకార చర్యలను కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ అడ్డుకున్నారా, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అడ్డుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంపై కండోలిజా రైస్ ప్రభావం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. 2008 నవంబర్ 8న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు చెందిన 10 మంది పాక్ ఉగ్రవాదులు ముంబైలోని పలు కీలక ప్రాంతాల్లో ఒకేసారిదాడులకు దిగారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రిడెంట్, తాజ్ మహల్ ప్యాలెస్ అండ్ టవర్ హోటల్, కామా ఆసుపత్రి, నారిమన్ హౌస్‌లపై విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది గాయపడ్డారు. లష్కరే ఉగ్రవాది అజ్మల్ కసబ్ ఒక్కరే ముంబై పోలీసులకు పట్టుబడగా, 2012లో అతన్ని ఉరితీశారు.




# జీవాయుధ ముప్పును సైతం ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

## సిడిఎస్ అనిల్‌చౌహాన్ పిలుపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్ ) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు. కరోనా (కొవిడ్) మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో యావత్ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్‌లో జీవ ఆయుధాల ముప్పును, అణ్వాయుధాల రేడియో కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు రక్షణపరమైన సన్నద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని మానిక్‌షా సెంటర్‌లో నిర్వహించిన శాస్త్రీయ చర్చా కార్యక్రమంలో అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇంగ్లీషు రాయడం రాయని ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్

**సిమ్లా, సెప్టెంబరు 30:** అతడొక ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్. కానీ థౌజెండ్ స్పెల్లింగ్ రాయరాదు. హండ్రెడ్ స్పెల్లింగ్ రాదు. సిక్స్‌కు సిక్స్‌టీన్‌కు తేడా తెలియదు. కనీసం సెవెన్ స్పెల్లింగ్ కూడా చక్కగా రాయడం రాలేదు. ఆయన రూ.7,616ను (సావెన్ థర్స్‌డే సిక్స్ హరేంద్ర సిక్స్ రూపీస్ ఓన్లీ) అని రాశాడు. ఈ చెక్కు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఓ ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్ మిడ్‌డే మీల్ వర్కర్స్‌కు ఇవ్వాల్సిన నగదుకు సంబంధించి రూ.7,616 చెక్కు ఇచ్చాడు. అయితే ఆ చెక్కులో నగదుకు సంబంధించి ఇంగ్లిష్‌లో అన్నీ తప్పులే రాశాడు. దాంతో బ్యాంకు అధికారులు స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉన్నాయంటూ ఆ చెక్కును నగదుగా మార్చకుండా రిజెక్ట్ చేశారు. ఆ చెక్కును సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. నెటిజన్‌ల నుంచి రకరకాల కామెంట్స్ వస్తున్నాయి.




# భారత్ జిసిసిలవైపు అమెరికా కంపెనీల ఫోకస్

## వర్క్‌ఫ్రం ఇండియా అంటున్న టెక్ దిగ్గజాలు

## ట్రంప్ హెచ్1బి వీసా ఫీజుల భారం

**బెంగళూరు,సెప్టెంబరు 30:** అమెరికా అధ్యక్షుడు వీసా ఫీజులు ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచడంతో ఇపుడు అమెరికా సంస్థలన్నీ కూడా భారత్‌కేంద్రంగా పనులను షిఫ్ట్‌చేసే ఆలోచనలో పడ్డాయి. అమెరికా టెక్ సంస్థలు ఇతరబహుళ జాతి సంస్థలన్నీ కూడా భారత్‌లో అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాలు (జిసిసి)లు భారత్ కేంద్రంగా ఉండటంతో వీసా భారం అధిగమించేందుకు క్లిష్టమైన ప్రాజెక్టులన్నింటినీ భారత్‌కు తరలించడమే మేలని భావిస్తున్నాయి. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన భారత్‌లో 1700కిపైగా జిసిసిలున్నాయి. అంటే ప్రపంచం మొత్తం ఉన్న సంస్థల్లో 50శాతానికిపైగా భారత్ లోనే ఉన్నాయి. లగ్జరీ కార్ డిజైన్లు, డ్యాష్ బోర్డులనుంచి ఔషధాల అన్వేషణవరకూ వీటి ల్లోనే జరుగుతోంది.

కృత్రిమమేధ, వీసాలపై ఆం క్షలు పెరుగుతుండటంతో అమెరికా సంస్థలు తమ కొలువుల వ్యూహాలను మారుస్తున్నాయి. భారత్‌లోని జిసిసిలతో కలిసి పనులుచేసు కోవాలని చూస్తున్నాయి.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫినకుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 06.10.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #13-1-190, Pappula Kondayya street, First floor, Balaram Complex, Opp. Venkatasai book Stal, Jangareddygudem, Eluru District AP - 534447.వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాటు నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

Jangareddygudem Arvog : JANG-19075.

For More Details, Please Contact :
Katepalli Mohan Pavan Sai Kishor, Mob. : 9550365550

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)





1-10pg6exHMNWJQEP.qxd:1-10pg6exHMNWJQEP.qxd 1/1/02 6:49 AM Page 1



# తిరుమల సమాచారం

## చంద్రప్రభపై 'సర్వజగద్రక్షకుడు'



**తిరుమల,సెప్టెంబరు30 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి అత్యంత వేడుకగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి చంద్రప్రభవాహనంపై సర్వజగద్రక్షకుడు భక్తులను కరుణించారు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహరించారు. చంద్రుడు భగవంతుని మనసు రూపమే. గీతాచార్యుడు తాను చుక్కలలో చంద్రుడని తెలియజేశాడు. రసస్వరూపుడైన చంద్రుడై భగవానుడు ఓషధులను పోషిస్తున్నాడని అర్థం. చల్లనిదేవరప్రభతో శ్రీమలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. వాహనమండపం వద్ద వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని చంద్రప్రభవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి రాత్రి 7గంటలకు వాహనం ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బీఆర్‌నాయుడు, బోర్డుసభ్యులు శాంతారాం, దివాకర్‌రెడ్డి, వనజా కల్కి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లాఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిఏఓ డాక్టర్ తరి రవి, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## సూర్యప్రభపై శ్రీమన్నారాయణుడు



**తిరుమల,సెప్టెంబరు30 ప్రభాతవార్తప్రతినిధి:** సూర్య భగవానుడు సకలలోకనివారకుడు, ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. సప్తగిరులపై అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం సప్తాశ్వాలు లాగుతున్నట్లుగా రూపొందించిన సూర్యప్రభవాహనం నందు చేతిలో గద,మరోచేతిలో బాణం ధరించి భక్తులకు అభయమిచ్చారు. సూర్యనారాయణుడు సూర్యప్రభావాహనమధ్యస్థుడై దివ్యకిరణాలతో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చారు. చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. సూర్యప్రభవాహనం పై వచ్చిన బద్రినారాయణుడిని దర్శించుకున్న భక్తులు ఇతోధిక భోగభాగ్యాలు ,సత్సంతానసంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. **శాస్త్రోక్తంగా రెండోస్నపన తిరుమంజనం:** ఏడుకొండలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు మంగళవారం మధ్యాహ్నం 1గంట నుండి 3గంటలవరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి విశేష స్నపనతిరుమంజనం జరిగింది.

## భక్తితో బంగారుగొడుగు ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** బంగారుదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదవరోజు బుధవారం (నేటి)ఉదయం జరిగే రథోత్సవానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం. ఈ గొడుగునుకర్ణాటకక్షత్ర మిరాశీదారులు అందజేస్తారు. మంగళవారం సాయంత్రం ఈ గొడుగు ఊరేగింపు కల్యాణకట్ట వద్దనుండి టిటిడి ఛైర్మన్ బీఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ ప్రత్యేక పూజలుచేశారు. మిరాశీదారులు పంతులుగారి రామనాధమ్ ,వంశస్థులు, కల్యాణకట్ట డిప్యూటీ ఈఓ వెంకయ్య,సివిఎస్ఓ మురళీకృష్ణ తదితరులు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ అధికారులకు అందజేశారు.

## రేపటి 'చక్రస్నానమహోత్సవం'కు సకల ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సప్తగిరుల్లో వెలసిన శ్రీనివాసుడికి జరుగుతున్న తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల వైభవం గురువారం అక్టోబర్ 2వతేదీ రేపు ఉదయంతో ముగింపుకు చేరుకోనుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనం రేపురాత్రి అశ్వవాహనంగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం శాస్త్రోక్తంగా జరుగుతుంది. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయముకు ఆనుకుని వున్న పుష్కరిణిలో జరుగుతుంది. గురువారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. భూవరాహస్వామివారు ప్రసన్నులవుతారు. చక్రస్నా సమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం చేస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్,జేఈఓ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లు చేసింది. ఆదివారం రాత్రి గరుడసేవ విజయవంతం తరహాలోనే చక్రస్నానం విజయవంతంగా నిర్వహించనున్నారు.

## కట్టెదురా వైకుంఠము ..కాణాచైన కొండ

### వాహనసేవల ముందు ఆడెదరదివో అప్సరసలు...



**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామివారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజూ కళాకారులు రకరకాల ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. స్వామివారి సేవలో అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో తిరుమలలో దేశంనలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత తమ ప్రదర్శనలతో ఆనందపరవశుల వుతున్నారు. ఒకరేమిటి వందలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశ్శా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుండి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలనుప్రదర్శిస్తున్నారు. మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనసేవలో 20కళాబృందాలు 490మందికి పైగా కళాకారులు కూడా తమతమ రీతిలో విద్యార్థులు కూడా సూర్యమండలంలాగా దుస్తులు ధరించి నృత్యాలు చేశారు.

## విద్యుత్ హై టెన్షన్ టవర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

### కర్ణాటక కడూరుకు చెందిన శివానిగా గుర్తించిన పోలీసులు

**రేణిగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గురవరాజు పల్లె సబ్ స్టేషన్ సమీప పొలాల్లోని 220 కె.వి హై టెన్షన్ విద్యుత్ టవర్ పై నుండి పడి మంగళవారం కర్ణాటక రాష్ట్రం కడూరుకు చెందిన శివాని మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు కర్ణాటక రాష్ట్రం కడూరు కు చెందిన శివాని తన బావ మిత్రులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం వీరంతా తిరుగు ప్రయాణం కోసం రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. స్టేషన్ బయటకు వెళ్లి మద్యం సేవించి వస్తానని బంధువులకు చెప్పి వెళ్ళాడు. అతను ఎక్కాల్సిన ట్రైన్ వెళ్లిపోవడంతో ట్రైన్ ఎక్కలేకపోయాడు. బంధువులకు ట్రైన్ మిస్ అయిందని చరవాణి ద్వారా చెప్పడంతో వేరే ట్రైన్‌లో రావాలని వారు చెప్పినట్లు సమాచారం. అయితే స్టేషన్ రెండవ వైపు నుండి బయటకు వచ్చిన శివాని తిన్నగా గురవరాజు పల్లె చేరుకొని మద్యం మత్తులో అక్కడున్న హై టెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కాడని అందరూ అంటున్నారు. స్థానికులు అర్బన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని అతనిని స్తంభం పై నుండి దిగాల్సిందిగా కోరారు.

ఎట్టకేలకు పైనుండి కిందికి దూకాడు. పోలీసులు హుటాహుటిన అతనిని దగ్గర్లోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కు తరలించినా అతని ప్రాణాలు నిలువలేదు. రేణిగుంట పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

### కూటమినేతలకు సిఎం చంద్రబాబు సూచన



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేసే సంక్షేమం.అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఎన్డీఏ పక్షాలకు ఆదేశాలు జారీ చేసారు. కూటమిలోని టీడీపీ ,జెఎస్పీ, బిజెపి ఈ విషయంలో వ్యూహాత్మక కార్యచరణ చేపట్టాలన్నారు.కూటమి నేతలతో సిఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేతలకు దిశా నిర్దేశం చేశారు జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ వంటి అంశాలపై కీలక ఆదేశాలు ఇచ్చారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే.. ప్రజల్లో ప్రభుత్వం పట్ల పాజిటివిటి పెరుగుతుందని అన్నారు. ప్రజలతో మమేకం కావడమే కాదు.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలే పార్టీకి ప్రతినిధులు. అని అన్నారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహార శైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. అయితే కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సిఎం అన్నారు. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5.500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని సిఎం తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ధర్మవరం అభివృద్ధి నా లక్ష్యం: మంత్రి సత్యకుమార్



**అనంతపురం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతి గ్రామం, ప్రతి పట్టణము అభివృద్ధి దిశలో ముందుండాలని, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఇప్పటికే జరుగుతున్న రహదారుల పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధం, మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, ప్రజారోగ్యం వంటి అంశాలపై సవివరంగా విచారించారు. పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రినియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చేయని తప్పుకు బలి చేశారు: సీనియర్ నటి హేమ



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ టాలీవుడ్ సీనియర్ నటి హేమ కన్నీరు పెట్టుకున్నారు. మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు."ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తాను. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలప నిందలు దుర్గమ్మ తుడిచిపెట్టింది. నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారు. కొన్ని నెలల క్రితం బెంగుళూరులో రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు అక్కడి పోలీసులు ప్రకటించారు.ఆ కథనం అప్పట్లో టాలీవుడ్‌లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధిం చడంతో ఆమెకు ఊరట దక్కింది. ఈ విషయాన్నే హేమ ప్రస్తావిస్తూ ఆ సమయంలో నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసింది. ఆ సమయంలో నేను దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చింది. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేనుమర్చిపోలేను. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈరోజు నేను గుడిలో ఉండిచెప్తున్నాను. నేను ఈ తప్పుచేయలేదు అని హేమ మరోసారి స్పష్టం చేశారు.

## సియోల్‌లో లొట్టే గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు భేటీ



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో ఏపీ మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, రిటైల్, కెమికల్స్, అతిథ్యం వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే (Lotte) గ్రూప్‌లను ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని మంత్రులు ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం ఉందని లొట్టె గ్రూప్ ప్రతినిధులకు ఏపీ మంత్రులు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి సానుకూల అంశాలను లొట్టే గ్రూప్ ప్రతినిధులకు మంత్రులు వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 30 వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఆంధ్రప్రదేశ్ లో సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి దిశలో తొలి అడుగులు పడుతున్న వేళ వ్యూహాత్మక పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలపై మంత్రులు తెలిపారు.సమావేశంలో పాల్గొన్న అధికారులు ఎం.టీ.కృష్ణ బాబు, ఇండియన్ ఎంబసీ, ఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్‌కు విద్యా కానుక నిధులు:మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యా కానుక నిధుల్ని తాడేపల్లి ప్యాలెస్ పనుల కోసం వాడుకుందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ పెట్టిన రూ.400 కోట్ల బకాయిలతో కలిపి మొత్తం రూ.1,788 కోట్ల బోధనా రుసుముల్ని కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించిందన్నారు. పది లక్షల మందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు విడుదల య్యేలా చూసిందని పేర్కొన్నారు. ఫీజుల కోసం కళాశాలలు విద్యార్థుల్ని ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.'జగన్‌రెడ్డి రూ.2,382 కోట్ల బోధనా రుసుములు,రూ.989 కోట్ల వసతిదీవెన,రూ.450 కోట్ల ఫీజ్ భోధనా రుసుములు బకాయి పెట్టారు. ట్యాబ్‌ల పేరుతో నిధులు దారిమళ్ళించారు. వీటి మీద అసెంబ్లీలో చర్చకు రమ్మంటే పారిపోయారు' అని ధ్వజమెత్తారు. పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ విధానం అమలు చేసి తల్లిదండ్రులపై భారాన్ని తగ్గించడమే కాకుండా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థులకు సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్ అండగా నిలిచారన్నారు. ఇప్పటికే 10 లక్షల మందికి పైగా విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదలయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చామన్నారు.

## నవంబర్ నుంచి విద్యుత్ చార్జీల తగ్గింపు:సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 30.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు మేలు జరిగేలా కీలక అడుగు పడింది. దేశ చరిత్రలో తొలి సారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. ఈ నిర్ణయంతో నవంబర్ నుంచి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గుతాయి అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. 15 నెలల్లో విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణతో వచ్చిన సత్ఫలితాల కారణంగానే ఈ ఘనత సాధించాం. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ విధానం ద్వారా పీక్ డిమాండ్ ఉన్న సమయాల్లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్ల విధానానికి చెక్ పెట్టాం. స్వల్ప కాలిక కొనుగోళ్లలో ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేసే అవసరం లేకుండా పవర్ స్వాపింగ్ ఉపయోగపడింది. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు సౌర విద్యుత్ ను ఉచితంగా అందిస్తున్నాం. పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందుతోంది. ఈ పథకంలో బీసీ వినియోగదారులకు గరిష్టంగా రూ. 98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం.యూనిట్ కు 13 పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

## ఐదు వేల గుడులకు నిధులు భక్తులవే

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో నిర్మించబోయే ఐదు వేల గుడులకు సంబంధించిన నిధులు భక్తుల నుండి వచ్చినవేనని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక మంత్రి వారి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల కాల పరిమితిలో రాష్ట్రంలోని దళిత గిరిజన వాడలలో 5 వేల గుడులు నిర్మించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో దేవాదాయ శాఖ మనుగడ కోల్పోయిందని మంత్రి ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేక దేవాలయాల్లో ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరిగాన్నారు. భగవంతునికి రక్షణ, భద్రత లేకుండా ఉండిందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు విజయవాడలో కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా వేల జ్యోతుల కాంతిలో విరాజిల్లుతుందని తెలిపారు. హిందూ ధర్మ మనోభావాలు దెబ్బతినకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. హిందూ ధర్మంతో పాటు సనాతన ధర్మాన్ని కాపాడే విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. దూపదీప నైవేద్యాలకై సుమారు 5523 దేవాలయాలకు నెల పది వేల రూపాయలు చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని, అదే విధంగా అర్చకులకు కూడా జీతం పెరుగుదల జరిగిందన్నారు. వేద అధ్యాయం చేసిన వేద విద్యార్థులకు నెలకు సాంభావన కింద నెలకు 3వేల రూపాయలు చొప్పున దాదాపు 600 మందికి మూడు సంవత్సరాలు పాటు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది నిరంతర పక్రియ అని తెలిపారు.

## సీమ మీదుగా మరికొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా షోలాపూర్ ధర్మవరంషోలాపూర్,బెంగళూరు బీదర్ బెంగళూరుల మధ్య మరికొన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి ధర్మవరం వెళ్ళే నెంబర్ 01437 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ అక్టోబర్ 02న గురువారం రాత్రి 11 30 గంటలకు షోలాపూర్ నుంచి బయలుదేరి శనివారం తెల్లవారు జామున 0330 గంటలకు ధర్మవరం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ధర్మవరం నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01438 రైలు అక్టోబర్ 04న శనివారం ఉదయం 0630 గంటలకు ధర్మవరం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 1030 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో వికారాబాద్, యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు,గుత్తి,తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప,రాజంపేట,రేణిగుంట, తిరుపతి,పాకాల,పీలేరు, మదనపల్లె, మొలకలచెరువు,కదిరి స్టేషన్ లతో పాటు మహారాష్ట్రలోని ముఖ్యమైన స్టేషన్ లలో నిలుస్తాయి.

బీదర్‌బెంగళూరు ప్రత్యేక రైళ్లు: బీదర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 07063 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు అక్టోబర్ 04న శనివారం మధ్యాహ్నం 0240 గంటలకు బీదర్ నుంచి బయలుదేరి, ఆదివారం ఉదయం 0500 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బీదర్ వెళ్ళే నెంబర్ 07064 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు అక్టోబర్ 05న ఆదివారం రాత్రి 1030 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 0240 గం టలకు బీదర్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం,ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, అదోని,మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ బాద్,గుల్బర్గా,హుమ్నాబాద్ స్టేషన్ లలో నిలుస్తాయి.



కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మకు జ్ఞాపికను అందిస్తున్న విజయవాడ ఉత్సవ్ నిర్వాహకులు

## రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతం విజయవాడ

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ, సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విజయవాడ చరిత్రకు అద్భుతమైన ఘట్టానికి తెరదీసిన వ్యక్తి ఎంపీ కేశినేని శివనాథ్" అని ప్రశంసించారు. మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ విజయవాడకు గొప్ప చరిత్ర ఉంది. కృష్ణమ్మ చెంత వెలసిన అమ్మవారితో పాటు దేశంలో రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా ఈ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉంది."నవరాత్రుల సందర్భంలో ఇక్కడి అమ్మవారి సాక్షిగా ఇలాంటి ఉత్సవాలు ఇప్పటివరకు జరగకపోవడం ఆశ్చర్యకరం. దసరా సందర్భంగా మైసూరు, కలకత్తా ఉత్సవాలను చూసేందుకు ప్రజలు దేశం నలుమూలల నుంచి వెళ్తారు. ఇకపై విజయవాడ కూడా ఆ స్థాయిలో ఉత్సవాలకు వేదిక కావాలన్నారు. చాలా తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడకు ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని విజయవాడ ఉత్సవ్ వంటి వేదికల ద్వారా దేశం మొత్తం ఎదుట ప్రదర్శించాలన్నది నా లక్ష్యమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ నవరాత్రి సందర్భంలో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్, కేవలం వినోదం మాత్రమే కాకుండా ప్రజల ఐక్యతకు ప్రతీక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అంటే విజయవాడే గుర్తొస్తుంది

### ప్రగతి సంకల్పానికి ఇలాంటి ఉత్సవాలే ప్రేరణ

### విజయవాడ ఉత్సవ్‌లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయదశమి' అనగానే మైసూరు,కోల్‌కత్తా గురించి మాట్లాడుకుంటాం. ఈ 11 రోజుల ఉత్సవ్ పూర్తయ్యాక దేశంలో ఎక్కడైనా విజయదశమి ప్రస్తావన వస్తే విజయవాడ గురించి మాట్లాడుకునే స్థాయిలో నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడైనా దసరా ఉత్సవాలు చేయాలంటే విజయవాడ ఉత్సవాలే నమూనాగా నిలుస్తాయి. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు జరగాలంటే మానవ,దైవ సంకల్పాలు మమేకం కావాలి' అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఉత్సవాల 8వ రోజైన విజయవాడ ఉత్సవ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న కళలకు జీవం పోయడమే ఉత్సవ్‌కు గొప్ప విజయం .శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మొదలు అనంతపురం వరకు అన్ని ప్రాంతాల కళల పరిరక్షణ, కళాకారులను గౌరవించడమే కేంద్ర బిందువుగా కార్యక్రమం జరుగుతోంది. ఉత్సవ్‌లో హెలిరైడ్ ద్వారా నా ప్రానినిధ్యం కూడా ఉన్నందుకు ఆనందంగా ఉంది. డ్రోన్ ప్రదర్శన చూస్తే నాకు గతంలో ఇదే పున్నమి ఘాట్‌లో ప్రపంచ రికార్డు సృష్టించిన డ్రోన్ సమ్మిట్ గుర్తొస్తోంది. ఈ విజయదశమి మెగా కార్నివాల్ వాక్ కార్యక్రమంతో మరో గిన్నిస్ రికార్డు సాధిస్తాం' అని రామ్మోహన్‌నాయుడు చెప్పారు. రాజధాని ఏర్పాటు కావాలన్నా,రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేవలం సిఎం చంద్రబాబు విజన్‌తో 24 గంటలూ పని చేస్తే సరిపోదు.రాష్ట్రం లోని 5 కోట్ల మంది ఆంధ్రులు కలిసి వస్తేనే సాధ్యమవుతుంది. ముఖ్యమంత్రి చాలా పెద్ద లక్ష్యాలు పెడుతున్నారు కదా అవి చేరుకోవడం సాధ్యమవుతుందా అనుకోవచ్చు. దానికి ఈ ఉత్సవమే పెద్ద సమాధానం. ప్రగతి సంకల్పానికి ఇలాంటివే ప్రేరణ.అభివృద్ధి అటే భవిష్యత్తుకు సంబంధించే కాదు, మన కళలు,సాంప్రదా యాలు, ఆచారాలు, చరిత్రను కాపాడుకోవడం కూడా. ఉపరాష్ట్రపతిని ఈ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు వెళితే నేను ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి తిరుపతి రావాలనుకున్నాను. అమ్మవారి నుంచి ఆహ్వానం వస్తే రాకుండా ఎందుకు ఉంటానంటూ ముందు విజయవాడే వచ్చారు'అని పేర్కొన్నారు.

# నిజరూపంతో దుర్గమ్మ అనుగ్రహం

- విజయవాడంతా ఉత్సవాల శోభ
- 98వేల మంది భక్తులకు దర్శనం
- భవానీలకు ప్రాధాన్యం: కలెక్టర్ లక్ష్మీషా
- వేదసభలో వేదనాదాలతో ఆధ్యాత్మిక శోభ



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారు నిజ రూపంలో భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 5 గంటలకు 98 వేలమంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. రూ.40లక్షల ఆదాయం సమకూరిందన్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భవానీ మాలధారులకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామని కలెక్టర్ లక్ష్మీషా తెలిపారు. నగరవ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలతో తావులేకుండా భద్రత కల్పించే చర్యలు తీసకున్నామన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆధ్యాత్మిక ఆనందంలో భక్తులను ఓలలాడించాయి.

### వేదసభలో వేదనాదం

ఆలయంలో మంగళవారం జరిగిన వేదసభలో వేదనాదంతో ప్రాంగణ మంతా మార్మోగింది. వేదపండితులు చతుర్వేదాలను శ్రీ అమ్మవారి సన్నిధిలో పఠిస్తుంటే ఆలయమంతా ఆధ్యాత్మిక ఆనందం వెల్లివిరిసింది. 450 మంది వేదపండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వైభవంగా నగరోత్సవం

సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. నగర వీధుల్లో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. కమీషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు. దుర్గమ్మవారిని దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు దంపతులు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు, తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.



వేదసభ నిర్వహిస్తున్న దృశ్యం



## సిద్ధిధాత్రి అలంకరణలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నవమి, మంగళవారం రావటంతో శక్తి ఆలయాలు కిటకిట లాడాయి. వివిధ ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. మహిళలు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో ఆకట్టుకుంది. బొమ్మల కొలువులో సిద్ధిదాత్రి దేవిగా దర్శనమిచ్చారు. కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు మహిషాసుర మర్ధిని అలంకరణ చేసి, అభిషేకాలు జరిపారు.



## భక్తిశ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి దంపతులు హాజరు కాగా ఆలయ పారోహితులు అర్ధగిరి పర్య వేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్, పారోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు విశ్వనాధ్ శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూ షణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మణిద్వీప మహాసంస్థానంలో వైభవంగా నవరాత్రి పూజలు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 30 ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహాసంస్థానంలో దేవి నవరాత్రి పూజలు అత్యంత వైభవంగా ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయే శ్వరీ దేవి నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజైన మంగళవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు, శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్ర మణ్యేశ్వరల స్వాములకు ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయే శ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, మహా మంగళహారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకున్నారు.

## పాఠశాలలకు లక్ష నోట్ పుస్తకాలు విరాళం

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకానికి హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ సుమారు రూ.40 లక్షల విలువైన లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందజేయనున్నారు. ఈ మేరకు నోట్ పుస్తకాల పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాల ట్రక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌తో పాటు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా టెక్ లిమిటెడ్ ఎండీ కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కే.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కొత్త నిబంధనలు

- కూలీలకు ఇ-కెవైసి, ఆధార్ లింక్ ● చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా నేటి నుంచి అమలు

**కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** వలసల నివారణ, పేదలకు ఉపాధి కల్పించే నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విషయం విదితమే. ఈ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల అమలుకు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు, కర్నూలు జిల్లాలు ఈ నూతన నిబంధనల అమలు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయి. అక్టోబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు ఈ రెండు జిల్లాల్లో అమలవుతాయి. తదనంతరం అన్ని జిల్లాల్లో అమలుచేస్తారు. ప్రధానంగా ఈ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సంబంధించి ఇ-కెవైసి తీసుకుని వారి ఆధార్ కార్డుతో లింక్‌చేస్తారు. తద్వారా ఎవరైతే ఇకెవైసి చేయించుకున్నారో ఆయా కూలీలు మాత్రమే క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాల్సి ఉంటుంది. తద్వారా జాబ్‌కార్డులు పొందిన, ఇకెవైసి చేయించుకున్న కూలీలే పనులు చేపడతారు. దీంతో అక్రమాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది. ఒకరి బదులు మరొకరు కూలీలుగా పనిచేసే అవకాశం ఉండదు. ఇందుకు ఉపాధి యాప్ కూడా అంగీకరించదు. అలా వచ్చి పనులు చేసేవారికి కూలీనగదు చెల్లించరు. రాష్ట్రంలో సుమారు 70లక్షలకు పైగా ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు ఇదివరకే మంజూరు చేశారని సమాచారం. అయితే జాబ్ కార్డులు పొందిన కూలీలంతా పలుచోట్ల పనులకు హాజరు కావడం లేదని ప్రభుత్వాలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో బుధవారం నుంచి చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఈ నిబంధనలను అధికారులు అమలు చేయనున్నారు.



## పండుగ బట్టలు కొని తిరిగివెళ్తూ...

### ఆటోను ఢీకొన్న బియ్యం లారీ ముగ్గురు దుర్మరణం

**పత్తికొండ, సెప్టెంబరు 30 ప్రభాత వార్త:** కర్నూలు జిల్లా పత్తికొండలో ఆగి ఉన్న ఆటోను వెనుక నుండి బియ్యం లారీ ఢీ కొంది. దీంతో ముక్కెళ్ళ గ్రామానికి చెందిన భూమిక (36), శిరీష(65), నిఖిత(3) మృతి చెందారు. మంగళవారం పత్తికొండలో పండుగ బట్టలు, సరుకులు తీసుకొని స్వగ్రామం ముక్కెళ్ళకు వెళ్ళడానికి ఆటోలో కూర్చున్నారు. ఇంతలో ఆ ఆటోని లారీ రూపంలో మృత్యువు కబళించింది. కళ్ళ ముందరే ఘటన చోటుచేసుకోవడం, ముగ్గురు మృతి చెందిన వార్త దావానంలా గ్రామానికి చేరడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజాస్వామ్యాన్ని ఈసీ పరిరక్షించాలి

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ఎన్నికల కమిషన్ పార దర్శకంగా, జవాబుదారీతనంగా మెలగాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి, రాజకీయాలతో భాగస్వామ్యం కాకూడదని జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి అభిప్రాయ పడ్డారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.అల్తాఫ్ అధ్యక్షత వహించగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణారెడ్డి, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఇస్మాయిల్, జైభారత్ సంస్థ నాయకులు కుల్లాయప్ప అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థ అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. తద్వారా నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక లాంటి పరిణామాలను భవిష్యత్తులో చవిచూసే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు సాంబశివుడు, సుబ్బరాయుడు, టివి రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు సాకే హరి, ఓపిడిఆర్ నాయకులు జి.సి. ప్రకాష్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు వెంకటేష్, చంద్రప్ప, రాందాసు, లక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ శంకర్ గౌడ్, భీమన్న, బయపరెడ్డి, తరిమెల రాజు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్, టి.యన్.రసూల్, కవులు షేక్ రియాజుద్దీన్, డాక్టర్ అంకె రామలింగయ్య, ఫణిభూషణ్, రోగప్ప పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మంగళవారం ఆ ఉద్యోగుల సంచాలకులు ఎమ్. శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని జెఏసి నేతలు గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శిని కోరామని, ప్రభుత్వం తరఫున గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని శివప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం సానుకూల దృక్పథాన్ని అనుసరించి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ తమ విధులకు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకము లేకుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు.

## శ్రీదుర్గమ్మ భక్తులకు అలుపెరగని సేవలు

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడ ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రులలో అమ్మవారి దర్శనానికి మన రాష్ట్రం నుంచే కాక దేశంలోని సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు అవసరమైన సేవలందించడానికి దేవస్థానం, జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు ఏర్పాట్లు చేశాయి. చిన్నారులకు వేడి పాలు, బిస్కెట్లు అందిస్తున్నారు. రద్దీగా ఉండే క్యూలైన్లలో ప్రతి ఒక్కరికి అందేలా విశేష కృషి చేస్తున్నారు. మొదటి ఎనిమిది రోజులలో 1,75,000 బిస్కెట్ ప్యాకెట్లను, మూడు లక్షల అరవై వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. 6,600 లీటర్ల పాలను 70 వేల కప్పుల ద్వారా భక్తులకు అందించారు. భక్తులకు 8 రోజులలో 35 లక్షల మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు దర్శనంలో ఇబ్బందులు కలగకుండా బ్యాటరీ కార్లు, చక్రాల కుర్చీలు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగంతో పాటు వందలాది మంది సేవకులు స్వచ్ఛందంగా రేయింబవళ్లు భక్తులకు సేవలందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చైర్మన్‌గా ఉండే రెడ్ క్రాస్ సంస్థ రోజుకు మూడు షిఫ్టుల్లో వృద్ధులకు, దివ్యాంగులకు సేవలందిస్తోంది. అటు పోలీసు యంత్రాంగం "సేవాదళ్" పేరిట ఒక బృందాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సాయపడుతోంది. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ భక్తులకు పాలు అందించడంలో చురుకైన పాత్ర పోషిస్తోంది. లిటిల్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు చెందిన "శక్తి సేవ" వాలంటీర్లు దేవాలయంలోని వివిధ విభాగాలలో సేవలందిస్తున్నారు. నగరపాలక సంస్థ కు చెందిన 1490 మంది పారిశుద్ధ్య కార్మికులు వివిధ ప్రాంతాలలో సేవలందిస్తున్నారు. దేవాలయ ప్రాంగణంలోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. రేయింబవళ్లు అలుపెరగకుండా అందిస్తున్న సేవలపై భక్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లకు హోంమంత్రి అనిత క్లాస్!

**విజయనగరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా చింతలవలసలోని 5వ బెటాలియన్ సమీపంలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను హోంమంత్రి వంగలపూడి అనిత గమనించారు. తన కాన్వాయ్‌ను అక్కడే ఆపించి, మైనర్లను సుతిమెత్తగా మందలించారు. వాహనాలను చట్టవిరుద్ధంగా మైనర్లకు ఇవ్వడం నేరమని గుర్తు చేసిన హోంమంత్రి, ఈ ఘటనను తల్లిదండ్రులకు తెలియజేయాలంటూ పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ వాహనాలను నడిపే వయస్సు రాకముందే పిల్లలకు స్కూటీలు, బైకులు ఇవ్వడం వల్ల వారు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారన్నారు. ఇది కేవలం ఒకరి వ్యక్తిగత సమస్య కాదని, సమాజంలోని రహదారి భద్రతకు ముప్పుగా మారుతుందని ఆమె వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో చట్ట నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె సూచించారు.

## పూజల కోసం తిరుణ్ణామలైకు వెళ్తే రక్షకభటులే కాటేశారు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఇద్దరు యువతులు తిరుణ్ణామలై(అరుణాచలం)లో వెలసిన అగ్నిలింగం దర్శనానికి వెళ్ళినారు. అక్కడ ఇద్దరు కానిస్టేబుల్స్ వారిని అటకాయించి అత్యాచారానికి పాల్పడినట్లు మంగళవారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పికి కూడా సమాచారం అందినట్లు తెలిసింది. ఆ యువతులు శ్రీకాళహస్తికి చెందిన వారుగా భావిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల తిరుణ్ణామలైకు పౌర్ణమి సందర్భంగానే కాకుండా సాధారణ రోజుల్లో కూడా తిరుపతి జిల్లా నుంచి తండోపతండాలుగా మహిళా భక్తులు తరలి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన తల్లి, కూతురు తిరుణ్ణామలై ఆలయానికి వెళ్ళి వారిని గస్తీలో ఉన్న కానిస్టేబుల్స్ సురేష్‌రాజ్, సుందర్‌లు వారిని భయపెట్టి అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం అందింది. బాధిత మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్‌కెళ్లి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సమాచారం. అత్యాచారానికి పాల్పడిన కానిస్టేబుల్స్‌ను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. బాధితురాళ్లను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. ఈ సంఘటనకు సంబంధించి వేలూరు సారాకా డిఐజి, తిరుణ్ణామలై ఎస్పి సుధాకర్, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ సతీష్ ఆస్పత్రికి వెళ్ళి బాధితురాల నుంచి వివరాలు సేకరించారు. ఈ సంఘటనను తమిళనాడు పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రేమికుడి ఎదుటే మైనర్‌పై గ్యాంగ్ రేప్



అత్యాచారం కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ సాయినాథ్

**చిత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరు మురకంబట్టుకు సమీపంలోని నగరవనంలో ఓ మైనర్‌పై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ప్రేమికుడి ఎదుటే మైనర్ బాలికను బెదిరించి ఒకరి తరువాత ఒకరు అత్యాచారం చేశారు. ఈ ఘటన సెప్టెంబర్ 25వ తేదీ జరుగగా బాధితురాలి ప్రేమికుడు సోమవారం చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెలుగు చూసింది. ముగ్గురు నిందితులపై ఎస్ఐ మల్లికార్జున్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా వున్నాయి. ప్రేమికులు సెప్టెంబర్ 25న నగరవనంలో ప్రశాంతంగా కూర్చొని మాట్లాడుతున్న సమయంలో అక్కడికి మురకంబట్టుకు చెందిన మహేష్, కిషోర్, సంతపేటకు చెందిన హేమంత్‌కుమార్‌లు వచ్చి తాము ఇక్కడ ఫారెస్ట్ సిబ్బంది అని ఇక్కడ మీరెం చేస్తున్నారని ఆ ప్రేమికులను బెదిరించారు. వారి వద్ద వున్న విలువైన వస్తువులను లాక్కున్నారు. మేడం పిలుస్తున్నారు రమ్మని యువకుడిని అందులో ఒకరు తీసుకెళ్ళారు. ఒంటరిగా వున్న మైనర్ బాలికపై ఇద్దరు యువకులు బెదిరించి అత్యాచారం చేశారు. ఆ తర్వాత అక్కడికి వచ్చిన యువకుడు అత్యాచారం చేశాడు. ఈ విషయంను బాధితురాలు ప్రేమికుడు తన గ్రామస్తులకు తెలిపాడు. ఈ ఘటన పాల్పడిన ముగ్గురిని వదలకూడదని నిర్ణయించిన గ్రామస్తులు నందనవనం పార్కుపై నిఘా ముమ్మరం చేశారు. అత్యాచారంకు పాల్పడిన ఇద్దరు యువకులు సోమవారం పార్కు పరిసరాల్లో కన్పించడంతో గ్రామస్తులు వారిపై దాడి చేశారు. అటు మైనర్ ప్రేమికుడు తాలుకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పూర్వపరాలు విచారించడంతో మైనర్‌పై అత్యాచారం వెలుగు చూసింది. ఈ మేరకు చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు వన్‌టౌన్ సీఐ మహేశ్వర్, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు రంగంలోకి దిగి నిందితుల కోసం గాలింపులు చేపట్టారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి: మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.


నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అపు చేయడం చేసినట్టయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-11-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL13561572, 13713176, 13757381. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL13757728, 13779448. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL13406290, 13442827, 13575962, 13605135, 13619241, 13697610, 13696490, 13716691, 13776279. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL13460343, 13639577, 13657187. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL13801625. చిరాల - సంత బజార్; PEJ9SGL13409515, 13639464, 13822429. (11-11-25) గుడివాడ - బిజిఎల్; P563SGL11932377, 11936008, 12037615, 13648715, 13742738, 13776421. హిందూపూర్ - ధన లక్ష్మీ రోడ్; PEG4SGL13442241, 13441837, 13477937, 13496762, 13504858, 13547682, 13548520, 13550063, 13597433, 13624907, 13658771, 13773270, 13801425. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL13774788. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL13492348, 13617920. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL13404838, 13458566, 13542860, 13543131, 13683429. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL13695757, 13827422, 13822422. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL13696981, 13774587. (12-11-25): కడప - భాగ్యనగర్ కాలోనీ; PGA9SGL13784626. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL13405421. నరసారావుపేట్ - అరుండేల్ పేట్; PEO2SGL13542493. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL13463951, 13807683. నెల్లూర్ - బీజిఎల్; P468SGL13715174. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL13406782, 13629581. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL13550900, 13631174, 13618891, 13679720, 13721478, 13746284, 13816778. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL13441144, 13581927. నెల్లూర్ అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL13409099, 13441346, 13530779, 13662459, 13698294. (13-11-25): పీలేరు - కడప రోడ్; PEG3SGL13443632. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL13542945, 13746962. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13426577, 13574140, 13620135, 13619044, 13676214, 13739159, 13755182. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13466800, 13512713, 13533561, 13549707, 13544764, 13561002, 13589593, 13629683, 13665655, 13678051, 13744678, 13781482, 13806352, 13826029. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL13432853. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL13444655, 13491841, 13592643, 13660258, 13720997. సూళ్ళూర్‌పేట - పాండురంగ స్ట్రీట్; PBW7SGL13458560, 13543766, 13595555. (14-11-25) తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL13406990, 13441118, 13444393, 13459469, 13476419, 13527873, 13550829, 13637331, 13697270, 13736930. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL13700545. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL13431094, 13449453, 13715776. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL13582070. తిరుపతి - బీజిఎల్; P442SGL13641339, 13738998, 13804032. తిరుపతి - కోర్లగుంట; PNB1SGL13624003. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL13411678. (17-11-25) తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL13780189, 13780369. తుని - సినిమా రోడ్; PBW9SGL13607273, 13666360. విజయవాడ - అజిత్ సింహ్ నగర్; PLB9SGL13604113, 13820557. విజయవాడ - భవానీపురం; PMB1SGL13450231, 13698652, 13742855, 13780034. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL13528320, 13607970, 13619223. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL13563257, 13701609, 13757270. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL13579523. విజయవాడ - రామవరపాడు; PMB5SGL13681933. (18-11-25): శృంగవరపు - కోట; PBW6SGL13575423. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL13478032. వైజాగ్ - బీజిఎల్; P408SGL13444052, 13607186. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL13462227, 13473171, 13655350, 13719512, 13757002. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL13449446, 13458901, 13648127, 13684621, 13679965, 13738227, 13761204, 13761542, 13800430. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL13458949, 13745287, 13818227. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL13530188, 13666691, 13762362, 13780224. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL13623477, 13621876, 13680836. (19-11-25) వైజాగ్ - మధురవాడ; PI93SGL13458846, 13579288, 13661569, 13656038, 13759232. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL13404545, 13442663. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL13441155, 13561782, 13677552, 13741412, 13740580, 13785393. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL13534827. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13457396, 13547769, 13563783, 13638235, 13685939, 13714673, 13737328, 13743594, 13776678, 13817561. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL13509625, 13645216, 13736932, 13756140, 13779765, 13778388. విజియనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL13472969, 13558406, 13807161, 13827582. విజియనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL13403011, 13586890, 13694616, 13717662.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## జపాన్ ఓపెన్ ఛాంపియన్ అల్కరాజ్



**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025 ఛాంపియన్‌గా కార్లోస్ అల్కరాజ్ నిలిచాడు. ఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించి 8వ టైటిల్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో ఈ నెలలో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన లావర్ కప్‌లో ఫ్రిట్జ్ చేతిలో జరిగిన అద్భుత ఓటమికి అల్కరాజ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. మంగళవారం జరిగిన జపాన్ ఓపెన్ ఫైనల్‌లో ప్రపంచ నంబర్ వన్ అల్కరాజ్ 6-4, 6-4 తేడాతో టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించాడు. ఆరుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన ఈ ఆటగాడు త్వరగా 4-1 ఆధిక్యాన్ని సాధించాడు. దీనితో ఫ్రిట్జ్ నిరాశతో తన రాకెట్‌ను నేలపై పడేశాడు. అల్కరాజ్ తర్వాత సర్వ్‌లో కొద్దిసేపు తడబడినప్పటికీ, అతను తన మొదటి టోక్యో టైటిల్‌ను గెలుచుకున్నాడు.

## ప్రో కబడ్డీ లీగ్‌లో గుజరాత్, ఢిల్లీ చిరస్మరణీయ గెలుపు



**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీఎల్) సీజన్ 12లో గుజరాత్ జెయింట్స్, దబాంగ్ ఢిల్లీ కెసి చిరస్మరణీయ విజయాలను సాధించాయి. జెయింట్స్ జట్టు తమ ఐదు మ్యాచ్‌ల పరాజయ పరంపరను 33-27 తేడాతో యుపి యోధాస్‌పై విజయంతో ముగించింది. మొహమ్మద్రెజా షాడ్లోయి, అంకిత్ దహియా కీలక ప్రదర్శనలు గుజరాత్ తొలి దశలోనే వెనుకబడిన తర్వాత మ్యాచ్‌ను తన ఆధిక్యంలోకి తీసుకెళ్లాయి. షాడ్లోయ్ రైడ్ ఆల్ అవుట్ చేసి హాఫ్ టైం స్కోరును 21-16తో ఐదు పాయింట్లు పెంచే ముందు టోన్‌ను సెట్ చేసింది. భవానీ రాజ్‌పుత్ చివరి సూపర్ రైడ్ అంతరాన్ని 29-26కి తగ్గించినప్పటికీ, దహియా నిర్ణయాత్మక టాకిల్స్, షాడ్లోయ్ చివరి మల్టీపాయింట్ రైడ్ అవసరమైన ఆరు పాయింట్ల విజయాన్ని నిర్ధారించాయి. కాగా రెండవ మ్యాచ్‌లో, టేబుల్‌టాపర్స్ దబాంగ్ ఢిల్లీ కెసి డిఫెండింగ్ ఛాంపియన్స్ హర్యానా స్టీలర్స్‌పై 38-37 తేడాతో విజయం సాధించింది. అషు మాలిక్ తన 100వ పికెఎల్ ప్రదర్శనలో సూపర్ 10తో ముందుండి నడిపించగా, ఫజెల్ అత్రాచలి డిఫెన్స్‌ను బలోపేతం చేశాడు. మూడవ క్వార్టర్‌లో ఢిల్లీ రెండు ఆల్ అవుట్‌లను సాధించి 30-19తో ఆధిక్యాన్ని నెలకొల్పింది. వినయ్ 18 రైడ్ పాయింట్లు, జైదీప్ హై ఫైవ్ ద్వారా హర్యానా ఉత్సాహంగా పునరాగమనం చేసింది, చివరి నిమిషాల్లో లోటును కేవలం రెండుకు తగ్గించింది. నీరజ్ నర్వాల్ కౌంటర్ మరియు కీలకమైన ఫైనల్ టాకిల్ ఢిల్లీకి సీజన్‌లో ఎనిమిదో విజయం కోసం నిలుపుకునేలా చేసింది.

ఆట



## జపాన్ ఓపెన్.. రన్నరప్‌గా బోపన్న జోడీ

### ఫ్రాన్స్ చేతిలో 5-7 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ల్లో రోహన్ బోపన్న మరియు అతని జపాన్ భాగస్వామి టకేరు యుజుకి ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచారు. టోక్యోలో జరిగిన వైల్డ్‌కార్డ్ ద్వయం కోసం డ్రీమ్ రన్ రెండవ సీడ్ హ్యూగో నైస్ (మొనాకో)-ఎడ్వర్డ్ రోజర్‌వాస్సెలిన్ (ఫ్రాన్స్) చేతిలో 5-7, 5-7 తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో గట్టి పోటీ ఎదురై అనేక బ్రేక్ పాయింట్లు, సుదీర్ఘ ర్యాలీలు జరిగాయి. కానీ నైస్ మరియు రోజర్‌వాస్సెలిన్ అనుభవం మరియు స్థిరత్వం చివరికి గెలుపును తెచ్చిపెట్టాయి.

క్వార్టర్ ఫైనల్స్‌లో వారు మూడవ సీడ్ మాక్సిమో గొంజాలెజ్ (అర్జెంటీనా) మరియు ఆండ్రెస్ మోల్టెని (అర్జెంటీనా) లను 7-6(5), 7-6(4) తేడాతో ఓడించారు. సెమీఫైనల్ మ్యాచ్ మరో నాటకీయ థ్రిల్లర్‌గా సాగింది. వారు టాప్ సీడ్స్, యుఎస్‌ఎకు చెందిన క్రిస్టియన్ హారిసన్ మరియు ఇవాన్ కింగ్‌లను 4-6, 6-3, 1-0 (18-16) తేడాతో ఓడించి మూడు మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్నారు. 43 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ మరియు మయామి మాస్టర్స్ టైటిళ్లను గెలుచుకున్న ఈ భారత స్టార్, ఇప్పుడు 64 కెరీర్ టూర్‌లెవల్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. మరియు 26 ఎటిపి డబుల్స్ టైటిళ్లతో సహా 537 టూర్‌లెవల్ డబుల్స్ విజయాలను సాధించాడు.

## వెస్టిండీస్ సిరీస్‌లో టీమిండియా నుంచి 11 మంది ఔట్

### ఛాంపియన్ టీమ్‌లో నలుగురికే ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 గెలిచిన తర్వాత టీమిండియా ఇప్పుడు స్వదేశంలో కొత్త సిరీస్ ఆడటానికి సిద్ధమవుతోంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు జట్టును ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఛాంపియన్ జట్టు నుంచి నలుగురు ఆటగాళ్ళు మాత్రమే బరిలోకి దిగనున్నారు. ఆసియా కప్‌లో విజయం సాధించిన తర్వాత, టీం ఇండియా ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌పై దృష్టి పెట్టింది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలో, యువ, అనుభవజ్ఞులైన ఆటగాళ్ల బృందం అక్టోబర్ 2 నుంచి మైదానంలోకి దిగుతుంది. ఈ సిరీస్ భారత్‌లో జరుగుతుంది. ఇక్కడ కెప్టెన్సీ మాత్రమే కాకుండా ఆటగాళ్లను కూడా అప్‌డేట్ చేస్తారు. వాస్తవానికి ఆసియా కప్ విజేత భారత జట్టు నుంచి నలుగురు ఆటగాళ్ళు మాత్రమే ఈ సిరీస్‌లో ఆడతారు. మిగిలిన 11 మంది ఆటగాళ్ళు భారత టెస్ట్ జట్టులో లేరు. ఈ నలుగురు ఆటగాళ్ళు శుభ్‌మాన్ గిల్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్. వీరితో పాటు, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దుబే, సంజు శాంసన్, హర్షిత్ రాణా, రింకు సింగ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జితేష్ శర్మ కూడా టెస్ట్ జట్టులో లేరు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. రెండవ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ టీమిండియాకు కీలకం కానుంది. టీమ్ ఇండియా గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన చివరి స్వదేశీ టెస్ట్ సిరీస్, అక్కడ భారత జట్టు క్లీన్ స్వీప్‌ను చవిచూసింది. అయితే, ఆ సమయంలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో శుభమాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగే ఈ టెస్ట్ సిరీస్ కోసం టీం ఇండియా జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, ఎన్ జగదీశన్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ ఉన్నారు.

## ఖతార్ క్లాసిక్ స్క్వాష్‌లో అభయ్ ఓటమి, క్వార్టర్ ఫైనల్‌కు సుబ్రమణ్యం



**న్యూఢిల్లీ:** ఖతార్ క్లాసిక్ స్క్వాష్-2025లో భారత్ ప్లేయర్ అభయ్ ఓటమిచెందాడు. ఖతార్‌లోని దోహాలో జరుగుతున్న క్లాసిక్ స్క్వాష్‌లో భారత ఆటగాడు అభయ్ సింగ్ ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో ఈజిప్టు ప్రపంచ 15వ ర్యాంకర్ ఫేర్స్ డెస్సౌకీ చేతిలో పరాజయం చెందాడు. గత రౌండ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ మరియు ప్రస్తుత ప్రపంచ 5వ ర్యాంక్‌లో ఉన్న ఈజిప్ట్‌కు చెందిన కరీం గవాద్‌ను ఓడించిన ప్రపంచ 35వ ర్యాంక్‌లో ఉన్న అభయ్, డెస్సౌకీపై రెండుసార్లు ఆధిక్యంలోకి వెళ్లాడు. కానీ ఆ తర్వాత ఈజిప్షియన్ ఆటగాడు 66 నిమిషాల్లో 11-13, 11-5, 9-11, 11-3, 11-3 తేడాతో గెలిచాడు. అనేక ఆసియా క్రీడల పతక విజేత అయిన 27 ఏళ్ల అభయ్, తదుపరి అక్టోబర్ 5 నుండి న్యూయార్క్‌లో జరిగే పిఎస్‌ఎ కాంస్య ఈవెంట్‌లో ఆడనున్నాడు. అంతకుముందు, భారత్‌కే చెందిన రమిత్ టాండన్ మొదటి రౌండ్‌లో ఈజిప్ట్‌కు చెందిన టాప్ సీడ్ మోస్తఫా అసల్ చేతిలో 3-0 తేడాతో (4-11, 5-11, 4-11) ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో, ఏడో సీడ్ మలేషియా శివసంగారి సుబ్రమణ్యం రెండవ రౌండ్‌లో బెల్జియంకు చెందిన నేలే గిలిస్‌ను 3-0 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. ప్లాటినం స్థాయి టోర్నమెంట్‌లో శివసంగారి 11-8, 11-6, 11-5 తేడాతో గెలిచింది.

## వరల్డ్ పారా అథ్లెటిక్స్‌ఛాంపియన్‌షిప్..

### సంజయ్‌కి స్వర్ణం, సందీప్, యోగేష్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025, పురుషుల జావెలిన్ త్రో ఎఫ్ 44లో సందీప్ సంజయ్ సర్గర్ స్వర్ణంతో మెరవగా, సందీప్ చౌదరి రజతంతోను, పురుషుల డిస్కస్ ఎఫ్ 56లో యోగేష్ కథునియా వరుసగా మూడో రజతం సాధించాడు. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం జరిగిన ఈ పోటీలో సంజయ్ తన వ్యక్తిగత బెస్ట్ 62.82 మీటర్లతో స్వర్ణం సాధించగా, చౌదరి సీజన్ బెస్ట్ 62.67 మీటర్లతో రజతం సాధించాడు. ఇక బ్రెజిల్‌కు చెందిన ఎడెనిల్సన్ రాబర్టో 62.36 మీటర్లు విసిరి కాంస్యం గెలుచుకున్నాడు, ఇది ఎఫ్42 విభాగంలో ప్రపంచ రికార్డు. ఈ పోటీలో పాల్గొన్న మరో ఇద్దరు భారతీయులు పుష్పేంద్ర సింగ్ (61.94 మీ.), మహేంద్ర గుర్జార్ (57.84 మీ.) వరుసగా 4, 7 స్థానాల్లో నిలిచారు. కాగా ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో రెండుసార్లు రజత పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత అయిన భారత్ పారా అథ్లెట్ యోగేష్ కథునియా తన విజయాల జాబితాలో మరో ప్రశంసను జోడించాడు. తన రెండవ ప్రయత్నంలో సాధించిన 42.49 మీటర్ల అత్యుత్తమ త్రో తో, కతునియా రెండవ స్థానంలో నిలిచాడు. బ్రెజిల్‌కు చెందిన క్లాడినీ బాటిస్టా 45.67 మీటర్ల త్రోతో స్వర్ణం సాధించిన తర్వాత రెండవ స్థానంలో నిలిచాడు. గ్రీస్‌కు చెందిన కాన్స్టాంటినోస్ జౌనిస్ 39.97 మీటర్ల దూరంతో మూడో స్థానంలో కాంస్యం గెలుచుకున్నాడు. ఫ్రాన్స్, జపాన్‌లలో వరుసగా జరిగిన 2023, 2024 ఎడిషన్‌లలో పోడియంను పూర్తి చేసిన తర్వాత, పురుషుల డిస్కస్ ఎఫ్ 56లో యోగేష్ వరుసగా ఇది మూడో రజతం.

వాణిజ్యం

## భారత్ ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే!

### ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనా

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** భారత్ ఆర్థికవృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5శాతంగా మాత్రమే ఉంటుందని ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనావేసింది. తొలిత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదయినా మొత్తం ఏడాదికి వృద్ధిరేటు 6.5శాతం మాత్రమేనని తెలిపింది అమెరికా సుంకాలు, భారత్ ఎగుమతులు తగ్గుతుండటంతో రెండో అర్థసంవత్సరంలో ఈ ప్రభావం ఉంటుందని ఎడిబి వెల్లడించింది. ఏప్రిల్‌లో విడుదలచేసిన నివేదికలో భారత్ వృద్ధి ఏడుశాతం అని ప్రకటించిన ఎడిబి ఇపుడు తాజాగా 6.5శాతం ఉన్నట్లు తెలిపింది. తొలిత్రైమాసికంలో జిడిపి వృద్ధి 7.8శాతంగా ఉంది. వినియోగం పెరగడం, ప్రభుత్వ వ్యయం పెరగడంవల్లనే వృద్ధి ఎగువకు వెళ్లిందని అయితేఅమెరికా ట్యారిఫ్‌లవల్ల ఎగుమతులు తగ్గి వృద్ధిక్షీణిస్తుందని ప్రత్యేకించి రెండో అర్థభాగంలోను, 2027లోను ఈ క్షీణత నమోదవుతుందని అంచనావేసింది.



అయితే ఈప్రభావాన్ని దేశీయ డిమాండ్, సర్వీస్ ఎగుమతులు కొంతమేర భర్తీచేయగలవని తెలిపింది. అలాగే ఆర్థికలోటు కూడా బడ్జెట్ అంచనాలు 4.4శాతంకంటే ఎక్కువ ఉంటుందని ఎడిబి తెలిపింది. పన్నురాబడుల వృద్ధిమందగించడం, జిఎస్టీ కోతలు వంటివి వాస్తవ బడ్జెట్‌ను కొంతమేర ప్రభావితంచేస్తాయి. నికరంగాచూస్తే ఆర్థికలోటు జిడిపిలో 4.7శాతంవరకూ ఉంటుందని అలాగే కరెంటు ఖాతా లోటు 0.6శాతం మేర పెరుగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 0.9శాతంగా ఉంటుందని, 2027లో 1.1శాతానికి నమోదవుతుందని ఎడిబి అంచనావేసింది. ఇక పన్నురాబడులు కూడా 7.5శాతం తగ్గినట్లు అంచనా వేసింది. సెంట్రల్‌బ్యాంకునుంచి అందిన డివిడెండ్ల కారణంగా 4.8శాతం పెరిగి 2.7 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. వ్యయం కూడా 20.2శాతంపెరిగిందని తెలిపింది. సబ్సిడీలు 9.6శాతం మేర తొలిత్రైమాసికంలో తగ్గాయి. ఎరువుల సబినసడీలు మాత్రం 36.9శాతంపెరిగాయి. ఇక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రభావం కూడా జిడిపి వృద్ధిపై ఉంటాయని ఎడిబి స్పష్టంచేసింది.

## రూ.5.98 లక్షలకోట్లకు పెరిగిన ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలవరకుగాను జమాపద్దులు నివేదిక విడుదలచేసింది. మొత్తంగా ఆగస్టు నెలాఖరునాటికి రూ.12.83 లక్షలకోట్లు రాబడులు సాధించింది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో 36శాతం రాబడులు సాధించినట్లు కేంద్రం స్పష్టంచేసింది. ఈ మొత్తంలో 8.10 లక్షలకోట్లు పన్ను రాబడులు కాగా రూ.4.40 లక్షలకోట్లు పన్నేతర రాబడులు ఇక 31,970 కోట్లు రుణాలకిందకు రాని ఇతర రాబడులుగా ఉన్నాయి. ఈ మొత్తంలో 5.30 లక్షలకోట్లను రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల్లో వాటాగా బదలీచేసింది. ఈమొత్తం గత ఏడాది కంటే 74,431 కోట్లు ఎక్కువ ఉన్నట్లు కూడా తేలింది. ఇక ప్రభుత్వం ఆగస్టువరకూ చేసిన మొత్తం వ్యయం చూస్తే 18.81 లక్షలకోట్లుగా ఉంది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో 37.1శాతం వరకూ వ్యయం జరిగినట్లు తేలింది. ఈ మొత్తంలో 14.49 లక్షలకోట్లు రెవెన్యూ ఖాతాలో ఉంటే మరో 4.32 లక్షలకోట్లు మూలధన వ్యయం ఖాతాలో ఉంది. మొత్తం రెవెన్యూ వ్యయంలో రూ.5.29 లక్షలకోట్లు వడ్డీచెల్లింపులు, రూ.1.50 లక్షలకోట్లు మేజర్ సబ్సిడీలకు వెళుతోంది. ఇక మొదటి ఐదునెలల్లో ఈ ఏడాది ఆర్థికలోటు 5.98 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదయిన 27శాతానికి మించి 38.1శాతంగా ఉన్నట్లు ప్రభుత్వ నివేదికలు చెపుతున్నాయి.

### నవంబరునుంచి ఎస్‌బిఐ కార్డ్ ఛార్జీలు పెంపు!




**ముంబయి,సెప్టెంబరు 30:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బిఐ కార్డ్ రుసుములు పెంచుతున్నట్లు తెలిపింది. ఫీ స్ట్రక్చర్, ఇతర ఛార్జీలను సవరించినట్లు నవంబర్ 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లు, వాలెట్ లోడింగ్ వంటి ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్లకు ఈ కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు యూజర్లు తప్పనిసరిగా కొత్త ఛార్జీలు తెలుసుకోవాలని సూచించింది. క్రెడ్, చెక్, మొబి క్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా చేసే ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లపై కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. ట్రాన్సాక్షన్ మొత్తంలో 1 శాతం ఫీజు ఉంటుందని ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. నేరుగా స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలకు నేరుగా పిఒఎస్ ద్వారా పేమెంట్లు చేస్తే ఎలాంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. రూ.1000 దాటి వాలెట్ లోడింగ్ ట్రాన్సాక్షన్లు చేస్తే 1 శాతం ట్రాన్సాక్షన్ అమోంట్ ఛార్జీ పడుతుంది. ఎంపిక చేసిన మెర్చంట్ కోడ్స్ పరిధిలోని ట్రాన్సాక్షన్లకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. క్యాష్ పేమెంట్స్, చెక్ పేమెంట్స్, కార్డ్ రీప్లేస్మెంట్, లేట్ పేమెంట్ వంటి వివిధ సేవలకు ఫీ, ఛార్జీలు వసూలు చేస్తోంది ఎస్‌బిఐ కార్డ్. అయితే, ఆయా ట్రాన్సాక్షన్ల ఛార్జీలను ప్రస్తుతానికి మార్చలేదు. ప్రస్తుతానికి క్యాష్ పేమెంట్ ఫీ రూ.250గా ఉంది. అలాగే పేమెంట్ ఆలస్యమేతం 2 శాతం ఛార్జీలు పడతాయి.

## రూ.11,500 కోట్లకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ

### అక్టోబరు ఏడున మార్కెట్లకు రాక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఎల్జీ ఎలక్ట్రానిక్స్ అక్టోబరు ఏడో తేదీ ఐపిఒకు వస్తున్నట్లుప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఇప్పటికే డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఇష్యూధరను బుధవారం ప్రకటిస్తామని యాంకర్ బుక్ వివరాలు కూడా అక్టోబరు ఆరోతేదీ వెల్లడిస్తామని వెల్లడించారు. ఆఫర్ ఫర్ సేల్ కింద 10,18,15,859 ఈక్విటీ వాటాలను రూ.10 ముఖవిలువతో ఐపిఒకు తెస్తోంది. దక్షిణకొరియా ప్రమోటర్ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇంక్ ఈ అమ్మకాలు చేపట్టింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఈ ఐపిఒనుంచి 1.3 బిలియన్ లేదా 11,500 కోట్ల రూపాయలు సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ విలువలు తొమ్మిది బిలియన్ డాలర్లుగా నిర్ణఇంచారు. అంతకుముందు 15 బిలియన్ డాలర్లనుంచి విలువలను కుదించారు. భారత సంస్థలో 15శాతం వాటాను విక్రయించాలనిచూస్తోంది. టాటాక్యాపిటల్ తర్వాత మూడో అతిపెద్ద కంపెనీగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తోంది. టాటాక్యాపిటల్ రూ.15,500 కోట్లతో వస్తున్న సంగతి తెలిసిందే. అలాగే హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ 12,500 కోట్లు జూన్‌లోనే రాబట్టింది. హుండై మోటార్ తర్వాత రెండో దక్షిణకొరియా ఐపిఒగా చెపుతున్నారు. హుండై గత ఏడాదే 27,800 కోట్లనిధులు సమీకరించింది. ఇపుడు ఎల్జీ హ్యావెల్స్ హ్యావెల్స్ ఇండియా, వోల్టాస్, విర్ల్‌పూల్ ఇండియా,





బ్లూస్టార్ ఇతరులతో పోటీగా ఉంది. 50శాతం వాటాలు అర్హత పొందిన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లు, మిగిలిన 15శాతం ఇతరులకు కేటాయించారు. యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్ గ్లోబల్‌మార్కెట్స్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, జెపిమోర్గాన్ ఇండియా బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్ లీడ్‌మేనేజర్లుగా ఉన్నారు. కెఫిన్ టెక్నాలజీస్‌రిజిస్ట్రారుగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ నియమించుకుంది.



## పెరుగుతున్న విదేశీ రుణభారం

**ముంబయి, సెప్టెంబరు 30:** భారత విదేశీ రుణ భారం పెరుగుతోంది. 747.2 బిలియన్ డాలర్లకు చేరింది. 2025 మార్చి నెలాఖరుతోపోలిస్తే 11.2 బిలియన్ డాలర్లు పెరిగినట్లు ఆర్‌బిఐ తన నివేదికలో పొందుపరిచింది. విదేశీ రుణాలు జిడిపి నిష్పత్తితో పోలిస్తే 18.9శాతంగా ఉన్నాయి. మార్చి నెలాఖరుకు 19.1శాతం ఉన్న ఈ నిష్పతి వాటా జూన్ నెలాఖరునాటికి కొంతమేర సర్దుబాటు అయి 18.9శాతంగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువల వల్లకూడా కొంతమేర ఎక్కువభారం ఉన్నట్లు కనిపించింది. అంతేకాకుండా ఇతర మేజర్ కరెన్సీలు యెన్, యూరో వంటి వాటి ప్రభావం కూడా ఉంది. స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 5.1 బిలియన్ డాలర్ల వరకూ ఉంది. డాలర్ రూపాయి విలువలను పరిగణనలోనికి తీసుకుంటే బాహ్యరుణాలు 6.2 బిలియన్ డాలర్లు పెరిగాయని ఆర్బీఐ తన నివేదికలోస్పష్టంచేసింది. ఇక దీర్ఘకాలిక రుణ భారం కూడా 611.7 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 2025తో పోలిస్తే జూన్ చివరినాటికి 10.3బిలియన్ డాలర్లు పెరిగినట్లు ఆర్బీఐ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.

## ఎనిమిదోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే!



**ముంబయి, సెప్టెంబరు 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు ఎనిమిదోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఎన్‌ఎస్‌ఇ నెలవారీ ఫ్యూచర్ ఆప్షన్ల కాలపరిమితి ముగియడం, ఆర్‌బిఐ ఎంపిసి సమీక్ష వివరాలకోసం ఆతృత వంటివి సూచీలను వెనక్కినెట్టాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గు చూపించారు. నిఫ్టీ 24,650 దిగువననే ముగిసింది. కన్సూమర్ డ్యూరబుల్స్, మీడియా షేర్లు దిగజారితే పిఎస్‌యు బ్యాంకులు, మెటల్, ఆటో కౌంటర్లు లాభాల్లో ముగిసాయి. మార్కెట్లకు రానున్న రోజుల్లో కంపెనీ రాబడులు,ట్యారిఫ్ విధానాలు కీలకం అవుతున్నాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 97.32 పాయిట్లు క్షీణించి 80,267.62 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 23.80 పాయింట్లు క్షీణించి 24,611.10 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో 2047 కంపెనీల షేర్లు పెరిగితే 2046 షేర్లు క్షీణించాయి. మొత్తం 175 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా ఉన్నాయి. మిడ్‌క్యాప్‌సూచీ 0.04శాతం పెరిగితే స్మాల్‌క్యాప్

### ఆర్బీఐ సమీక్షపైనే ట్రేడర్ల ఫోకస్

సూచీ స్థిరంగా కొనసాగింది. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.08శాతంపెరిగి 6.57కు చేరాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి చెలామణి 88.76గా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో కొంతమేరక్షీణించింది. 0.31శాతంతగ్గి 1,15,085కి చేరింది. అమెరికా పదేళ్ల బాండ్ల మార్కెట్‌లో 0.22శాతంక్షీణించి 4.132 వద్దనే రాబడులు నిలిచ్చాఇయ. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 62 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 66.47 డాలర్లుగాక ఒనసాగింది. విదేశీ మార్కెట్లలో యుఎస్ డౌజోన్స్ సూచీ 112 పాయింట్లు క్షీణించింది. యూరోపియన్ మార్కెట్లు మంగళవారం క్షీణతలోనే ముగిసాయి.ఆసియా మార్కెట్లు మాత్రం మిశ్రమంగా ఉన్నాయి. ఇక ఆనంద్‌రాఠి షేర్లు 445.65గాబిఎస్‌ఇలో నడిచాయి. 414 వద్దలిస్ట్ అయితే 7.64 ప్రీమియంతో కొనసాగింది. సోలార్ వరల్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లుకూడా బిఎస్‌ఇలో 323.20గా ఉన్నాయి. 15.51 డిస్కౌంట్‌ధరకే వెళ్లాయి. ఇక శేషసాయి టెక్నాలజీస్ 411.50కి కొనుగోళ్లు జరిగాయి. 423 ఇష్యూధర అయితే 3.31 డిస్కౌంట్‌కేవెళ్లాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ 2.42శాతంపెరిగాయి.భెల్ 1.97శాతం పెరిగితే అతిశయ్ కంపెనీ 1.61శాతం, డిసిఎక్స్ సిస్టమ్స్ 2.42శాతం పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

**శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి -7కేజీల బంగారు ఆభరణాలు, బిస్కెట్లు -12కేజీల వెండి వస్తువులు బిస్కెట్లు -ఐదు కోట్ల విలువైన భారతీయ కరెన్సీ నోట్లు అలంకరణకు ఉపయోగించారు -250 మంది మహిళలచే కోటికుంకుమార్చన**

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం ఓల్డ్ టౌన్‌లో కురుపాం మార్కెట్ ప్రాంతంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం అమ్మవారిని శ్రీమహాలక్ష్మి రూపంలో 10వ పేజీలో



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 1, అక్టోబర్ 2025



# సిఐఐ పెట్టుబడుల సదస్సు

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో పెట్టుబడుల ప్రతిపాదనలు పరిశీలించాలని సంస్థ ప్రతినిధులను రాష్ట్ర ప్రతినిధుల బృందం కోరింది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చే వినూత్న విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి పెట్టుబడులతో వచ్చే కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

**విశాఖ భాగస్వామ్య సదస్సుకు రండి**

30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని పలు కంపెనీలను అధికార ప్రతినిధులు ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి బృందం 10వ పేజీలో




# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మంగళవారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో, వేములపూడి గ్రామానికి చెందిన పసగడుగుల వెంకటేష్‌కు రూ.3,02,284 సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఇప్పటికి నర్సీపట్నం నియోజకవర్గంలో 66 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 51.42 లక్షల సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10వ పేజీలో



# వీఎస్ఇజెడ్ ద్వారా ఇండియా-యు.కె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై ఔట్రీచ్




10లో

# నేడు సీఎం చంద్రబాబు రాక



విశాఖపట్నం. సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం విశాఖ విమానాశ్రయానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుండి విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం, దత్తి గ్రామం చేరుకుని ప్రజా వేదికలో పాల్గొంటారు. లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసి వారి కుటుంబంతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమవుతారు. అక్కడి నుండి గుంటూరు జిల్లా, ఉండవల్లిలోని నివాసానికి వెళతారు.

**భద్రతా ఏర్పాట్ల పరిశీలన..**

రాష్ట్ర ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ శ్రీ శంఖ బ్రత బాగ్చి, డీసీపీ మేరీ ప్రశాంతి, సి.ఐ.యస్.యఫ్ అధికారి నవనీత్ కౌర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు ఎయిర్ పోర్ట్ లో భద్రతా ఏర్పాట్ల ను పరిశీలించారు.

# ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరాన్ని ప్రారంభించిన గంటా

**రూ.30 లక్షలతో గంటస్తంభం ఆధునీకరణకు ప్రతిపాదన**

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భీమిలి ఎంపీడీఓ కార్యాలయంలో రూ.కోటితో నిర్మించిన సమావేశ మందిరాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్మాణానికి జిల్లా పరిషత్, మండల పరిషత్, సీఎండీఎఫ్‌లు రూ.20 లక్షల చొప్పున నిధులు సమకూర్చారని.. హెచ్.పి.సి.ఎల్. రూ.40 లక్షలు అందివ్వడం అభినందనీయమని చెప్పారు. సమావేశ మందిరంలోని గదులను ప్రారంభించారు. అనంతరం గంట స్తంభాన్ని సందర్శించారు. చారిత్రక నేపథ్యం గల గంట స్తంభాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ఇంజనీరింగ్ అధికారులు రూ.30 లక్షలతో అంచనాలు సిద్ధం చేశారని తెలిపారు. హెచ్.పి.సి.ఎల్. ఈడీ ఆర్.రామకృష్ణన్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎంపీడీఓ నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పుడు, టీడీపీ 10వ పేజీలో



# చంద్రబాబు నాయకత్వంలో ఇక పెద్దఎత్తున పెట్టుబడులు

**టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**




10లో

# అరబ్ దేశాలకు అరకు కాఫీ



12లో

# మూగ జీవులకు.. తప్పని 'హింస'..!




(ప్రభాతవార్త -విశాఖపట్నం)

మన మాట ఏమో కానీ... మాటే రాని, ద్వేషమే తెలియని మూగ జీవుల గుండె కోసం ఎవరూ ఎందుకు ఆలోచించడం లేదు. దసరా సందర్భంగా పలు చోట్ల మూగ జీవుల్ని ఇలా తరలించడం చూస్తుంటే మనస్సు చలించక మానదు. జీవ హింస పాపం అంటారు కానీ ముక్క లేనిదే ముద్ద దిగదు కొందరికి. మొక్కుబడి పేరిట ఎంతోమంది మూగజీవాల్ని బలి ఇస్తుండడం చూస్తుంటాం. కానీ వాటి తరలింపులోనూ 'హింస' తప్పడం లేదు. గోవుల తరలింపు ఇంకా దారుణంగా ఉంటుంది. వాహనాల్లో కనీసం కాలు కదిపేందుకు కూడా జాగా మిగల్చకుండా, తాళ్లతో బంధించేసి, తిండి పెట్టకుండా కిలోమీటర్ల మేర తరలిస్తున్న దృశ్యాల్ని చూస్తే కన్నీరు ఇంకిపోక మానదు. భగవంతుడు సృష్టించిన అన్ని జీవాలకూ సమాన హక్కు ఎందుకు ఉండడం లేదో అనిపిస్తుంది. దసరా సంబరాల నేపథ్యంలో గొర్రెల్ని ఇలా ఆటోల్లో తరలిస్తున్న దృశ్యంలు ఎన్నో కనిపిస్తున్నాయి. ఆటోలోని సీటు... సీటు కింద ఒకదానిపై మరోదాన్ని ఎక్కించేసి, తలకు బెల్టు బిగించి, బయట ఎండ తగిలేలా మూగజీవుల తలలు వేలాడదీస్తూ హింసించి తీసుకువెళ్తుండడంపైనా జంతు ప్రేమికులు స్పందించాల్సిన అవసరం ఉంది. సంప్రదాయాలు, ఆనవాయితీ పేరిట ఒకరి హక్కుల్ని మనం హరించేయడం ఎంత వరకు సబబు అనే విషయాన్నీ ఆలోచించాలి.

## రైల్వే యూనియన్ నాయకులు మూల మహేష్‌కు అభినందనలు వెల్లువ

మాధవధార, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్‌గా ఎన్నిక అయ్యిన మూల మహేష్‌కు పలువురు అభినందనలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసం వద్ద పలువురు అభిమానులు, ఉద్యోగులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపతి రావు విద్యా సాగర్ ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యూనియన్లు కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖులు పేర్కొన్నారు. ఎంతో అపార అనుభవం కలిగిన మూల మహేష్ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్ ఎన్నిక అవ్వడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతూ మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు రైల్వే ఉద్యోగులు, సీపాన ప్రసాద్,మూల గోవిందరావు, సనపల శ్రీకాంత్, సనపల నరేంద్ర, నంబాళ్ల ఈశ్వర్రావు తదితరులు ఉన్నారు.

## దుర్గమ్మ దర్శనమిచ్చిన అమ్మవారు

### సుమారు 5000 మందికి అన్నదానం

మాధవధార, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



స్థానిక 51వ వార్డ్ సీతాన గార్డెన్స్‌లో వెలసిన కనక మహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో శరన్నవ రాత్రుల మహోత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు అమ్మవారిని దుర్గా దేవి అలంకరణలో అలంకరించి భక్తుల కు దర్శనం ఇచ్చారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన చాలా ఘనంగా జరిగింది. సుమారు 5000 మంది పైగా భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదం స్వీకరించినట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, వావులపల్లి ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సంపతి రావు విద్యాసాగర్, పార్థసారథి, దాశరధి, తెలుగుదేశం నాయకులు సనపల వరప్రసాద్, ఏకాంత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండగ సెలవుల్లో చోరీల నియంత్రణకు ఎల్‌హెచ్‌ఎంఎస్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



దసరా పండగను స్వగ్రామాల్లో జరుపుకునేందుకు నగర వాసులు గ్రామాలకు తరలివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో విజయదశమి వరకు నగరం ఖాళీ అవుతున్న రీత్యా, ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోయే అవకాశముంది. ఖాళీగా ఉన్న ఇంట్లోకి చొరబడి దొరికినకాడికి దొంగలు దోచుకునే అవకాశం ఉంది. వీటి నివారణకు ఫోర్త్ టౌన్ క్రైం పోలీ సులు కీలక సూచనలు చేశారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని ఈ సందర్భంగా మంగళవారం క్రైమ్ ఎస్ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు. దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ ఉచి తంగా అందించే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎలెచ్ఎంఎస్)ను వినియోగిం చుకోవాలని సూచించారు. ప్రయాణానికి సంబంధించిన సమాచారం అందిస్తే ఆస్తులకు తాము రక్షణ కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సాంకేతికతతో పోలీసు నిఘా పూర్తిగా ఉంటుందన్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలు పెరుగు తోండటంతో నేరస్థులను పట్టుకునేందుకు ఈ యాప్‌ని అమల్లోకి తెచ్చారన్నారు. పేరు, మొబైల్, ఇంటి చిరునామా వివరాలను పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇల్లు వదిలి ఇతర ప్రాంతా లకు వెళ్లాల్సి వస్తే యాప్‌లో క్యాలండెర్‌లో నమోదు చేసి రిక్వెస్టు పంపాలన్నారు. ఇంట్లో దొంగలు పడితే సీసీ కెమెరా ద్వారా నిందితుల ఫొటో, లైవ్ వీడియోను కంట్రోల్ రూమ్‌కి చేరవేస్తుందన్నారు. తద్వారా నిందితు లను పట్టుకోవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడే ఆభరణాలు కనిపించకుండా చీర కొంగుతో కప్పుకోవాలని, దొంగలు మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్తుంటే వెంటనే బిగ్గరగా కేకలు వేసి చుట్టుపక్కల వాళ్లను అప్రమత్తం చేసి పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, పోలీసు సూచనలు పాటించి, దొంగతనాల నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానితులు సంచరిస్తే 112, 73822 96913 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## అంతర్రాష్ట్ర బైక్ దొంగలకు మూడేళ్ల జైలు, జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న బైకులను తస్కరిస్తున్న అంతర్రాష్ట్ర బైక్ దొంగలు ఇద్దరికీ మూడేళ్ల జైలు, రూ.50వేలు జరిమానా విధిస్తూ సోమ వారం సాయంత్రం మొదటి ఏసీఎం కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఒడిశాకు చెందిన కార్తీక్ కిలో, బబ్లూల సుష్ప కలిసి బైక్ దొంగతనాలు చేస్తూ ఉంటారు. ఒడిశాలో బైక్ చోరీలకు అలవాటుపడి 14 కేసులు వీరిపై ఆయా పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. నగరంలో కూడా సుమారు 12 కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారు. ద్వారక, ఫోర్త్ టౌన్ క్రైమ్ పరిధిలో బైక్ చోరీలు చేశారు. ఈ నేపథ్యంలో వీరిద్దరిని క్రైమ్ పోలీసులకు పట్టు పడి అరెస్టు అయ్యారు. వీరు బైక్ చోరీలు చేసినట్టు నిర్ధారణ కావడంతో నిందితులు కార్తీక్ కిలో, బబ్లూల సుష్పకు ఒక్కొక్క కేసులో మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా న్యాయమూర్తి విధించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన క్రైమ్ ఎస్ఐ రాము, కోర్ట్ కానిస్టేబుల్ అరుంధతిలను క్రైమ్ పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## మత్స్యకారులకు మెరైన్ పోలీసుల సూచనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మత్స్యకారులకు పలు అంశాలపై మెరైన్ పోలీసులు సూచనలు చేశారు. ఈ మేరకు మంగళవారం ఫిషింగ్ హార్బర్‌లో ఇండియన్ కోస్ట్ గార్డ్ సహకారంతో స్థానిక మత్స్యకారులకు కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మెరైన్ సీఐ ఎస్ రమేష్ మాట్లాడుతూ సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు సేఫ్టీతో పాటు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా స్మగ్లింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటివి జరుగుతున్నట్టు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల అవగాహన పెంచుకొని జాగరూకతతో మెలగాలని సూచించారు. సముద్రంలో మత్స్యకారులు చేపల వేట కొనసాగించినప్పుడు ఏటువంటి అసాంఘిక సంఘటనలు జరిగినా, రక్షణ కోసం ఇండియన్ కోస్ట్ గార్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 1554కు కాల్ చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కోస్ట్ గార్డ్, టూరిజం, కోస్టల్ సెక్యూరిటీ సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానిక మత్స్యకారులు, పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనం విరాళం



సింహాచలం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

8 లక్షల విలువైన ఆధునిక బ్యాటరీ వెహికల్‌ను వృద్ధులు, దివ్యాంగుల భక్తుల సౌకర్యార్థం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంకర్ సుబ్రహ్మణ్యం తమ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ వాహనాన్ని దేవస్థానానికి విరాళంగా అందజేశారు. బ్యాటరీ వాహనాన్ని ఆలయ స్థానాచార్యులు, అర్చకులు, వేదపండితులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వాహనాన్ని దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె .తిరుమలేశ్వరరావు దేవస్థాన ట్రాన్స్‌పోర్ట్ ఏఈ గోవర్ధన్ ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి పి సునీల్ ఆలయ పర్యవేక్షణ అధికారి కె .వెంకటేశ్వర రావు పి.ఆర్.ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాల కాపాడిన విశాఖ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని విశాఖ పోలీసులు సకాలంలో ఆసుపత్రికి తరలించి అతని ప్రాణాలను కాపాడారు. మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో పెందుర్తి, సరిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి బంధువు ఆ సమయానికి అక్కడ అంబులెన్స్ కొరకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ప్రజలు కూడా తక్షణం స్పందించకపోవడం వలన ఏమి తోచని స్థితిలో ఉండగా, సిటీ పోలీసు కమిషనర్ బృందం బ్లాక్ వెహికల్‌లో ప్రమాద స్థలికి చేరుకొన్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని రోడ్ సేఫ్టీ వెహికల్‌లో ఉన్న కానిస్టేబుల్, డ్రైవర్లు సదరు వాహనంలో ఎక్కించి, చాలా తొందరగా సకాలంలో అసుపత్రిలో చేర్చి, గాయపడిన వ్యక్తిని ప్రాణా పాయం నుండి కాపాడారు. దీంతో విశాఖ పోలీసులు ప్రజల ప్రశంసలను అందుకున్నారు.

## ఘనంగా అన్నసమారాధన

గాజువాక, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త



జీవీఎంసీ 66 వార్డులో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి సందర్భంగా మంగళవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డు పైడిమాంబ ఆటో స్టాండ్, గాజువాక కణితి రోడ్ నందు స్ట్రీట్ బాయ్స్, సీతారాం నగర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ 66వ వార్డు ఇన్చార్జ్ మహమ్మద్ రఫీ పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ లంకలత, మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి, 66వ వార్డు కార్యవర్గ కార్యదర్శి సాయిరాం,స్టార్ యూత్ బాయ్స్ ఎలమంద, శంకర్, రవితేజ, భాస్కర్, పోలాకి మహేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన

గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త



పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై నిరసన కార్యక్రమాన్ని నిర్వ హించారు. మంగళవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ విజయవాడలో కోట్లాది రూపాయ లతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతి వనాన్ని ప్రైవేటు వారికి కూటమి ప్రభుత్వం కట్టబెట్టడానికి వ్యతిరే కిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో 17 కాలేజీల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి, దాంట్లో ఐదు కాలేజి లను ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను చేయడం దారుణం అని దీన్ని వైకాపా పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, డా.బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ స్మృతివనం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఆపాలని అలాగే కూటమిప్రభుత్వం ప్రజావ్యతిరేకవిధానాన్ని విధనడాలని లేదంటే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, కొయ్య భారతి, గంగలూరు రాజా రాణి, గొందేసి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సాగర దుర్గలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త



సింధియాలోని సాగర దుర్గ ఆలయం వద్ద దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు జింక్ ఆంజనేయ స్వామి మాజీ ఆలయ ట్రాస్టి కాకి పోలిరెడ్డి, 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జి సోమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భవాని భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోర్టు హాస్పిటల్‌ను కాపాడుకుంటాం -365రోజు నిరసన

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




పోర్టు హాస్పిటల్ ప్రైవేటీ కరణ అపాలని 365వ రోజు హాస్పటల్ వద్ద మాన వహారం ర్యాలీ, అనంతరం నిర్వహించారు సిఐటియు గౌరవ అధ్యక్షులు పద్మనాభ రాజు మాట్లాడుతూ మన పోరాటం వలన గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను కాపాడు కుంటాం. టెండర్‌కి ఎవరి రాలేదు, హాస్పిటల్ అభివృద్ధి కోసం చైర్మన్ కమిటీ వేయడం జరిగింది. పోర్ట్ దగ్గర ఉన్న సోంత నిధులతో అభివృద్ధి చేయాలి. హాస్పిటల్ ప్రైవేటీకరణ పై 365 రోజులుగా మాట్లాడుతున్న కార్మికులకు అభినందనలు. హాస్పిటల్ ప్రైవేటీకరణ అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సి పాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్దఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఐద్వా నాయకులు సుమిత్ర రైతు సంఘం నాయ కులు నాయన బాబు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈఎస్ఐ పక్కన పెట్టి గోల్డెన్ జూబ్లీ సంద ర్భంగా హాస్పిటల్‌ను గిఫ్ట్‌గా కార్మికులకు ఇచ్చారు అటువంటి గిఫ్ట్ను మళ్ళీ వెనక్కి తీసుకోవడం ఎంతవరకు సమంజసం ఇప్పటివరకు పోట్లాడి మీరు పాక్షిక విజయం సాధించారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో విజయం సాధించడానికి మీ అంత కృషిని కొనసాగించాలని దాని పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, గణేషు శంకర్రావు నర్సింగరావు త్రినాథ్ రావు ఈశ్వరరావు రాఘవులు పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజా దంపతులు

మహాలక్ష్మి దేవి అవతారంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీసమేతంగా దర్శించుకున్నారు. పాత నగరంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐదు కోట్ల కరెన్సీతో పాటు, ఏడు కేజీల బంగారం 12 కేజీల వెండితో అపురూపంగా అమ్మవారిని అలంకరించడంతో భక్తులు పరవశించిపోయారని పలికారు. కార్యక్రమంలో ఉత్సావ కమిటీ పెద్దలు, స్థానిక టిడిపి,జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు..



## పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

9వ పేజీ తరువాయి...

అందించామని అన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే కుటుంబాలకు ఈ నిధి ఎంతగానో ఆసరాగా నిలుస్తోంది. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం అందేలా వ్యక్తిగతం గా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం స్వామి, బోలెం చిన్నబాబు, మండల స్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

9వ పేజీ తరువాయి...

అలంకరణ చేసి భక్తులకు దర్శనం కలిగించినట్లు దేవస్థాన సంఘ అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు తెలిపారు. తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, తేనె మరియు వివిధ రకాల పండ్ల రసములు వంటి 108 రకాల ద్రవ్యములుతో ప్రత్యేక అభిషేకం గావించి అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరించి స్వర్ణవస్త్రసహిత సకలాభరణములు, 108 స్వర్ణపుష్పములతో నివేదన గావించారు. ఆలయ గర్భగుడిలో సుమారు ఆరు కేజీల సకల స్వర్ణాభరణములు బంగారు చీర, బంగారు కిరీటం, బంగారు పాదములు ు బంగారం బిస్కెట్లు మరియు పది కేజీల వెండి వస్తువులు వెండి బిస్కెట్లుతో పాటు నాలుగు కోట్ల విలువ చేసే భారతీయ కరెన్సీ ఒక రూపాయి నోటు నుండి 500 రూపాయలు నోట్లు వరకు అన్ని కరెన్సీ నోట్లు తో చేసిన అలంకరణ చూసి భక్తులు తన్మయత్వం చెందారు. గర్భగుడి మొత్తం ధనాగారంగా మార్చివేసిన వైనం భక్తులను ఆకట్టుకుంది. శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ చైర్మన్ లు శ్రీయుతులు సురేష్ కుమార్, సుగ్గు శివ, కంకటాల సతీష్‌లు మాట్లాడుతూ గత 23 సంవత్సరముల నుంచి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారిని మహాలక్ష్మి అవతార రూపంలో కరెన్సీ నోట్లు, బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. భక్తులు స్వయంగా అందజేసిన సొమ్ము, బంగారు ఆభరణాలతో ఈ అలంకరణ చేసినట్లు మరియు ఒక రోజు తరువాత ఆ సొమ్ము భక్తులకు వాపసు చేస్తామని చెప్పారు.

## సిఐఐ పెట్టుబడుల సదస్సు

9వ పేజీ తరువాయి...

వివరించింది. సీనియర్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, కాటమనేని భాస్కర్, ఈడీబీ అధికారులు మంత్రుల కూడా ఉన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల పరిస్థితులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కంపెనీ ప్రతినిధులకు వివరిస్తున్నారు. రాష్ట్రం లో పెట్టుబడుల ప్రతిపాదనలు పరిశీలించాలని సంస్థ ప్రతినిధులను కోరుతున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చే వినూత్న విధానాలను అమలు చేస్తున్నట్లు తెలుపుతున్నారు. పూర్తి స్థాయి పెట్టుబడులతో వచ్చే కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర సహకారం అందిస్తామని పేర్కొంటున్నారు.

## ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరాన్ని ప్రారంభించిన గంటా

9వ పేజీ తరువాయి...

రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు సరగడ అప్పారావు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, డి.ఎ.ఎన్. రాజు, నక్కా శ్రీధర్, అక్కరమాని వెంకట్రావు, కొప్పల రమేష్, అనీల్ ప్రసాద్, ఎల్లయ్య, చెట్టిపల్లి గోపీ, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

### శివానంద ఆశ్రమాన్ని సందర్శించిన గంటా

భీమిలి సద్గురు శివానందమూర్తి ఆశ్రమాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆయన తనయుడు గంటా రవితేజ సందర్శించారు. ఆశ్రమంలోని మహాలక్ష్మి ఆలయంలో పూజలు నిర్వహిం చారు. ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రమణ్యంతో కలిసి ఆశ్రమంలో పూజా కార్యక్రమాలను, హెూమాన్ని తిలకించారు.

## విఎస్ఇజెడ్ ద్వారా..

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలం (విఎస్ఇజెడ్) భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సిఇటిఎ)పై ఔట్రీచ్ కార్యక్రమాన్ని మంగళవారం నగరంలో వున్న ఓ హెూటల్‌లో నిర్వ హించింది. విఎస్ఇజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోష్ని కొరటి తన ప్రారంభ ప్రసంగంలో, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఆదేశాల మేరకు భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సదుపాయంపై ఎగుమతిదారులలో అవగాహన కల్పించేందుకు ఈ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్, జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల మాట్లాడుతూ, భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సదుపాయం, ముఖ్య నిబంధ నలైన వస్తువులపై సుంకం లేని యాక్సెస్, మూల నియమాలు, ప్రజా సేకరణ, సేవలకు మార్కెట్ యాక్సెస్, డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్‌ను వివరించారు. కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎగుమతిదారులు భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సదుపాయంపై అమలు ద్వారా ఎలా ప్రయోజనం పొందుతారో అనేది వివరించారు. కెన్సింగ్టన్, చెల్సియా రాయల్ బరో డిప్యూటీ మేయర్ ఆరియన్ ఉదయ్ అరేటి మాట్లాడుతూ భారతీయ ఎగుమతిదారులు ముఖ్యంగా వ్యవసా యం, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడంపై కృషి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు, ఎందుకంటే వారు కఠినమైన నాణ్యత తనిఖీలకు లోనవుతారన్నారు. భారత- యుకె ఇండియా-యుకె సిఇటిఎ నుంచి గణనీయంగా ప్రయోజనం పొందుతాయని నొక్కి చెప్పారు. భారత-యుకె సమగ్ర ఆర్థిక-వాణిజ్య ఒప్పందం సదుపాయంపై 'భారతీయ ఎగుమతిదారులకు అవకాశాలు" అనే అంశంపై విఎస్ఇజెడ్ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.వి.శివ ప్రసాద రెడ్డి, భారతదేశం-యుకె ట్రేడ్ డైనమిక్స్, ఇండియా-యుకె సిఇటిఎ, ముఖ్య లక్షణాలు, భారతీయ ఎగుమతిదారులకు రంగాల వారీగా అవకాశాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . శ్రావణ్ షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివ రావు, ఇపిసిఇఎస్ చైర్మన్ శ్రీకాంత్ బాడిగ పరిశ్రమ నుండి తమ విలువైన దృక్పథాలను సభలో వివరించారు.

## చంద్రబాబు నాయకత్వంలో..

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు చేయడంతో ప్రజలు ఏ విధంగా లబ్ది పొందుతారో తెలియజేయ డానికి పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది.గండి బాబి మాట్లాడుతూ సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్ పేరిట విశాఖలో సెప్టెంబర్ 26 నుంచి వచ్చే నెల 19 వరకు వాడవాడలా ఈ కార్యక్రమం నిర్వ హిస్తున్నాం అని చెప్పారు. వాణిజ్య కేంద్రాలు, వ్యాపారులకు జిఎస్టి ప్రయోజనాలు తెలియజెప్పాలి. నవం బర్‌లో సిఐఐ సద్దనుకు విశాఖ వేదిక అవుతోంది అని అన్నారు. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు ఈ సదస్సుకి హాజరవుతున్నారు అని చెప్పారు సీఎం చంద్రబాబు నాయకత్వంలో మరో సారి రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న పెట్టుబడులు వస్తున్నాయి అని చెప్పారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ మోదీ తీసుకున్న నిర్ణయం వల్ల దేశ వ్యాప్తంగా 2 లక్షల కోట్లు వ్యాపారం జరిగితే... రాష్ట్రంలో 8000 వేల కోట్లు ప్రజలకు కలిసి వస్తుందని అన్నారు. రాష్ట్ర వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఎప్పుడు ధరలు పెరగడం తప్ప ..కూటమిలో ధరలు తగ్గుదల చూస్తున్నాము అన్నారు. జి ఎస్ టి 2.0 వల్ల. మధ్య సామాన్య కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోరాడ రాజబాబు, పెతకంశెట్టి మోహిత్ నరసింహ, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్ విల్లురి భాస్కరరావు, సరగడం రాజశేఖర్, జిల్లా కమిటీ నాయకులు పైల ముత్యాల నాయుడు, గొంప సత్యనారాయణ, విల్లురి చక్రవర్తి, బొడ్డేటి మోహన్, అక్కిరెడ్డి జగదీష్, బర్ల బాలకృష్ణ, కోట సరేష్, పొడుగు కుమార్, పసర్లపూడి జయరాజ్ జాన్ వలిశెట్టి తాతాజీ, కేదరి లక్ష్మి, సారిపల్లి మహేష్, గణగళ్ళ సత్య, మైలిపల్లి శ్రీనివాసరావు, ముత్యాల హరిత, పీవీ వసంతరావు పాల్గొన్నారు.

## పోలమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పెద్ద వాల్తేరు దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ కరక చెట్టు పొలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని వేదమంత్ర ములతో శ్రీదేవి శరన్న వరాత్రి ఉత్సవములు జరుగుతున్నాయి. ఈరోజు అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సాంప్ర దాయరితిలో అర్చనలు, విశేష పూజలు నిర్వించారు. సాయంత్రం సన్నిధిలోగల కళావేదికపై సత్యరాజ్ సంగీతాలయ వారిచే అన్నమాచార్య సంకీర్తనలు, నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారిచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందర్నీ అల రించాయి. ఆలయ ఈవో కే.గాయత్రి చేతుల మీదుగా కళా కారుల కు ప్రశంసా పత్రా లను జ్ఞాపి కలను అందజేయడం జరి గింది. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రము ఖ ఆధ్యాత్మి కవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవ హరి స్తున్నారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BODASINGH VIJAYA W/O BODASINGH SANKAR RAO, previously called BODASINGHU VIJAYA R/O 2-54, MUNAGAPAKA, UMMALADA, NAGULAPALLI, ANAKAPALLI, now changed my name from BODASINGHU VIJAYA to BODASINGH VIJAYA. Henceforth I will be called as BODASINGH VIJAYA for all purposes. (Ro.No. 24739)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 8_Main tab page 8.qxd 9/30/2025 11:19 PM Page 1



## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రగడ నాగేశ్వరరావు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగతి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జీఎస్టీలో సంస్కరణలు చేసి పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని మధ్యతరగతి కుటుంబాలకు ఈ సంస్కరణ వలన మేలు చేకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయరామరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, మాజీ మండల అధ్యక్షుడు ఇత్తంశెట్టి రాజు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకునాయుడు, కాళ్ల వెంకటరమణ, కాళ్ల సత్యనారాయణ, శివ, కాశి, రెడ్డి నానాజీ పాల్గొన్నారు.

## బెన్నవోలులో ప్రత్యేక పారిశుధ్య పనులు

**చోడవరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



చోడవరం మండలం బెన్నవోలు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. కొన్ని రోజులు గా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామంలో ప్రజలకు వైరల్ జ్వరాలు ఇతర అనారోగ్య పరిస్థితులు నెలకొన్న సందర్భంలో స్పందించిన సర్పంచ్ గ్రామంలో గల కాలువలు అన్ని పూడిక తీయించడంతో పాటు బ్లీచింగ్ వంటివి జల్లించారు. ఈ కార్యక్రమంలో జంపా నూకరాజు, వెలుగుల శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

## గోబ్బూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ కరపత్రాలు పంపిణీ

**కసింకోట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



కసింకోట మండలం గొబ్బురు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. జీఎస్టీని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తగ్గించడం వల్ల ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తి జీవన పరిణామాలు పెరుగుతాయాన్నారు. అలాగే రైతులకు వ్యవసాయ పరికరాలు పనిముట్లు కొనుగోలు చేసుకొనుటకు చాలా సులభంగా ఉంటుంది దీనివల్ల ముఖ్యంగా రైతు పొదుపు చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏ దుకాణదారుడైన పాత దరలకు వస్తువులను అమ్మినట్లయితే వెంటనే వాణిజ్య పనులు శాఖ అధికారులకు తెలియజేయాలని. ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి,గంట యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు, నాయకులు పచ్చికొర శ్రీనివాసరావు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయుడు పాల సంఘం అధ్యక్షులు పప్పల అప్పారావు మాజీ పాల సంఘం అధ్యక్షులు బొల్లి వెంకటరమణ బుద్ధ శేషు పప్పల సాయి వచ్చి కూర శేఖరు బోల్లి సాయి మరియు కుటుంబ నాయకులు మహిళలు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న బుద్ద

**అనకాపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



శరన్న నవరాత్రులు దసరా ఉత్సవాల్లో భాగం గా దుర్గాష్టమి రోజున శతకం పట్టు గవరపాలెం లో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దేవ స్థానం కమిటీ ఆహ్వానంమేరకు మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు ఆధ్వర్యంలో జరుగుచున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా నాగ జగదీష్ అభినందించారు. దేవస్థాన కమిటీ వారు ఈ సందర్భంగా నాగ జగదీష్ను శాలువాతో సత్కరించి శ్రీ కనకదుర్గమ్మ చిత్రపటాన్ని బహుకరించారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను దేవస్థాన కమిటీ సభ్యులు పిళ్ళా తారకేష్ కండువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, కుప్పిలి జగన్, సూరిశెట్టి బల్లమ్మ, సాలాపు నాయుడు, పొలిమేర నాయుడు, బుద్ధ భువనేశ్వరరావు,వానపల్లి కోటేశ్వరరావు,బుద్ధ ఈశ్వరరావు, కాండ్రేగుల వెంకట సూరిబాబు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో రైతులకు వడ్డీ రాయితీ..

**గొలుగొండ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



రైతులకు పంటరుణాల్లో వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారా యణ అన్నారు. చీడిగుమ్మల కోఆపరేటివ్ సొసైటీ సంఘం (బ్యాంక్) సర్వసభ్య సమావేశం లో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా నిర్మించబడిన త్రిసభ్య కమిటీ రైతులతో సమావేశమైంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సొసైటీలో పంటలరుణాలు అందుబాటులో ఉన్నాయ న్నారు. ఇదివరకే రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రైతులకు వడ్డీ రాయితీ చేకూరుతుందని తెలియజేశారు. సొసైటీ ద్వారా ఇప్పటివరకు 12 కోట్ల రూపాయలు టర్నోవర్ జరిగిందని అన్నారు. సొసైటీ ద్వారా రైతులకు పంటలు,భూమి అభివృద్ధి రుణాలతో పాటు వివిధ రకాలరుణాలను ప్రవేశపెట్టింద న్నారు. సొసైటీలో ఏం జరుగుతుందో రైతులు తెలుసుకోవాలని తద్వారా సొసైటీకి ఆదరణ పెరిగి అభివృద్ధి చెంది రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు. రైతులంతా సొసైటీకి వచ్చి తమ రుణాల స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. రైతు బాగుంటేనే సహకార సంఘం కూడా పురోగతి సాధిస్తుం దని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పైల స్వామినాయుడు, నందిపల్లి రమణ, కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, సొసైటీ కార్యదర్శి భీమిరెడ్డి వెంకటేశ్వరరావు మాజీ చైర్మన్ భీమిరెడ్డి రాంబాబు పలు గ్రామాల రైతులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

- 9వ రోజు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వెలసిన దుర్గమ్మ ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ తోపాటు మండల ప్రజలు పలువురు భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా దేవీ నవరాత్రులు తొమ్మిదో రోజు నాడు అమ్మ వారు దుర్గాదేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.దుర్గముడనే రాక్షసుడను సంహరించినట్లుగా పురాణగాథ.ఈ కారణంగా నే అమ్మవారు దుర్గమ్మగా అవతరించారని అమ్మవారి భక్తులు విశ్వసిస్తారు.బహుబందాలు లో







చిక్కుకున్న మనిష్యుల్ని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించేమాత.కోటి సూర్య ప్రభలతో వెలుగొందే జగన్మాతను అర్చిస్తే శత్రు పీడనం తొలగుతుందని.సర్వత్రా విజయం ప్రాప్తిస్తోందని నమ్ముతూ. 9వ రోజు నైవేద్యం పులగం,కదంబం. ఎరుపు రంగు చీర తో అమ్మ వారిని అలంకరించారు.ఎర్రని పుష్పాలతో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ తల్లి ప్రధాన దేవాలయం వద్ద మండలవాసులు ప్రధానంగా మహిళా భక్తులు దీపారాధన కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.

## పాడేరు మోదాంబను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్30,ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారిని మంగళవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ దర్శించు కున్నారు. ఆలయ సాంప్రదాయాలతో కలెక్టర్ కు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేరిట ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్కు అమ్మవారిచిత్రపటాన్ని అందజేసి శాలువా తో ఆలయ కమిటీ ఘనంగా స త్కరించింది. ఈ కార్యక్రమంలో అలా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వైద్యులు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నాం

- వైద్యుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి - మండల వైద్యుల డిమాండ్
- వైద్యుల డిమాండ్‌లు ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తాం
- అల్లూరి జిల్లా ఎపిపి.హెచ్.డిఎ వైద్యుల హెచ్చరిక

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ముంచంగిపుట్టు మండల వైద్యులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానంగా ఐదు డిమాండ్లను వైద్యులు ప్రభుత్వం ముందు ఉంచారు. జీవో 99 ను రద్దు చేసి వైద్యుల ఇన్సర్వేస్ కోటాను 30, క్లినికల్ 50 నాన్ క్లినికల్ అని డిపార్ట్మెంట్లో సీట్ల కల్పించాలని, గిరిజన ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులకు 30 శాతం బేసిక్ పే ట్రైబల్ ఎలిమెంట్స్ కల్పించాలని (ఒకటే నోటిఫికేషన్ లో ఎపి.పివివిపిలో చేరిన వైద్యులకు ట్రైబల్ అలవెన్స్ ప్రభుత్వం ఇస్తుందని మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న వైద్యులకు మాత్రం ఇవ్వటం లేదని) టైం బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని, 2020 బ్యాచ్కు ఇంక్రిమెంట్ కల్పించాలని, చంద్రన్న సంచార చికిత్స అలవెన్స్ 4000 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించే వరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎపిపి. హెచ్ డి ఎ వైద్యులు ప్రకటనలో పేర్కొన్నారు.

## పుణ్యకోటిపై పురుషోత్తముడు తిరువీధుల మెరసి దేవ దేవుడు

**నక్కపల్లి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక క్షేత్రంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 9 గంటలకు దేవ దేవుని తిరువీధి సేవ కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయంలో ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని పట్టుపీతాం బరాలు, పుష్ప మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు, నిత్య హోమాలు చేశారు. అనంతరం పుణ్యకోటి వాహనంపై పురుషోత్తముడిని అధిష్టింపజేసి, మాఢవీధుల్లో మంగళ వాద్యాల నడుమ ఊరేగించారు. అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు, ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పంచాయితీలో ఆధార్ సేవలు..

### సర్పంచ్ జి. రమణి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని సర్పంచ్ గొల్లపూడి రమణి ప్రజలకు తెలియజేస్తున్నారు. ఆధార్ లో ఏవిధమైన మార్పులు ఉన్నా తక్షణం చేయించుకోవాలన్నారు. ఆధార్ తో ప్రతీ విషయం ముడిపడి ఉందన్నారు. ప్రతీ రోజు ఉదయం 10 గం. నుండి సాయంత్రం వరకూ ఆధార్ సెంటర్ కొనసాగుతుందన్నారు.

## దుర్గమ్మకు వంద తులాల బంగారు తాపడంతో వెండి మంగళ సూత్రాలను బహుకరణ

- విశాఖకు చెందిన భక్తులు గనివడ రమేష్, విజయలక్ష్మి పుణ్య దంపతులు
- దాతలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి. సుభద్రమూర్తి దంపతులు

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**







అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లికి విశాఖపట్నం కి చెందిన గనివడ. రమేష్ విజయలక్ష్మి పుణ్య దంపతులు వంద తులాలు బంగారు తాపడం కలిగిన వెండి మంగళసూత్రాలను మంగళవారం వేదమంత్రోచ్చారణ నడుమ కానుకగా సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో మంగళ సూత్రం ఆభరణం అప్పగింత కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. నవరాత్రుల తొమ్మిదో రోజు అయిన మంగళవారం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.స్థానిక పురోహితులు వేద మంత్రోచ్చారణ నడుమ ఈ మహత్తర కార్యక్రమం



ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది.తొలుత ఈ దంపతులను ఆహ్వానిస్తూ పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.పూజా కార్యక్రమం అనంతరం ఆ ఆభరణంను అమ్మ వారి కి ఉసమర్పించారు.జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ గౌ.జల్లిపల్లి సుభద్రమ్మ మూర్తి దంపతులు వీరికి సాదరస్వాగతం పలికారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తల్లికి పుస్తులు తాడు అప్పగింత తమకు పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నట్లు తెలియజేసారు.గ్రామపెద్దలు, సేవకులు పెద్ద ఎత్తున హాజరై ఈ వేడుకను ఆసక్తి తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

## జోరు వర్షాలకు కరెంటు కోతలు

**గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



మండలంలోని ఏ.దారకొండ పంచాయితీ పరిధి గ్రామాలైన గొల్లపల్లి,పెబ్బంపల్లి, తడకాపల్లి గ్రామాలకు విద్యుత్ సరపర అంతంత మాత్రమే ఉందని గత మూడు రోజులుగా విద్యుత్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పరిసర గ్రామస్తులు చీకటిలో మగ్గుతున్నామని వాన వస్తే చాలు కరెంటు పోతుందని మారుమూల గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన లైన్లో అతుకులతో కూడిన వైర్ని ఏర్పాటు చేయడం వల్ల తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ శాఖ వారు స్పందించి నూతన వైర్లు మంజూరు చేసి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మూడు గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు తెలిపారు.

## కొనసాగుతున్న గోదావరి వరద ఉధృతి...!

- భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక చేరువలో గోదావరి వరద

**కూనవరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



గోదావరి వరద ఉధృతి కొనసాగుతూనే ఉంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో మూడవ ప్రమాద హెచ్చరిక సమీపంలో 50 అడుగుల వద్ద కొనసాగుతుంది. చేపల బజారు, ఉదయ భాస్కర్ కాలనీలలో వరద నీరు ప్రవేశించింది. దీంతో స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. సుమారు 20 కుటుంబాలను తరలించినట్లు తెలిపారు. వరద నీటితో రహదారులు జలమయం కావడంతో విలీన మండలాలైన కూనవరం, వి ఆర్ పురం, ఎటపాకలోని గ్రామానికి గ్రామానికి రాకపోకలు స్తంభించడం, గత 4 రోజులుగా భద్రాచలం వెళ్లే ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఇక రైతులు బాధలు వర్ణనాతీతం. మిర్చి, వరి పంటలు నీట మునిగాయి. నారుమడులు నీట మునిగాయి. కూనవరంలో రెండవ ప్రమాద హెచ్చరిక దాటి 46 అడుగులతో వరద నీరు ప్రవహిస్తుంది. గోదావరి ఎగువ ప్రాంత పరివాహక ప్రాంతాలలో తగ్గుముఖం పడుతుందని సమాచారం. ఈ ఏడాది 5 పర్యాయాలు వరదలు సంభవించడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వరదలతో మండలంలోని వరి, మిర్చి, నారుమళ్ల తదితర పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

## డిప్యూటేషన్ పై వైద్యుల నియామకం

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. విశ్వేశ్వర నాయుడు

**పాడేరు,సెప్టెంబర్30, ప్రభాతవార్త**



డిప్యూటేషన్ పై వైద్యుల నియామకం చేయడం జరిగిందని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్రమం తప్పకుండా పనిచేస్తున్న వైద్య అధికారులు వివిధ డిమాండ్లపై ఆందోళన ప్రణాళిక చేస్తున్నందున, ఓపి ఇతర విధులను బహిష్కరించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు, పాడేరులోని జిఎంసి ప్రిన్సిపాల్, హెల్త్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ అల్లూరి సీతారామరాజు సమ్మె కాలంలో ఆ వైద్యుల సేవలను ఉపయోగించుకోవడానికి వారి నియంత్రణలో ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ల జాబితాను ప్రతిపాదించి పంపారు. అందువల్ల ప్రతిపాదిత వైద్యులను అనుబంధంలో వారి పేర్లకు ఎదురుగా గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించారు, తద్వారా సేవలను అంతరాయం లేకుండా జరుగుతుంది. నియమించబడిన ప్రదేశంలో బాధ్యతలు స్వీకరించాలని, సమ్మె కాలంలో వారి విధులను శ్రద్ధగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఆదేశాలను పాటించని వారిపై సంబంధిత నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లు సెప్టెంబర్ 30వ తేదీ నాడు తప్పకుండా రిపోర్ట్ చేయాలని డిఎంఅండ్ హెచ్ఓ విశ్వేశ్వర నాయుడు సూచించారు.

## సమస్యలు పరిష్కరించాలి

**పాడేరు,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**




పీహెచ్సి మెడికల్ ఆఫీసర్స్ చాలా అన్యాయం కి గురి అవుతున్నామని గవర్నమెంట్ నుంచి ఐదు డిమాండ్ల వెంటనే పరిక్షరించాలను డిమాండ్ చేస్తూ పాడేరు ఐటిడిఎ ఎదుట వైద్యులు దీక్ష చేపట్టారు. జి ఓ 99ను రద్దు చేసి మా ఇన్సర్వేస్ కోటాను 30 క్లినికల్ 50 నాన్ క్లినికల్ అని డిపార్ట్మెంట్లో సీట్లు కల్పించాలి, ట్రైబల్ పిహెచ్సిలో పనిచేస్తున డాక్టర్స్ కి 30 బేసిక్ పే ట్రైబల్ అలోవెన్స్ కల్పించాలి ( ఒక్కటే నోటిఫికేషన్లో ఎపీపీవీవీపీలో చేరిన డాక్టర్స్ కి ట్రైబల్ అలోవెన్స్ గవర్నమెంట్ ఇస్తుంది మారుమూల గ్రామాల్లో పనిచేస్తున డాక్టర్స్ కు మాత్రం ఇవటం లేదు) టైమ్ బౌండ్ ప్రమోషన్‌లు ఇవ్వాలి, 2020 బ్యాచ్‌కు నేషనల్ ఇంక్రిమెంట్ కలిపించాలి, చంద్రన్న సంచార చికిత్స అలోవెన్స్ 4000 రూపాయలు ఇవళి మా డిమాండ్లు గవర్నమెంట్ ఇచే వరకు మా నిరసన కొనసాగిస్తామన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 9/30/2025 9:59 PM Page 1






# అరబ్ దేశాలకు అరకు కాఫీ

**- అంతర్జాతీయ కాఫీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మి**





**జీ.కే వీధి,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

అక్టోబర్ 1వ తారీఖున అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్బంగా కాఫీ చరిత్ర మరియు భారతదేశంలో కాఫీ పంట సాగు ఎలా మొదలైంది అనే విషయాలు క్లుప్తంగా వివరించారు. అభ్యుదయ కాఫీ రైతు శ్రీమతి రామలక్ష్మి గడుతూరి మాట్లాడుతూ కాఫీ మొక్కలు మొదటగా ఇథియోపియా దేశం (కేఫా లేదా కఫ్ఫా ప్రాంతం)లో కనిపించాయి.అక్కడి నుంచి 15వ శతాబ్దంలో కాఫీని యెమెన్ (అరేబియా)కి తీసుకువెళ్లడంతో కాఫీ సాగు ప్రారంభమైంది. కాఫీ చరిత్రలో ప్రాచీన గాథ ప్రకారం, కల్ది అనే గొర్రెల కాపరి తన గొర్రెలు ఒక ప్రత్యేక చెట్టు ఫలాలను తిని ఉత్తేజం పొందడాన్ని గమనించి దానిని కాఫీగా గుర్తించి అందరికీ పరిచయం చేశాడు. అనతికాలంలో కాఫీ అరబ్ దేశ సముదాయాల్లో ప్రచారమై, తర్వాత ఇతర రాజ్యాలలో ప్రాచుర్యం పొందింది. 16వ, 17వ శతాబ్దాల్లో యూరోప్, తరువాత అమెరికాలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది. భారతదేశంలో కాఫీ 17వ శతాబ్దంలో పరిచయమైంది. ప్రముఖ సూఫీ గురువు బాబా బుడాన్ యెమెన్ తీర్థయాత్ర నుండి రహస్యంగా ఏడు కాఫీ గింజలను తీసుకువెళ్లి, కర్ణాటకలో చిక్కమగళూరు చుట్టుపక్కల వాటిని నాటారు. ఆ కొండలను ఆయన పేరు మీద ఖిబాబా బుడాన్ హిల్స్ఖి అని పిలుస్తారు. ఇక్కడి నుంచి కాఫీ భారతదేశానికి వచ్చి బ్రిటీష్ పాలన కాలంలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది.ఇప్పుడు భారతదేశంలో అరబికా, రోబస్టా లాంటి వివిధ రకాల కాఫీ సాగుతోంది. కాఫీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో గిరిజన రైతులు సేంద్రియ పద్ధతుల్లో కాఫీ సాగుతున్నారు. ఆ కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.అరకు కాఫీ 2023లో "ఒక్క జిల్లా ఒక ఉత్పత్తి" (ఓడిఓపి) అవార్డును కూడా గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.1,050 కోట్లు పెట్టుబడిగా రాబోయే సంవత్సరాల్లో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా, శ్రీమతి రామలక్ష్మి గడుతూరి గిరిజన కాఫీ రైతులకు అంతర్జాతీయ కాఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పి.హెచ్‌సిలను ఎంపిడిఓ తనిఖీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



పి. హెచ్. సి వైద్యులు సమ్మె వల్ల ఓ.పి. సేవలు నిలుపుదల జరిగిన విషయం తెలిసిందే. మండలంలో గల లాగరాయి, రాజవొమ్మంగి, జడ్డంగి పి. హెచ్. సి లను ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలను చేశారు. మూడు పి. హెచ్. సి ల్లో వైద్యులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. అత్యవసరస్థితిలో సేవలను అందిస్తున్నట్లు వైద్య సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు,, వీఆర్వో సీతారావు నానాజీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వరద పరిస్థితిని సమీక్షించిన టీడీపి మండల అధ్యక్షులు

**చింతూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తుండి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 50 అడుగులు దాటింది. శబరి, గోదావరి పర్యవాహక ప్రాంతంలోని అనేక గ్రామాలను కలిపే రహదారులన్నీ నీటమునిగి రాకపోకలు నిలిచిపోయాయి. ఏపీ ఒరిస్సా లను కలిపే ఎన్ హెచ్ 326 నీట మునిగింది. దాంతో ఏపీ ఒరిస్సా ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు నుంచి విఆర్ పురానికి కలిపే రహదారి నీట మునిగిపోయింది దాంతో చింతూరు విఆర్ పురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులు నీట మునిగిన ప్రాంతాన్ని చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ , సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎండి జహంగీర్, ఎస్ కే యం జానీ, సల్మాన్ రాజుల బృందం ఒరిస్సా రహదారిని, విఆర్ పురం కలిపే రహదారిని సమీక్షించారు. గోదావరికి మరింత వరద వచ్చే అవకాశం ఉన్నట్లు అప్రమత్తమైన అధికారులు రహదారులు నీట మునిగిన ప్రాంతాన్ని తెలుగుదేశం పార్టీ బృందంతో కలిసి సందర్శించారు. వారితో ఏ ఎల్ పి ఓ ఎన్ వి సుబ్బారావు, ఎంపీడీవో వీర రాజు, చింతూరు పంచాయతీ కార్యదర్శి జగన్, పిఎస్ పల్లి కార్యదర్శి సాగర్, చట్టి కార్యదర్శి అలీ, కల్లేరు పంచాయతీ కార్యదర్శి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భవన కార్మికుల జిల్లా సభను విజయవంతం చేయండి..

**- జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



నేడు రంపచోడవరంలో సి. ఐ. టి. యు ఆధ్వర్యంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల జిల్లా ఒకటవ మహాసభ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు.పిలుపు నిచ్చారు. తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షులు సిగిరెడ్డి వీరబాబు,ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు రాంబాబు,భద్రం మహాసభ విజయవంతం కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం మంగళవారం రాజవొమ్మంగి లో నిర్వహించారు.ఈ మహాసభకు మండలంలోని తాపీ మేస్త్రీలు, హెల్పర్లు, ప్లంబింగ్ కార్మికులు, టైల్స్ కార్మికులు, ఎలక్ట్రీషియన్, పెయింటర్స్, వివిధ భవన నిర్మాణ కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని వీరబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జర్జుల పంచాయతీ సర్పంచ్ డి. పొర్తి మ్మ అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, జర్జుల పంచాయతీ, కులాబీరు గ్రామంలో మంగళవారం సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్జుల సర్పంచ్ డి.పోర్తిమ్మ స్వస్త్ నారి శశక్త్ పరివార్ అభియాన్ (మెడికల్ క్యాంప్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్బంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వలన వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి సీజనల్ గా వచ్చే వ్యాధిపట్ల అప్రమతంగా ఉండాలాని, వైద్యులు సూచనల మేరకు ఆరోగ్య సూత్రాలు పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఈ సందర్భంగా ఆమె అన్నారు.ఆశ కార్యకర్తలు వ్యాధుల పట్ల గ్రామాల్లో గ్రామప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా ప్రయోజనార్థం వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు.

## లక్కవరప్పాడులో జి.ఎస్.టిపై అవగాహన కార్యక్రమం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

బడదనాంపల్లి పంచాయితీ చినరెల్లింగిపాడు గ్రామంలో మంగళవారం సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తగ్గిన జి. ఎస్ డి పై ప్రజలకు అవగాహన కల్పించా రు. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ గృహోపకరణ వస్తువులు, కూరగాయలు, ఆకుకూర లు, చేపలు, మాంసం, ఇలా 20 రకాల వస్తువులపై జి. ఎస్. టి 11 శాతం నుండి తొమ్మిది శాతానికి జి. ఎస్. టి తగ్గిందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు పంచాయతీ ఉప సర్పంచ్ యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి సత్తిబాబు,, దోమాడ సతీష్, ఉల్లి అప్పారావు, నీలాద్రి పండు, గున అప్పారావు,, తరంబోయిన రాజు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ దంపతులు

**పాడేరు,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



దేవి నవరాత్రుల్లో భాగంగా గిరి కైలాస క్షేత్ర పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ దుర్గా దేవిగా అమ్మవారు మంగళ వారం దర్శనమిచ్చారు. అమ్మవారికి పెట్టు వస్త్రాలను మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.తమ ర్భనరసింగరావు దంపతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు ఆల యప్రధాన అర్చకులు రామం,ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవిలకు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామ పంతులు, ఆలయ ధర్మకర్తలు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు భాగ్యలక్ష్మి, కొమ్మోజి వెంకటరమణ, పోతురాజు, వసంత, సత్యవతి జ్యోతి, స్వాతి, మహిళా ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## రాములపుట్టు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులతో గ్రామసభ

**పాడేరు,సెప్టెంబర్30,ప్రభాతవార్త**



పాడేరు మండలం రాములపుట్టు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు నంద్, ప్రకృతి వ్యవసాయ అదనపు జిల్లా ప్రాజెక్టు అధికారి ఎల్.భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు క్షేత్ర స్థాయిలో డిఆర్పి, ఎటీఏం, ఎ గ్రెడ్ మోడళ్లను సందర్శించి, పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను కలిసి వారు అనుసరిస్తున్న పద్ధతులు, విధానాలు మరియు వాటి ద్వారా పొందుతున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ను వారు సందర్శిచారు. అధికారులు రైతులను అభినందిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ఆచరించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు.

## అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**భారీ అన్న సమారాధన.. తరలి వచ్చిన భవానీ భక్తులు**

**పాడేరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**




పాడేరు శ్రీమోద కొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి భవానీ భక్తులు,అమ్మవారి భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకొని వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కొటి బాబు నాయుడు ఆద్వర్యంలో పాడేరు సాయి లాడ్జి యజమాని పేరూరి రామకృష్ణ కుమార్తె పేరూరి వాసవి జన్మదిన సందర్భంగా అలాగే పాత పాడేరు గ్రామస్తులు కీ.శే. పలాసి చిన్న అప్పారావు జ్ఞాపకార్థం తల్లి రమణమ్మ ఇరువురి ఆర్థిక సహాయంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వంజింగి కాంతమ్మ,మాజీ జెడ్పిటిసి రోబ్బా ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాస రాము, కొణతాల సతీష్ కిల్లు చంద్రమోహన్ కుమార్, విజయ దంపతులు లకే రత్నాబాయి, పలాస రమణమ్మ, అమ్మవారి సేవకులు జంపరంగి సత్తిబాబు మోద స్వరూప, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## రైతు ఉత్పత్తి దారుల సంఘం ఒక వ్యాపారసంస్థగా ప్రగతి సాధిద్దాం

**- మండల అధ్యక్షులు కె. వరలక్ష్మీ**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**




గిరిశ్రామిక రైతు ఉత్పత్తి దారుల సంఘం ఒక వ్యాపారసంస్థ స్థాయి ఎదగడానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని మండల అధ్యక్షులు కాదుల వరలక్ష్మి అన్నారు. మంగళవారం జడ్డంగి రైతు సేవా కేంద్రంలో విజయవాహిని చారిటబుల్ ట్రస్టు ( టాటా ట్రస్టు ) వారి ఆధ్వర్యంలో గిరి శ్రామిక మండల రైతు ఉత్పత్తిదారుల వార్షిక సమావేశం జరిగింది. ప్రోగ్రామ్ మేనేజర్ వాసు మాట్లాడుతూ గత ఏడాది మార్చి ఆరో తేదీన సంఘం ప్రారంబించి అధ్యక్షులుతో బాటు 13 మంది బోర్డు మెంబర్లుగా ఏర్పడి రైతులకు అవసరమైన జీడిమామిడి, జాప్రాలు మొక్కలు తక్కువ ధరకు సభ్యత్వం కలిగిన వారికి ఇవ్వడం జరిగిందన్నారు.గిరిశ్రామిక రైతులు వారి పంటలను వారే అమ్ముకొని ఆర్థిక ప్రగతి చెందాలన్నారు. వ్యవసాయ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ అప్పలరాజు మాట్లాడుతూ పంటను అమ్మే సమయంలో దళారులకు ఇచ్చి మోసపోకూడదన్నారు. సభ్యత్వం కట్టడం వల్ల బయట ప్రాంతాలు నుండి ఎరువులు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఎక్కువ ధరకు కొనుగోలుమోసపోకుండా రాయితీలపై పొందే అవకాశం సంఘ సభ్యులకు ఉందని అన్నారు. జీడిమామిడి పిక్కలు కొనుగోలు ముందుగా ప్రారంభిస్తే సంఘానికి ఆదాయం చేకూరుతుందని పలువురు అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాదుల వరలక్ష్మి, ప్రోగ్రామ్ మేనేజర్ వి. వాసు, వ్యవసాయ టెక్నీకల్ అసిస్టెంట్ అప్పలరాజు, కె.వి. ఎస్.నారాయణ,వి. ప్రమీల, వనజ, యామిని,దేవానంద్, ఆంజనేయులు, బోర్డు సభ్యులు నూకరత్నం, సూర్యావతి, చినబాలరాజు, రాజామణి, సీతారత్నం, రాజబాబు, ఈశ్వరరావు, వరలక్ష్మి, యం. పార్వతి, శ్రీనుబాబు, సరోజిని, తొమ్మిది గ్రామాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

## సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో బేస్ క్యాంప్ ఏర్పాటు

***- రంగురాళ్ల క్వారీలో ఆక్రమణలు జరగకుండా నిరోధక చర్యలు***

***- చింతపల్లి డివిజనల్ ఫారెస్ట్ అధికారి వైవి నరసింహారావు***

**చింతపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



పెదవలస రేంజి పరిధిలో సిగునాపల్లి రంగురాళ్ల క్వారీలో చుట్టుపక్కల ప్రదేశాల లో ప్రహరీ కాయుటకు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసామని చింతపల్లి డివిజనల్ ఫారెస్ట్ అధికారి వైవి నరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలను కట్టడి చేసేందుకు బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతిరోజు స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది 10 మంది ప్రొటెక్షన్ సిబ్బందితో ప్రహరీ కాపలా ఉంచామన్నారు. వీరు రాత్రి పగలు 24 గంటలు గస్తీ నిర్వహిస్తారన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ అడవిలో ఎటువంటి ఆక్రమణలు గాని, కలప అక్రమ రవాణా గాని, జంతువుల వేటగాని చేయరాదన్నారు. బేస్ క్యాంప్ స్ట్రైకింగ్ ఫోర్స్ కలుపుకొని రెగ్యులర్ స్టాప్ ప్రతిరోజు నలుగురు చొప్పున నాలుగు బృందాలుగావిభజించి డ్యూటీ చార్ట్ వేయడం జరిగిందన్నారు. చింతపల్లి ,మరియు గూడెం కొత్త వీధి మండలాలకు సంబంధించి రిజర్వ్ ఫారెస్ట్ బ్లాకులు ,ఆర్వో ఎఫ్ ఆర్ ఏరియా, పాత టేకు తోటలు ,మరియు గుర్రాల గొంది, చదలపాడు, సత్యవరం, గురుగూడెం ,సిగనాపల్లి, దొడ్డికొండ రంగురాళ్ల క్వారీలలో ఈనెల 28 నుండి వచ్చే నెల 5 వరకు గస్తీ నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దసరా ఉత్సవాలు జరుగుతున్న సమయంలో క్వారీలో ఆక్రమణలు జరిగే అవకాశం ఉందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా గస్తీ బృందాలను నియమించడం జరిగిందన్నారు. రంగురాళ్ల క్వారీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అనుమతితో పోలీసు శాఖ అటవీశాఖ సంయుక్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంచిందని ఆ ప్రదేశాల్లో ఎవరు అనుమానాస్పదంగా తిరిగిన అటవీ శాఖ చట్టం1967 సెక్షన్ 20(1), సి(2),(3),(4),(5),(6),(7),(8),(9),(10) తీసుకునే కఠిన చర్యలకు బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు.

## 5 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రామాలయం వీధిలో 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణాన్ని జడ్పిటిసి పోతురాజు బాలయ్య సర్పంచ్ దురియా పుష్పలత తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ తనకు కేటాయించిన జడ్పీ నిధులతో రామాలయం వీధిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే స్థానిక ఎస్సీ కాలనీలో ఐదు లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం మరమ్మత్తులకు అలాగే భవనం చుట్టూ సీసీ ర్యాంపు వేయడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సామాజిక భవనం చాలా ఏళ్లుగా మరమ్మతులకు గురికావడంతో దాని మరమ్మతులకు ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. మండలంలో, పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల అవసరాలను తీర్చగలిగినందుకు ఆనందంగా ఉందన్నారు.అలాగే పంచాయతీ కేంద్రంలోని సాడిపేట వీధిలో మంచినీటి సమస్య అధికంగా ఉందని జిల్లా పరిషత్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభించి సాడిపేట వీధిలో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. స్థానిక సర్పంచ్ పుష్పలత, ఎంపీపీ అనూష దేవి, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లు అందరి సమన్వయంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు హాజరు వల్లి, వార్డు సభ్యులు బండారు నాయుడు, బుజ్జమ్మ, బండారు సత్యనారాయణ, గోకాడ సత్తిబాబు, జనసేన నాయకుడు దూనబోయిన రమణ, కాలనీ యువత మరియు మహిళలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిట, నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో 3500 మొక్కల పంపిణీ

**చింతపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**




విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరియు విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ఎన్జీవోల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మండలంలోని చౌడేపల్లి పంచాయితీ వాముగడ్డ, చీకటి మామిడి, చిన్న కొత్తూరు గ్రామాల్లో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల్లోని రైతులకు 3,500 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి ఎం డి హార్టికల్చర్ రాధిక మాట్లాడుతూ ఉచితంగా పంపిణీ చేస్తున్న మామిడి చింత బాదం నేరేడు సీతాఫలం సపోటా వేప తదితర మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్ కాలంలో ఈ మొక్కల ద్వారా రైతులకు మంచి ఆదాయం వస్తుందని అన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన మొక్కల క్రింద కాఫీ మొక్కలను కూడా పెంచుకోవచ్చును అన్నారు. ఒకవేళ మొక్కలు చనిపోతే తమకు సమాచారం అందిస్తే మరల మొక్కలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చెట్ల పెంపకం ద్వారా వచ్చిన పూర్తి ఫలసాయాన్ని రైతులే అనుభవించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వంతల సుబ్బారావు, గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, పోర్ట్ ట్రస్ట్ అత్తారింటి సీనియర్ వివో సాంబమూర్తి, ఆర్టికల్ అధికారి భాస్కర్ సుధీ గ్రామస్తులు లక్ష్మయ్య పాపారావు రాజారావు రాజబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో 25 టన్నుల యూరియా సిద్ధం: ఏ.ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



జడ్డంగి రైతు సేవా కేంద్రానికి 25 టన్నుల యూరియా మంగళవారం వచ్చిందని మండల వ్యవసాయాధికారి. చక్రధర్ తెలిపారు. జడ్డంగి, చెరుకుంపాలెం పంచాయితీలకు చెందిన రైతులు సకాలంలో ఎరువులు తీసుకొని వెళ్లి వినియోగించుకోవాలని ఏ.ఓ అన్నారు. రైతు పట్టాదారు పాస్ పుస్తక జిరాక్స్ కాపీలను తీసుకొని వచ్చి, ప్రభుత్వ ధర చెల్లించి తీసుకొని వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ సహాయకులు వి. శ్రీను, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/30/2025 9:59 PM Page 1






# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు



**అనకాపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని టీడీపీ ఎలమంచిలి నియోజక వర్గం ఇన్చార్జి, రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంస్కరణకార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జీఎస్టీ సంస్కరణలు చేసి, పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ది చేకూర్చాలని, ఈ సంస్కరణ వల్ల 99 శాతం మంది ప్రజలకు ఉపయోగం లభిస్తుందని, రానున్న రోజుల్లో ఎన్నో విప్లమాత్మకమైన కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, క్లస్టర్ ఇన్చార్జిలు కాండ్రేగుల శంకర్, ఉలింగల గోవిందా, సబ్బి శ్రీనివాస్, మునగపాక పీఏసీఎస్ అధ్యక్షులు విల్లూరి నర్సింగరావు, డైరెక్టర్ అప్పలరాజు, మండల ఉపాధ్యక్షులు పోలమర శెట్టి వీరప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మోహన్, రేబాక మాలతి, దాడి శివ, ఆడారి జగన్నాథరావు, ఆడారు జనార్ధన్ రావు, మల్ల వరాహ నరసింగ రావు, దొడ్డి రమేష్, నాయుడు, నాగేంద్రరావు, మల్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు లబ్ది చేకూర్చాలని జీఎస్టీలో మార్పులు..

### - సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రగడ..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**




పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జీఎస్టీ లో సంస్కరణ చేసి పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని మధ్యతరగతి కుటుంబాలకు ఈ సంస్కరణ వల్ల మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, ఎలమంచిలి పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, క్లస్టర్ ఇంచార్జిలు బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, దాడి రమేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, గుర్రాల రాము, రాజా మహేష్ పాల్గొన్నారు.

## బంగారమ్మపేటలో ఘనంగా బోనాల జాతర

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గోసల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోనాల జాతర కన్నులపండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీక్షాపరులు, మహిళా భక్తులు తరలివచ్చారు. మహిళలు తమ శిరస్సుపై నైవేద్యాలతో నిండిన అమ్మవారి బోనాలను





శిరస్సుపై ధరించి ఊరేగారు. అమ్మవారి ప్రతీకగా ప్రధాన ఘటాలతో కలిసి బోనాల జాతర జరిగింది.గోసల శ్రీకాంత్, రాజేశ్వరి ప్రధాన ఘటాలను ధరిం చారు. బోనాల జాతర ఆద్యంతం భక్తులను పులకింపజేసింది. భవానీ దీక్షా పరులు చెప్పిన శరణు ఘోష, నృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి. బంగారమ్మపేట దుర్గఅమ్మవారి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు.

## హాకీ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రాంగణాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు ఎమ్.వి రమణారావు, (ద్రోణాచార్య అవార్డు గ్రహీత), పేరం రవీంద్రనాథ్, కొవ్వాసు జగదీశ్వరి బృందం సోమవారం సందర్శించారు. ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ద్వారా క్రీడా ప్రాంగణాలు సందర్శించి క్రీడాకారుల అభివృద్ధి కొరకు పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి క్రీడాకారులకు మరింతగా క్రీడా ప్రాంగణాల్లో అభివృద్ధి చేసి వారి శిక్షణకు అనుగుణంగా చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఇప్పటికే క్రీడాకారుల అభివృద్ధి కొరకు రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు ఇస్తూ క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా అవ్వడానికి సహాయ సహకారాలు అందించే దిశగా కార్యాచరణ రూపొంది స్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతం నక్కపల్లి లో హాకీ క్రీడాకారులు అద్భుతమైన శిక్షణ పొందుతున్నారని ఇందుకు కోచ్‌లను అభినందిస్తున్నామన్నారు. అనంతరం బి.ఎస్ హాకీ క్లబ్ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, మాజీ సీనియర్ క్రీడాకారులు రామచంద్రరావు, కోచ్ రాంబాబు, నానాజీ, శ్రీను, రంజిత్ తదితరులు పర్యటనకు వచ్చిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బోయపాడులో సామూహిక కుంకుమ పూజలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని బోయపాడు గ్రామంలోని దుర్గాదేవి మందిరం వద్ద దుర్గా ష్టమి పర్వదినం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. బోయపాడు దుర్గా భవానీదీక్షా పరుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అనేకమంది మహిళలు అమ్మవారి మందిరానికి వచ్చి అమ్మ వారికి కుంకుమా ర్చన చేశారు. ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు మహిళలతో కుంకుమ పూజలు చేయించారు. అందరూ ఒకేసారి సామూహికంగా అమ్మవారికి హారతులిచ్చారు.గురుభవానీ అప్పలరాజును ఘనంగా సత్కరించారు.ఆధ్యాత్మికంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, దీక్షల వెనుకఉన్న పరమార్థాన్ని తెలుసుకుని,మూఢనమ్మకాలను వీడాలని గురుభవానీ రాంబాబు సూచించారు.



## రాష్ట్ర హోంమంత్రి అనితకు పుట్టపర్తికి ఆహ్వానం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నవంబర్ 23న అనంతపురం జిల్లా పుట్టపర్తిలో జరిగే సత్య సాయిబాబా 100 పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొనేందుకు రావాలని కోరుతూ అనకాపల్లి జిల్లా ప్రతినిధులు అప్పల నాయుడు, కృష్ణంరాజు లు సత్య సాయి నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు. నక్కపల్లి భజన మండలి నిర్వాహకులు కక్కిరాల సురేష్, కొత్త భగవాన్, నున్న విశ్వేశ్వరరావు లతోపాటు కొప్పిశెట్టి వెంకటేష్ ,అయినంపూడి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## స్పెషల్ డ్రైవ్ తో పలు కేసులు నమోదు

**అనకాపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్‌లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పలు కేసులు నమోదు చేసినట్లు అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట నారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తన టీముతో స్టేట్ నేషనల్ హైవేల పై, రాంగ్ సైడ్ ఎంట్రీ, రాంగ్ సైడ్/నో పార్కింగ్ లో పార్కింగ్, రైడర్ మరియు పిలియన్ రైడర్ హెల్మెట్లు ధరించకున్న ప్రయాణించడం, మద్యం త్రాగి వాహ్నాన నడపడం, సెల్ ఫోన్ వినియోగిస్తూ వాహ్నాన నడపడం మొదలగు వాటిపై స్పెషల్ డ్రైవ్ చేసి వాళ్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి పట్టణంలో ఇరుకైన రోడ్ల పక్కన, నో పార్కింగ్ ఏరియాలో పార్కు చేసే వాహనాలపై జరిమానా విధించడం జరిగిందని, నేషనల్ మరియు స్టేట్ హైవేల పై వెళ్తున్న వాహన దారులను ఆపి, వాళ్లకు ఫేస్ వాష్ లు చేయించి పంపించడం జరుగిందని అన్నారు. ఈనెల 29 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకూ రోడ్ సేఫ్టీ పై స్పెషల్ డ్రైవ్ లు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

## వెలగ ఈశ్వరరావుకు తప్పిన ప్రమాదం..

### - వైకాపా నేతలు పరామర్శ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావుకు తృటిలో ప్రమాదం తప్పింది.! బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనేం దుకు ఇంటి వద్ద నుండి బయలుదేరే సమయంలో హఠాత్తుగా బండి మీద ఉన్న ఈశ్వర రావు పైకి పాము తొండ ను వెంబడించే ప్రయత్నంలో దూసుకొచ్చి కాళ్ళకు చుట్టేసింది. ఆ చుట్టేసే ప్రయత్నంలో ఈశ్వరరావు కాలుకు కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్రమత్తమైన వైద్యులు చికిత్స అందించారు. ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ, కాగిత బాబ్జి, బీసీ నాయకుడు గొర్ల గోవిందు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, తదితరులు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.

## శ్రీ దుర్గా దేవిగా భక్తులు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**అగనంపూడి ప్రభాతవార్త**

అగనంపూడి జంక్షన్ లో వున్న శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శ్రీ బొర్రమాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి, దీనిలో భాగంగా ఎనిమిదవ రోజున అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈరోజు అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించడం జరిగింది

## రైతులకు అండగా ఉంటాం: చైర్మన్ దార్ల కృష్ణ


**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలంలోని గుడిచర్ల పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులందరికీ అండగా ఉంటా మని చైర్మన్ దార్ల కృష్ణ అన్నారు. మంగళ వారం కార్యదర్శి కురం దాను సూర్యనారాయణ ఆధ్వర్యంలో వ్యవసాయ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.టి.ఆర్ రుణాలు ఐదు లక్షలు ఇవ్వడమే కాకుండా 20 సెట్లు భూమికి 50,000 రుణాన్ని మంజూరు చేశారు. ఇదేకాకుండా బంగారం మీద రుణాలు కూడా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నానేపల్లి రాఘవులు ,మాణిక్యం, డైరెక్టర్లు ప్రగడ అప్పారావు, చిట్టూరి గోవిందరావు తదితరులు ఉన్నారు.

## విజయదుర్గ, భగీరథి అమ్మవారి నవరాత్రి మహోత్సవం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్యుతాపురం మండలం హరిపాలెం, అందలపల్లి గ్రామాలలో వెలిసి ఉన్న విజయదుర్గ భగీరథి అమ్మవారి నవరాత్రి మహోత్సవ ఉత్సవాలలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పీలా తులసిరాం, కాండ్రేగుల అప్పారావు కాండ్రేగుల సూర్యనారాయణ, కాండ్రేగుల జోగినాయుడు, కాండ్రేగుల వెంకటరమణ, పోలమరిశెట్టి భాగ్య నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 17వ రోజుకు చేరిన దీక్షలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న నిరసన దీక్షలు మంగళవారం నాటికి 17 రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి తదితరులు మాట్లాడుతూ మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటదని, ఈ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని, ఈ ప్రాంతానికి జగన్ మోహన్ రెడ్డి తీసుకొస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలని చేస్తున్న ప్రయత్నాలుగ్రహిస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బల్బ్రిక్స్ పార్క్ రద్దయి ఎంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోర్ల బాబురావు, గోవిందు, సూరకాసుల గోవిందు, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,దని శెట్టి బాబురావు ,దగ్గుపల్లి సాయి, బచ్చల రాజు తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి అలంకరణ

**ఎలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం 9వ రోజు అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకములు నిర్వహించి అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ వాసవి కూచిపూడి నృత్య అకాడమీ అద్దేపల్లి శ్రీవల్లి శిష్యులతో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ పట్టణములోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గా దేవిగా దర్శనం ఇచ్చిన చోడవరం కనకదుర్గ అమ్మవారు

**చోడవరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



చోడవరం పాత బస్టాండ్ లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామం నిమ్మకాయలు పూజ, పంచామృత అభిషేకాలు, దుర్గాదేవి హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో కుంకుమ పూజలు లలిత పారాయణం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో అనేకమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

## ఘనంగా భవాని దీక్ష కార్యక్రమాలు

### గంప సూలలతో అగ్నిగుండ ప్రవేశం



**చోడవరం, ప్రభాతవార్త**

చోడవరం మండలంలో విజయదశమి సందర్భంగా భవాని దీక్ష కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయి. దానిలో భాగంగా భోగాపురంలో మంగళవారం రాత్రి భవాని భక్తులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి గంప సూలాలతో అగ్నిగుండంలో ప్రవేశించి భక్తిశ్రద్ధలతో గుండం తొక్కారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేయండి

**చోడవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**




చోడవరం మండలం లక్ష్మీపురం సహకార సంఘ మహాజన సభ మంగళవారం దామనపల్లి లో కార్యాలయంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షులు సంగమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోసంఘం సభ్యులు లక్ష్మీపురం మాజీ సర్పంచ్ సత్య రావు మాట్లాడుతూ సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని, పాత బాకీలు వసూలు చేయాలని సూచించారు. అలాగే మాజీ వైస్ ఎంపీపీ నాని కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అన్ని వ్యాపారాలు చేయడం వలన లాభాల బాటలో పయనిస్తుంది, దీనిపైన రైతు సోదరులకు డివిడెంట్ కూడా పంచడం అవుతుందన్నారు. ఈ సంవత్సరము 6.75 లక్షలు రూపాయలు లాభాలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పి సత్యనారాయణ, ఎన్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు కాలినడక వెళ్లి వచ్చిన భవానీలకు సత్కారం..

**కశింకోట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

తాళ్లపాలెం నుండి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి గుడికి కాలినడకన వెళ్ళి దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన భవానీలు ప్రగడ నాగేశ్వరరావు, లక్కు శ్రీనివాసరావులను మంగళవారం మండల కో ఆప్షన్ సభ్యులు అద్దంకి సతీష్ తాళ్లపాలెం రామాలయం ఆవరణలో దుర్గాదేవి మండపంలో సత్కరించి జ్ఞాపిక అందచేసారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలపైనా కనక దుర్గమ్మ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామాలయం ఆవరణలో దుర్గాదేవి అమ్మవారి పీఠం భవానీలు పాల్గొన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## డిజిటల్ బుక్ యాప్ తోనే కూటమి పాలనకు స్వస్తి పలకాలి.. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



చీపురుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలకు నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్న కూటమి పాలనకు డిజిటల్ బుక్ యాప్ ద్వారా భవిష్యత్తులో సమాధానాలు ఇవ్వాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. మంగళవారం చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ యాప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయిస్తూ సొంత డబ్బా కొట్టుకుంటున్నారని ఆయన అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి న్యాయ కత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్ఆర్‌సీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైయస్ఆర్‌సీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని కష్టపడి పనిచేసే కార్య కర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయమన్నారు. ఎక్కడున్నా వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేయవచ్చన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తుందన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, చీపురుపల్లి గరివిడి, గొర్ల,మేరక ముడదాం మండలాల ముఖ్యనాయకులు ఎంపీపీలు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ అవతారంలో దుర్గాదేవి



శృంగవరపుకోట,సెప్టెంబర్30,ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదో రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు మంగళవారం దర్శన మిచ్చారు. ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని మహా దుర్గాదేవి అవతారంగా ఘనంగా అలంకరించారు. మండల నలుమూలల నుండి అత్యధిక సంఖ్య లో భక్తులు తరలివచ్చారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని భవానీ నగర్‌లో భవానీ మాత, తాటిపూడి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయాలు వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.భవానీ మాత ఆలయం వద్ద సోమవారం రాత్రి అగ్ని గుండం తొక్కే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు 300మంది భవానీమాత మాలాదరణలు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య పీఠంలో శ్రీచక్రార్చన



పార్వతీపురం, సెప్టెంబర్30, ప్రభాతవార్త:

అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి అధ్వర్యం శ్రీ సూర్య పీఠంలో వేంచేసియున్న అంబికా దేవికి ప్రీతికరంగా నవదుర్గార్చన, శ్రీచక్ర అభిషేకం, దుర్గాసూక్త, కాళీసూక్త, సరస్వతీ సూక్త, లక్ష్మీసూక్త పారాయణలు జరిగాయి. అనంతరం అష్ట మాతృక, అష్ట భైరవ, శ్రీసూక్త, దుర్గాసూక్త 64 యోగినీ దేవత మంత్ర హవనాలు చేసారు. అనంతరం కపిలధేను పూజ, శమీ వృక్ష (జమ్మి చెట్టు) పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో వేమకోటివివేకానందశర్మ, టి.ఆర్.కే.శర్మ తదితరుల పాల్గొన్నారు.

## గ్రామ సభ ఏర్పాటు చేయడం నేరమా..

### ప్రధమ పౌరుడునే అరెస్ట్ చేస్తారా.. ఇది రాజ్యాంగానికి విరుద్ధం.. పోలీసులు తీరుపై ఎమ్మెల్సీ మండిపాటు



శృంగవరపుకోట,సెప్టెంబర్30,ప్రభాతవార్త

గ్రామ సభ ఏర్పాటు చేయడం నేరమా గ్రామ ప్రధమ పౌరుడునే అరెస్ట్ చేస్తారా ఇది రాజ్యాంగ విరుద్ధం పోలీసులు తీరుపై ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు మండి పడ్డారు. మంగళవారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాల యంలో ఎమ్మెల్సీ రఘురాజు విలేకరులతో మాట్లాడుతూ ఏప్రాంతంలోనైనా ఏదైనా పరి శ్రమ ఏర్పాటు చేసే ముందు ఆప్రాంతంలో ముందుగా గ్రామ సభను నిర్వ హించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. గ్రామస్తుల అనుమతులు తీసుకోవాలి.ఇదే విషయంలో ఎంఎస్ఎం ఈ పార్కు ఏర్పాటుపై అలాగే పలు గ్రామ సమస్యలపై చర్చించేందుకు గ్రామస్తుల అభ్యర్థన మేరకు మండలం లోని పెదఖండేపల్లి గ్రామ సర్పంచ్ యాళ్ళ రమణ గ్రామ సభను ఏర్పాటు చేస్తే సభ నిర్వాహణకు అనుమ తులు లేవని ఆయనను అరెస్ట్ చేయడం పోలీసు స్టేషన్‌లో నిర్భంధించడం ఎంతవరకు సమంజసమన్నారు. అరెస్టు విషయంలో తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ప్రభుత్వం జిందాల్ యాజమాన్యానికి కొమ్ము కాయడం సరికాదన్నారు.మేము ఎంఎస్ఎంఈ పార్కులకు వ్యతిరేకం కాదని ముందు జిందాల్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.గల్లీ నుంచి డిల్లీ వరకు గత వంద రోజులుగా నిరసనల కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వం గానీ జిందాల్ యాజమాన్యం గానీ స్పందించకపోవడం అన్యాయమన్నారు.రాజ్యాంగ భద్దంగా గ్రామ సభల ఏర్పాటుకు ముందుకు వెళతామని ఎమ్మెల్సీ రఘురాజు స్పష్టం చేశారు.

## సర్పంచ్ అరెస్టును ఖండిస్తున్నాం : సర్పంచ్,ఎంపీటీసీలు



శృంగవరపుకోట,సెప్టెంబర్30, ప్రభాతవార్త

మండలంలోని పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణను పోలీసులు అరెస్ట్ చేసి నిర్భంధించడపై పలువురు సర్పంచ్, ఎంపీటీసీలు ఖండించారు. మంగళవారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచ్,ఎంపీటీసీలు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ప్రధమ పౌరుడుగా గ్రామ సభను ఏర్పాటు చేసే హక్కు సర్పంచ్ కు ఉందని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ సభ ఏర్పాటు చేస్తే అలాంటి వ్యక్తిని ఏఅధికారంతో అరెస్ట్ చేస్తారని మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్ధంగా సర్పంచ్‌ను అరెస్ట్ చేయడం నేరమన్నారు. ఈవిషయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలని సర్పంచ్‌కు న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా సీఐపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్,ఎంపీటీసీలు డిమాండ్ చేశారు.

## స్వదేశాగమన వేణుగోపాల్ నాయుడు దంపతులకు ఘనస్వాగతం

బొబ్బిలి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రెండు నెలల పాటు విదేశాలలో పర్యటన చేసి స్వదేశానికి విచ్చేసిన ఎస్ వేణుగోపాల్ నాయుడు జిల్లా వైసీపీ కార్యదర్శి. క్లాస్ వన్ కాంట్రాక్ట్. ఎస్ లక్ష్మి బొబ్బిలి మండల పరిషత్ అధ్యక్షురాలు అమెరికా కెనడా దేశాలలో రెండు నెలలపాటు సంచరించారు. నేడు బొబ్బిలికి విచ్చేయ సందర్భంగా ఘన స్వాగతం అభిమానులు కార్యకర్తలు తెలియజేశారు. బొబ్బిలి వైయస్సార్సీపీ కార్యాలయము రాంబద్రపురం వైయస్సార్సీపీ కార్యాలయం లో ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. వైసిపి కార్యాలు బొబ్బిలిలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్. మాజీ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్ నాయుడు తమ్మిరెడ్డి దామోదర్ తో పాటు నాలుగు మండలాలకు చెందిన జిల్లా స్థాయిలో ఉన్న కార్యకర్తలు ఘనంగా స్వాగతించి దంపతులు పుష్పగుచ్చాలతో సాదరంగా స్వాగతించారు.

## యువకుడు ఆత్మహత్య..



శృంగవరపుకోట,సెప్టెంబర్30,ప్రభాతవార్త

చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని మనస్తాపం చెంది ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన గోకాడ ప్రదీప్ అనే యువకుడు హైదరాబాద్ లోని ఒక ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.సెప్టెంబర్ 28న తన సొంత గ్రామం కొత్తూరుకు చేరుకున్నాడు.అయితే ప్రదీప్ బాగా చదువుకున్నాడని సరైన ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో తన ఇంట్లో మేడపై ఉన్న గదిలో సెప్టెంబర్ 29న చున్నితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని వచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వి.ఎన్.మూర్తి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు రిలీఫ్ : మంత్రి

సాలూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న పేదప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ధైర్యాన్ని భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర మహిళ శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి.సంధ్యారాణి స్పష్టం చేశారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 10 లక్షల 55 వేల 105 విలువైన 10 చెక్కులను నియోజవర్గంలో ఉన్న పేద లబ్ధిదారులకు మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకుంటున్న సీఎం సహాయనిధి వారికి అందజేసి నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.కష్ట కాలంలో ఆదుకుంటున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అలాగే మంత్రి సంధ్యారాణికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ,చంద్ర ఇంకా పట్టణ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు...!.

విజయనగరం, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త ప్రతినిధి)



విజయనగరం నియోజకవర్గంలోని దుప్పాడ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కరుమజ్జి వెంకటరమణ, బోర గణేష్, పాంగ్రంకి అప్పలనాయుడు, నడుపూరు త్రినాధ్ తో పాటు 30 కుటుంబాలు మంగళవారం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## కారు ఢీ కొని మహిళ మృతి

రామభద్రపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల బుసయవలస జాతీయ రహదారి పై కారు ఢీ కొని మహిళ మృతి చెందినట్లు ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు చెప్పారు రామభద్రపురం పోలీస్ వారి కథనం ప్రకారం మృతి చెందిన మహిళ పేరు రాజమహేంద్ర అప్పలమ్మ వైఫ్ అఫ్ అప్పన్న లేట్ (60) రజిక కులం, కొం డకేంగువ గ్రామం మృతురాలి కుమార్తె మెంటాడలో ఉన్న కారణమున ఆమె చూసి వెళ్లి వస్తుండగా ఆరి కాతోట గ్రామం నుండి 29న మధ్యాహ్నం 12:30 బుసయవలస వద్ద ఏపి39ఎస్పీ7042 కారు ఎదురు గారు ఢీ కొట్టగ కిందపడిపోయి తలకు, చేతికిబలమైన గాయం అవ్వడం వలన ఈమె ను వెంటనే రామభద్రపురం ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కు చేర్చగా ఈదినము తెల్లవారి జామున 4:30 గంటలకు చనిపో యినట్లు ఎస్ఐ వి ప్రసాద్ రావు చెప్పారు రాజమహేంద్ర ఈశ్వర్ రావు మనవడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు మృతురాలిని పోస్టుమోర్టెమ్ నిమిత్తం బాడంగి తరలించిరి కారు డ్రైవర్ సున్నపు వరద రాజుప్రసాద్ దురుసుగా, నిర్లక్ష్యంగా కారు నడపడం వలన ఈమె చనిపోయిందని చెప్పారు.

## రక్తదాతలే ఆపద్బాంధవులు

### కర్షిక మహర్షి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వి మోహన్



పార్వతీపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మీరు చేసే రక్తదానం అత్యవసర సమయంలో ఒక ప్రాణాన్ని కాపాడుతుందని కర్షక మహర్షి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వి మోహన్ అన్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా హాస్పిటల్ ఆవరణంలో డా.జి.ప్రభాకర్ రావు పర్యవేక్షణలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పట్టణ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ తన పుట్టినరోజు ఇలా నలుగురికి ఉపయోగపడేలా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నాన్న, అమ్మ డాక్టర్స్ గా ఎంతో మందికి వైద్య సేవలను అందించడం తృప్తినిస్తుంది అన్న ప్రతిసారి తాను కూడా ఈ రంగంలో ప్రజలకు ఏదో చేయాలని అనిపిస్తూ ఉండేదని ఆ కోరిక ఈ విధంగా తీరగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. నాన్నగారు మా కుటుంబం సభ్యుల ఆశీస్సులతో హాస్పిటల్ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్క యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి రక్తం బొట్టు ఎంత విలువైనదని మీరు చేసే రక్తదానం దేశంలో ఎక్కడో చోట ఒక ప్రాణాన్ని నిలబడుతుందని అన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, హాస్పిటల్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## శ్రీ దుర్గమ్మ దర్శనం ప్రత్యేకపూజలు : మంత్రి సంధ్యారాణి



సాలూరు సెప్టెంబర్. 30 ప్రభాతవార్త

ఎంతో వైభవంగా మొదలైన దుర్గాదేవి శరన్నవరాత్రులలో భాగంగా పట్టణంలో ఉన్న కార్ స్టాండ్ వద్ద శ్రీ దుర్గమ్మ ప్రతిమను నెలకొల్పారు. మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని మంత్రి సంధ్యారాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆ చల్లనితల్లి దుర్గమ్మను కోరుకున్నారు.అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు మంత్రి సంధ్యారాణి తెలియజేశారు.టీడీపీ జనసేన నాయకులు అశోక్, శివకృష్ణ ఇంకా కార్ స్టాండ్ యూనియన్ నాయకులు,సభ్యులు,భవాణి మాల భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందిలు లేకుండా చూడండి :డిఎస్పి రాంబాబు



కురుపాం, సెప్టెంబర్ 30ప్రభాతవార్త

అక్టోబర్ 2వ తేదీన జరగనున్న విజయదశమి సందర్భంగా మాలతమ్మ గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్ఐ నారా యణరావు, పోలీస్ సిబ్బందికి తగుసూచనలు పాలకొండ డిఎస్పి రాంబాబు ఆదేశించారు. బుధవారం నెరడివలసలో ప్రతి సంవత్స రం మాలతమ్మ గుడిలో మొక్కులు తీర్చుకొడానికి రెండు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. అనంతరం మాలతమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట సిఐ హరి, ఎస్ఐ నారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ అనిత సంధ్యారాణి



దత్తిరాజేరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పలువురు మంత్రులు మంగళవారం పరిశీలించారు దత్తి గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం పర్యటించిన నేపథ్యంలో అధికారులు నిర్వహిస్తున్న ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి వంగల పూడి అనిత రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి ఎస్ పిఏ ఆర్ దామోదర్ జెసి ఎస్సేతు మాధవన్ కలిసి సీఎం పాల్గొని వేదికలను పరి శీలించారు. అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఎంపీ కలిసి తప్పులేదు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీని అయిన డిసిసిబి చైర్మన్ క్రిమినల్ నాగార్జున మార్కెట్ చైర్మన్ పద్ధతి బంగార్రాజు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కోటమి నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేయడానికి సీఎం ప్రతినెల ఏదో ఒక జిల్లాకు వెళుతూ అక్కడ ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసు కుంటున్నారని చెప్పారు. తద్వారా పాలనపరంగా పలు విధాలు నిర్ణయాలను తీసుకునేందుకు ఈ పర్యటన దానం చేస్తున్నాయని సీఎం హోదాలో తన నియోజకవర్గానికి వస్తున్నందున మారుమూల గ్రామమైన దత్తిని తమ పర్యటనకు ఏర్పాటు చేసుకున్నందుకు సీఎం ముఖ్య మంత్రి కొండపల్లి కృతజ్ఞతలు తెలిపారు. దత్తి గ్రామంలో అన్ని వేదికలను స్వయంగా పరిశీలించారు. ముఖ్య మంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ దామోదర్ జాయింట్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు ఎవరికి అప్పగించిన విధులను వారు పకడ్బందీగా నిర్వహించి పరస్పర సమన్వయంతో ఏర్పాటులను పూర్తి చేయడం ద్వారా సీఎం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఎల్ కోటలో వైభవంగా దుర్గాష్టమి లక్ష కుంకుమార్చన పూజలు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

లక్క వరపు కోట మండల కేంద్రం లోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం 9వ రోజు దుర్గాష్టమి సందర్బంగా అమ్మ వారు కనక దుర్గ అవతారంలో పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో స్వయం వర కళా పార్వతి హెూమం నిర్వహించడం జరిగింది అలాగే సాయంత్రం వెంకటేశ్వర దివ్యోత్సవము లక్ష కుంకుమ అర్చన దీపారాధన కార్యక్రమంను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది

## సెంచూరియన్‌లో ఘనంగా చండీ యాగం

నెల్లిమర్ల సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



శరన్నవరాత్రులను పురస్కరించుకొని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మంగళవారం మహా చండీయాగం నిర్వహించారు. ఈ చండీ యాగం రుత్వికుల వేద మంత్రాల మధ్య అట్టహాసంగా ఆరంభమైంది. చండీయాగం లో భాగంగా శప్తసతి పారాయణాలు నిత్య హెూమాలతో నవదుర్గ పూజలు జరిపారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు, ఆయన సతీమణి పద్మ ఈ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు దంపతులు, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆసిఫ్, బ్రెడ్స్ ఎన్జీవో సిఇఒ కృష్ణంరాజు, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరికాతోట గ్రామంలో అన్నసమారాధన: ఎమ్మెల్యే బేబీ నాయన



రామభద్రపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

అరికాతోట గ్రామంలో దుర్గ దేవి పూజ సందర్భంగా భారీగా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమం నకు బొబ్బిలి శాసన సభ్యులు ఎమ్మెల్యే బేబీ నాయన అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం నకు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ కూడా హాజరు అయ్యారు. బేబీ నాయన మాట్లాడుతూ దేవి పూజలు అన్నా సంతర్పణ ఘనంగా జరిగినందుకు వందలాది ప్రజలకు పూజలు చేయుటకు అన్నా సంతర్పణలో పాలుపంచుకున్నానందుకు గ్రామ పెద్దలను, ప్రజలను అభినందించారు గ్రామం పెద్దలైన టిడిపి నాయకులు నల్ల కూర్మారావు, పళ్ళ చందర్ రావు, సంగి రెడ్డి ప్రసాద్, గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కొండ పేటలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



నెల్లిమర్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని కొండపేటలో జరుగుతున్న దసరా, దుర్గా దేవి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కుం కుమ పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడవ వార్డు కౌన్సిలర్, బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ సతీమణి మైపాడ మహేశ్వరి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మహిళలు హాజరై కుంకుమ పూజ నిర్వహించారు. మహేశ్వరి మాట్లాడుతూ దుర్గాదేవి చల్లని ఆశీస్సుల తో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆనందంగా గడపాలని అన్నారు.

## శుభాకాంక్షలు....!.

విజయనగరం, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త ప్రతినిధి)



ఇటీవల డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన విజయనగరం నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయులను మంగళవారం విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు క్యాంపు కార్యాలయం లో కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఉచిత వైద్య శిబిరాలు రోగులకు ఉపయుక్తం



గరివిడి సెప్టెంబర్,30 ప్రభాతవార్త

రోగులకు ఉచిత వైద్య శిబిరాలు ఉపయుక్తంగా నిలుస్తాయని, ఉచిత వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగ పరచుకోవాలని ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యాధికారులు డాక్టర్ హారిక,డాక్టర్ శ్రీధర్, డా.పాల్లు అన్నారు. స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ ఈఎస్ఐ డిస్పెన్సరీ, విశాఖపట్నం మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్యులు హారిక,శ్రీధర్, పాల్‌లు మాట్లాడుతూ ప్రధాని మంత్రి ప్రవేశ పెట్టిన స్వస్థ నారి స్వశక్త పరివార్ కార్యక్రమం పేదలకు వరం లా నిలుస్తుందని అన్నారు. శిబిరంలో 70 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వ హించారు. కాగా కార్యక్రమ నిర్వహణకు ఈఎస్ఐ డైరెక్టర్ వి.అంజనేయులు, జాయింట్ డైరెక్టర్ బి.చంద్ర శేఖర్ జి.జగదీష్ గాంధీలు సూచించారు. కాగా మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ మురళి శిబిరానికి సహకారాన్ని అందివ్వగా కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ బులుసు రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

మక్కువ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సువర్ణముఖి నదిపై ఉన్న వంతెన మరమ్మత్తులు నోచుకోక గుంతలతో నిండి ఉంది. ఈ రహదారి పొరుగు రాష్ట్రమైన ఒడిస్సాకు వెళ్లాలంటే ఈ వంతెనగుండానే ప్రయాణం సాగించాలి. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు అధికంగా ప్రవహించి వంతెనకు అనుకుని పెద్ద గొయ్యి ఏర్పడింది. అయితే ఈ గొయ్యి గుండా అధికంగా నీరు నదిలోకి ప్రవహించడంతో రోజురోజు కు వంతెనను అనుసరించి గొయ్యి పెద్దదవుతుంది. అయితే ఇటు గుండా ప్రయాణించే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనను అనుసరించి ఉన్న గొయ్యి పెద్దది కాకుండా పూడ్చి వంతెనను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

## దుర్గాదేవిగా పోలమాంబ



మక్కువ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

శంబర గ్రామంలో ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం 9వ రోజు దుర్గాదేవి అవతారంలో పోలమాంబ దర్శనమిచ్చారు. చదురు గుడి లో పోలమాంబ అమ్మవారి ధృవమూర్తి (మూలవిరాట్)కి ఉదయం 10గం.కు పసుపు,కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, పాలుపెరుగు, నెయ్యి, తేనె, చక్కెర, వివిధ రకాల ఫలజాతులు, ఫల రసాలతో, పంచామృతాభిషేకములు అత్యం త వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అత్యధికంగా విచ్చేసి శ్రీ పోలమాంబ అమ్మవారి పంచామృ తాభిషేకంలో పాల్గొన్నారు. అభిషేకమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా క్యూ లైన్లు,మంచినీటి ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. అభిషేకం అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదములు ఏర్పాటు చేయడం జరిగింది. పై కార్యక్రమంలను విజయనగరంకు చెందిన కప్పగంతుల శ్రీనివాస శర్మచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## నేడే సిఎం చంద్రబాబు జిల్లా పర్యటన..దత్తి గ్రామంలో ఏర్పాట్లు పూర్తి

విజయనగరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. సిఎం పర్య టన కోసం దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయన ఉదయం 11గంటల సమయంలో దత్తిలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. నేరుగా ప్రజావేదిక వద్దకు వెళ్లి ప్రసంగిస్తారు. లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని ప్రారంభిస్తారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారు. అనంతరం 2.30 గంటలు నుంచి పార్టీ నాయ కులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, 4 గంటల సమయంలో తిరుగు ప్రయాణం అవుతారు.

## జిల్లాలో 2,75,681 మందికి పింఛన్లు

జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం ద్వారా అక్టోబరు 1న 2,75,681 మందికి సుమారు 116.95 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నారు. పింఛన్ల పంపిణీని దత్తి గ్రామ సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం ప్రారంభిస్తారు. దీనిలో గజపతినగరం నియోజకవర్గంలో మొత్తం 39,641 మందికి రూ.16.62 కోట్లు కాగా, దత్తిరాజేరు మండలంలో 8,430 మందికి రూ.361.34 లక్షలు రూపాయలను పింఛన్‌గా పంపిణీ చేయనున్నారు. ఈ పింఛన్లలో కేవలం దత్తి గ్రామంలోనే 706 మందికి రూ.29.34 లక్షలను పంపిణీ చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 63,50,764 మందికి రూ.2,745.05 కోట్ల రూపాయలను ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను అందచేస్తారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ కడగల ఆనంద్ (ఋణగ్రహీత), తండ్రి: లేటు కడగల సత్యం, డి.నెం. 8-32-68, గాంధీ నగర్, వి.టి అగ్రహారం, విజయనగరం-535005. ఆస్తి చిరునామా: కడగల ఆనంద్, తండ్రి: లేటు కడగల సత్యం, ఫ్లాట్ నెం. ఎఫ్-4, మొదటి అంతస్తు, A-బ్లాక్, స్వాతి ఆర్కేడ్, శ్రీ లక్ష్మి మేఘా టౌన్‌షిప్, పాత బొబ్బిలి, రాయదప్పరంగరాయపురం, దిబ్బగుడ్డివలస గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం-535573.
2. శ్రీ కోడి బాబుజీ (హామీదారు), తండ్రి: కోడి రామునాయుడు, పెద్దవీధి, లింగాలవలస, విజయనగరం-535578. ప్రస్తుత చిరునామా: కోడి బాబుజీ, తండ్రి: కోడి రామునాయుడు, ఫ్లాట్ నెం.302, కోసల అపార్ట్‌మెంట్, కంటోన్మెంట్, విజయనగరం-535003.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఫూల్‌భాగ్ బ్రాంచ్ తరుపున విజయనగరం ప్రాంతీయ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీ కడగల ఆనంద్ (ఋణగ్రహీత) & శ్రీ కోడి బాబుజీ (హామీదారు) ఋణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.13,51,128.79/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఒక్క వేల నూట ఇరవై ఎనిమిది రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 04.04.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.11.06.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.15.06.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.25.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.16,89,080.94/- (అక్షరాల పదహారు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనభై రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-ఎ: విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, దిబ్బగుడ్డివలస గ్రామపంచాయతీ, రాయదప్ప రంగరాయపురం, పాత బొబ్బిలి గ్రామం, హెచ్/ఒ. బొబ్బిలి, సర్వే నెం.145/4 భాగం, ప్లాట్ నెం. 5,6,7,8 నందు 2070.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో "శ్రీ లక్ష్మీ సాయి మేఘ టౌన్షిప్" అందులో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 35 చ॥గ॥ల (29.26 చ॥మీ॥) శ్రీ కడగల ఆనంద్ పేరుసగలదు. కొలతలు: తూర్పు నుండి పడమర: 121 అ॥ (36.905 మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 154 అ॥ (46.970 మీ.). విస్తీర్ణం: 2074.44 చ॥గ॥ (1731.09 చ॥మీ॥). హద్దులు: తూర్పు: టిఎవిఎస్ఎస్ఆర్‌బి వర్మ స్థలం, దక్షిణం: ప్లాట్ నెంలు. 2,3,4 ఖాళీ స్థలాలు, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 9,10,11,12,13,14,15 ఖాళీ స్థలాలు.

షెడ్యూల్-బి: ఎ-షెడ్యూల్ స్థలంలో నిర్మించిన "స్వాతి ఆర్కేడ్" ఎ-బ్లాక్ ఆర్.సి.సి స్లాబ్ బిల్డింగ్ మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎఫ్-4. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-4కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఎఫ్-5, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం.ఎఫ్-3, ఉత్తరం: ఉమ్మడి వరండా.

తేది: 25.09.2025, ప్రదేశం: విజయనగరం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## వీనుల విందుగా..



నవరాత్రుల్లో అందర్నీ ఆకట్టుకునే నృత్యం.. కోలాటం, బతుకమ్మ దుర్గమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవాళ్లకి కన్నులపండగే. ఇక ఆడేవాళ్లకొచ్చే జోష్ని మాటల్లో చెప్పలేం. సాయంత్రం ఆరుగంటలకి మొదలైన ఆట.. ఓ పట్టాన ఆపాలనిపించదు. అందుకే ఒకప్పటితో పోలిస్తే.. కోలాటానికి ఆదరణ పెరిగిందనే చెప్పాలి. విజయనగర రాజుల కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చిన ఈ ఆట.. పూర్వం జానపదుల్లోనే ఎక్కువ కనిపించేది కానీ ఇప్పుడిది అందరి నృత్యం కోల అంటే కర్రపుల్ల, ఆట అంటే నృత్యం అని అర్థం. పల్లె, పట్టణం, చిన్నాపెద్దా భేదం లేకుండా పండుగల వేళ.. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో మహిళలంతా ఒకచోట చేరి సాయంత్రాలు ఒకే రంగు దుస్తులేసుకుని మరీ కోలాటమాడుతున్నారు. పైగా ఈ మధ్య అన్ని రకాల పాటల్నీ కోలాటంలో చేరుస్తున్నాం. కానీ, కోలు కోలన్న చెలియ మేలుకోలన్న.. ఆకువక్క గన్నేరు చెక్క.. అందరాల అడగనేరదు మా పెళ్లికూతురు 'కొందరాల కసరనేరదు' మా పెళ్లి కూతురు.. ఇలా కోలాటానికి ప్రత్యేకమైన పాటలూ ఉన్నాయి. చేతుల్ని పైకీ కిందకీ కదుపుతూ ఒకరి కర్రల్ని ఒకరు కొడుతూ ఒకే తీరులో అడుగులేయడం శరీరానికి మంచి వ్యాయామం, గుండెకి ఆరోగ్యం. ఇది కండరాల బలాన్ని పెంచి ఒత్తిడి, ఆందోళనల్ని తగ్గిస్తుంది. పిల్లలకి దీనివల్ల ఏకాగ్రత, మోటార్‌స్కిల్స్, సమన్వయం వంటివి పెరుగుతాయి. ఒకరి చేతి కర్రల్ని ఒకరు కొడుతూ ఒకే తీరులో అడుగులేయడం శరీరానికి మంచి వ్యాయామం, గుండెకి ఆరోగ్యమయం. ఇది కండరాల బలాన్ని పెంచి, ఒత్తిడి, ఆందోళనల్ని తగ్గిస్తుంది. పిల్లలకి దీనివల్ల ఏకాగ్రత, మోటార్‌సినకల్స్, సమన్వయం.. వంటివి పెరుగుతాయి. ఒక చేతి కర్రల్ని మరొకరి కర్రలకి తగిలిస్తుంటే వచ్చే శబ్దానికి గాజుల గల గలలు, అందెల రవం, బృంద గానం తోడై వీనుల విందుని కలిగిస్తాయి. మనసు ఆనందంతో నిండి పోతుంది. ఇంకెందుకు ఆలో చన.. ఆడటం రాదనో సిగ్గనో ఓ మూలకి చేరకుండా అందరితో కలిసి పోండి.. ఆడి పాడండి! □

## ఇంట్లోనే కుంకుమ పువ్వు సాగు .. లక్షల ఆదాయం !



ఇంట్లోనేకుంకుమ పువ్వు సాగు..లక్షల ఆదాయం.. వ్యాపారం.. ఇప్పుడిది చాలామంది కెరీర్‌గా మారిపోయింది. తమ అభిరుచినే వ్యాపారంగా మార్చుకొని సక్సెస్ సాధిస్తున్న వారెంతోమంది! ఒడిశాకు చెందిన సుజాత అగర్వాల్ ఇదే కోవకు చెందుతారు. తనకున్న గార్డెనింగ్ అభిరుచినే వ్యాపార మార్గంగా మలచుకున్న ఆమె.. తన ఇంట్లోనే వివిధ రకాల కాయగూరలు పండిస్తోంది. మరోవైపు కుంకుమ పువ్వు కూడా సాగు చేస్తూ ఏడాది తిరిగేసరికి లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. కొన్నేళ్ల క్రితం వరకు గృహిణిగా సాధారణ జీవితం గడిపిన సుజాత.. ఇప్పుడు ఓ వ్యాపారవేత్తగా పేరు తెచ్చుకుంది. అంతేకాదు.. తాను పాటిస్తున్న వ్యాపార మెలకువల్నే పాఠాలుగా చెబుతూ ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపుతోంది.

అమ్మే నాకు స్ఫూర్తి! సుజాతకు చిన్నతనం నుంచే గార్డెనింగ్ అంటే మక్కువ. తన ఇంటి చుట్టూ రంగురంగుల పూల మొక్కలు పెంచేది. 'మా అమ్మను చూశాకే తోటపనిపై నాకు ఇష్టం పెరిగింది. అమ్మ మొక్కలు నాటేది. ఇలా పచ్చదనం మధ్య పెరిగిన నాకూ గార్డెనింగ్‌పై ఆసక్తి పెరిగింది. హోమ్ సైన్స్‌లో పిజి అయ్యాక పెళ్లి చేసుకున్నా. నా భర్త, అత్తింటి వారూ నా అభిరుచిని గౌరవించి నన్ను ప్రోత్సహించారు. దీనితో ఇంటి చుట్టూ ఎన్నో రకాల పూల మొక్కలు పెంచేదాన్ని. మల్లె, గులాబీ, బంతి, చామంతి, మందార.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రస్తుతం మా గార్డెన్‌లో ఉన్న పూల మొక్కల సంఖ్య 250కి పైమాటే పిల్లలకు ట్యూషన్లు చెప్పడం, ఒడిస్సీ నృత్యం నేర్ప అంటోంది సుజాత.

అప్పుడు వచ్చిన ఆలోచన! వ్యక్తిగతంగానైనా కెరీర్ పరంగానైనా, చాలామందికి కరోనా ముందు, తర్వాత అన్నట్లుగా మారిపోయింది. సుజాత లైఫ్ స్టైల్ కూడా అంతే! కోవిడ్ లాక్ డౌన్ కు ముందు ఓ సాధారణ గృహిణిగా, ట్యూటర్‌గా జీవితం గడిపిన ఆమె.. లాక్ డౌన్ పూర్తయ్యేసరికి వ్యాపారవేత్తగా మారిపోయింది. ఈ సమయంలో వచ్చిన ఆలోచనే తనను ఇటుగా అడుగులేయించిందంటోంది సుజాత. "లాక్ డౌన్ సమయంలో పిల్లలందరికీ ఇంటికే పరిమితమవడం వల్ల ఎక్కువగా ఖాళీ సమయం దొరికేది. దీనితో గార్డెనింగ్ గురించి మరిన్ని విషయాలు ఇంటర్నెట్‌లో శోధించా. అప్పుడే హైడ్రోపోనిక్స్ వ్యవసాయ పద్ధతి (మట్టి లేకుండా నీటితోనే పంట పండించడం) గురించి నాకు తెలిసింది. కానీ మూడో ప్రయత్నంలో సక్సేసయ్యా. నేను ఇంటి అవసరాలను తీర్చేగా ఇంకా మిగిలిపోయేవి. దీంతో వాటిని మార్కెట్లో అమ్మాలనుకున్నా. అయతే ఇదే సమయంలో క్యాబేజీ, బ్రకలీ, ఇతర ఆకుకూరలు.. వంటివి మా ప్రాంతంలో పండించేందుకు అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వాటిని దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుసుకున్నా.

**కుంకుమ పువ్వు సాగు..** నీ వల్ల కాదన్నారు! తాను పండించే కాయగూరలు, ఆకుకూరలకు డిమాండ్ పెరగడంతో తన వ్యాపారాన్ని మరింత విస్తరించిన సుజాత.. 'బ్లూమ్ ఇన్ హైడ్రో' పేరుతో ఓ సంస్థను ప్రారంభించి.. ఈ వేదికగా తన వ్యవసాయోత్పత్తుల్ని విక్రయించడం మొదలుపెట్టింది. ప్రస్తుతం తన ఇంట్లోనే హైడ్రోపోనిక్స్ విధానంలో దాదాపు 250 రకాల కాయగూరలు, మైక్రోగ్రీన్స్ సాగు చేస్తోందీ అగ్రి ఆంత్రప్రెన్యూర్. ఏరోపోనిక్స్ (గాలి ద్వారా, తేమతో కూడిన వాతావరణంలో పంటలు పండించడం) పద్ధతిలో కుంకుమ పువ్వు కూడా సాగుచేస్తోంది.

ఓసారి దైవారాధనలో ఉండగా ఆ పక్కనే ఉన్న కుంకుమ పువ్వు డబ్బా పై నా దృష్టి పడింది. దీన్ని ఇంట్లోనే సాగు చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. అయితే ఇందుకు అనుకూల వాతావరణం కశ్మీర్‌లో తప్ప మరెక్కడా ఉండదన్నారు చాలామంది. కానీ ఇంట్లో కూడా అధునాతన వ్యవసాయాన్ని ఉపయోగించి కుంకుమ పువ్వు సాగు చేయాలని నిరూపించాలనుకున్నా. ఈ అంచనానే దాదాపు రూ.11 లక్షలు ఖర్చు పెట్టి హ్యూమిడిఫైయర్, డీహ్యూమిడిఫైయర్, చిల్లర్, కుంకుమ పువ్వు బల్బుల్ని అమర్చడానికి ట్రేలు.. వంటివన్నీ తెప్పించుకున్నా. ఇలా వీటితోనే ఇంట్లో ఓ గదిలో కుంకుమ పువ్వు సాగుకు అనువైన వాతావరణం సృష్టించుకున్నా. కశ్మీర్ నుంచి కుంకుమ పువ్వు బల్బుల్ని తెప్పించుకొని ట్రేలో అమర్చారు. ఇలా తొలి విడతలో 450 గ్రాముల కుంకుమ పువ్వుల్ని సాగు చేశా. ఇలా క్రమంగా ఉత్పత్తి పెరుదుతూ వచ్చింది. ప్రస్తుతం ఏడాదికి రెండు విడతల్లో కిలో చొప్పున రెండు కిలోల కుంకుమ పువ్వు ఉత్పత్తి చేస్తున్నా. ఫలితంగా కిలోకు రూ.10 లక్షల చొప్పున సంవత్సరానికి రూ. 20 లక్షలకు పైగా ఆదాయం వస్తోంది. అంటూ చెప్పుకొచ్చింది సుజాత.

**వ్యవసాయమే అయినా..** చెమటోడ్చకుండా, వాతావరణ పరిస్థితుల్లో పంటలు పండాలని కోరుకుంటోంది నేటి యువతరం. అలాంటి వారికి హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్.. వంటి అధునాతన వ్యవసాయ పద్ధతులు చక్కగా నప్పుతాయి. అలా ఇప్పటివరకు నా దగ్గర దాదాపు 60 మందికి పైగా ఔత్సాహికులు ఆయా మైక్రోగ్రీన్స్, కుంకుమపువ్వు సాగు చేయడంపై శిక్షణ ఇచ్చారు. వీరిలో కొంతమంది సొంతంగా వ్యాపారాలూ ఉన్నాయి. భవిష్యత్తులో మరింతమందిని ఈ దిశగా ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. అంటోన్న ఈ మహిళా వ్యాపారవేత్త 'ఒడిశా శాఫ్రన్ లేడీ'గా పేరు తెచ్చుకుంది. ఓ కార్యక్రమంలో భాగంగా, 'స్వయంసిద్ధ సమ్మాన్' అవార్డు కూడా అందుకుందీ అగ్రిప్రెన్యూర్. □

## నేటి అలంకరణ

## శ్రీమహిషాసురమర్దిని



"మహిషమస్తక నృత్త వినోదిని
స్ఫుటరణన్మణి నూపుర మేఖలా
జననరక్షణ మోక్ష విధాయిని
జయతి శుంభ నిశుంభ నిషూదిని "

దసరా శరన్నవరాత్రుల్లో నవమి తిథిని మహర్నవమి అనికూడా అంటారు. మహిషాసురమర్దినిగా అమ్మవారు దర్శనమిస్తుంది. దేవీ నవావతారాలలో అత్యుగ్రరూపం మహిషాసురమర్దినీదేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్దినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా ఆశ్వయుజ శుద్ధనవమినే 'మహర్నవమి'గా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహ వాహనారూఢియై పాశం, పరుశు, త్రిశూలం, చక్రం, ఖడ్గం, విల్లు, ఆదిగా గల ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంతో దుర్గమ్మవారు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసురమర్దినీదేవీగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారు ఆ ఉగ్రరూపంతోనే పూర్వకాలంలో దర్శనమిచ్చేది. ఆ తల్లి ఉగ్రరూపాన్ని శ్రీ చక్రంలోకి ప్రతిపాదించి 'అయిగిరి నందిని నందిత మేథిని' అంటూ స్తుతిస్తూ స్తోత్రం చేశాడు. శంకరాచార్య స్వామివారు. దీంతో అమ్మవారు శాంతస్వరూపిణిగా సకల జీవకోటిని తన చల్లని చూపులతో అనుగ్రహిస్తోంది. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది.

**వస్త్ర అలంకారం:** మిరప పండు వర్ణం
**పుష్పాలు :** బకుల పుష్పం
**నివేదన :** కదంబం, చక్కెర పొంగలి
**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యైస్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. చండీ సప్తసతి హోమం చెయ్యాలి.

-భట్టిప్రోలు నటరాజ కుమార్

పిల్లలు

పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికి చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..

పరిచయం.. హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా



తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖం లోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

## వారిని ప్రోత్సహించండి..

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు. పడేయొద్దు.. పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దాన్ని పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. వాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవ తుంది. □

## జల్లించడం ఇక సులువు..

బియ్యం, గోధుమ, మైదా పిండిలతో రకరకాల వంటలు చేస్తుంటాం. ముఖ్యంగా కేక్‌లు, బిస్కెట్లు, కొన్ని రకాల స్వీట్ల తయారీకి పిండి బాగా మెత్తగా ఉండాలి. అలాంటప్పుడు పిండిని తప్పనిసరిగా జల్లించు కోవాల్సిందే. కానీ అప్పుడు ప్లేటు చుట్టుపక్కల కూడా పిండి పడిపోతుంది. దాంతో దాన్ని శుభ్రం చేసుకోవాల్సిన అదనపు పనీ పడుతుంది. అలాకాకుండా చేస్తుందీ కొత్తరకం జల్లెడ, దీంట్లో పిండి వేసి జల్లిస్తే.. బాగా మెత్తగా ఉండటంతోపాటు చుట్టుపక్కల



రావాలంటే..

## జలుబు తగ్గించే శొంఠి ..

ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెడుతుందట. మరి అవేంటో తెలుసుకుందామా! ✦.నెలసరి నొప్పులకు కారణమయ్యే ప్రోస్టాగ్లాండిన్ల స్థాయిలు తగ్గించే సమ్మేళనాలు శొంఠిపొడి ఉంటాయి. అందుకే రుతుక్రమ సమయంలో చిటికెడు ఈ పొడిని ఏ రూపంలో తీసుకున్నా మంచిదేనట. నొప్పి తీవ్రత తగ్గుతుంది. అంతేకాదు, మార్నింగ్ సిక్నెస్‌లో బాధపడేవారు రోజూ శొంఠి టీ తాగితే సమస్య దూరమవుతుంది. ✦ వర్షంలో తడిచినప్పుడే కాదు... వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఇవి కాస్తయినా అదుపులోకి రావాలంటే.. చిటికెడు శొంఠి పొడిని నీళ్లలో కలిపి మరగబెట్టండి. దానికి కాస్త తేనె కలిపి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతులో గరగరలతో పాటు సమస్య తగ్గుతుంది. ఇందులోనే కాస్త లవంగ పొడిని కూడా చేర్చుకుంటే శ్వాస కోస ఇబ్బందులూ తగ్గుతాయి. హాయిగా నిద్ర పడుతుంది. ✦ మందకొడిగా ఉండే వాతావరణంలో జీర్ణ సంబంధిత సమస్యలు వస్తుంటాయి. ఆకలి వేయదు. నోటికి రుచి ఉండదు. ఇలాంటప్పుడు వేడి వేడి అన్నంలో కాస్త శొంఠిపొడి, నెయ్యి వేసుకుని మొదటి ముద్ద తినండి. ఇది అజీర్తిని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది. బాలింతల్లో పాలు పడేందుకూ సాయం చేస్తుంది✦. శొంఠిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ అయిన జింజెరాల్స్, షోగోల్స్ ఆర్థరైటిస్ యిటిస్ అదుపులో ఉంచుతాయి. అనాల్జసిక్ లక్షణాలు... కండరాలు, కీళ్ల నొప్పుల్ని తగ్గిస్తాయి. □



## మొబైల్‌తో బరువు తగ్గిద్దాం ..



ఉదయం లేచిన దగ్గర్నుంచి.. రాత్రి పడుకునే దాకా మనలో చేతిలో ఎక్కువ సమయం ఉండేది మొబైలే. ఆఫీస్ పనులు, కాల్స్, సందేశాలు, కాలక్షేపం కోసం.. ఇలా అన్నింటికీ స్మార్ట్ ఫోనే ఆధారమైంది. అయితే మొబైల్‌ను ఇలా మనం ఒక వినోద వస్తువుగానే చూస్తాం. కానీ దీనితో సమాజ బరువు కూడా తగ్గచ్చంటు న్నారు నిపుణులు. తీసుకునే ఆహారం దగ్గర్నుంచి చేసే వ్యాయామాల దాకా..ఇలా ప్రతి విషయంలోనూ స్మార్ట్ ఫోన్ మనకు గైడ్ చేస్తుందంటున్నారు. బరువు తగ్గాలంటే చాలామందికి ఆహార, వ్యాయామ నియమాలే గుర్తొస్తాయి. అయితే ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ సహాయం తీసుకుంటే నిర్దేశిత లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చంటున్నారు నిపుణులు. మొబైల్‌లో మనం ఇన్‌స్టాల్ చేసుకొనే కొన్ని యాప్స్ /ట్రాకర్స్ ఇందుకు దోహదం చేస్తాయంటున్నారు.



**క్యాలరీలు.. కచ్చితంగా...** బరువు తగ్గే క్రమంలో కచ్చితమైన ఆహార నియమాలు పాటించడం చాలామందికి అలవాటే! ఈ క్రమంలో క్యాలరీలు తగ్గించి తీసుకోమంటారు నిపుణులు. అయితే మనం తీసుకునే ఆహారంలో ఎన్ని క్యాలరీలుంటాయో, బరువుకు తగ్గట్లుగా మనం ఎన్ని క్యాలరీలు తీసుకోవాలో కచ్చితంగా లెక్కించడం కష్టమే! కానీ 'క్యాలరీ ట్రాకింగ్ యాప్స్' ఈ పనిని సులభతరం చేస్తాయి. వాటిని ఇన్‌స్టాల్ చేసుకొని.. అందులో మీ బరువుకు సంబంధించిన సమాచారమంతా పొందుపరిస్తే.. మీ ఎత్తుకు తగ్గ బరువుండాలంటే అసలు మీరేం తినాలి? రోజూ ఎన్నిక్యాలరీలు తీసుకోవాలి? పోషకాలు మిస్సవకుండా ఏయే పదార్థాలు మెనూలో భాగం చేసుకోవాలి? వంటివనీనన యాప్ చెప్పేస్తుంది. ఈ సూచనల్ని ఫాలో అయ్యారంటే సులభంగా బరువు తగ్గేయచ్చు. అయితే మీరు డౌన్‌లోడ్ చేసుకొనే ముందు యాప్ రేటింగ్, రివ్యూలను ఓసారి పరిశీలిస్తే.. ఏది అత్యుత్తమమైందో మీకు అర్థమవుతుంది. ప్రస్తుతం ప్రజాదరణ పొందిన అలాంటి క్యాలరీ ట్రాకింగ్ యాప్స్‌లో మై ఫిట్‌నెస్ పాల్ ఒకటి. ఇందులో



క్యాలరీ కౌంటర్, ఫిట్‌నెస్ ట్రాకర్, డైట్ ప్లానింగ్, పోషకాహారానికి సంబంధించిన సమాచారం.. వంటి ఎన్నో అంశాల్ని పొందుపరిచారు. □

## చెలి చిట్కా

పుదీనా ఆకులను మెత్తగానూరి ప్రతీరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుటే గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల మొటిమలు మచ్చలు తగ్గుతాయి. □




## అంబ పండ్లు, కూరగాయలతో..



అమ్మవారి మహిమ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందేముంది? ఆ తల్లి దర్శించుకుంటే.. ఎలాంటి అలజడులు, ఆందోళనలైనా ఇట్టే తొలగిపోతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. దేవీనవరాత్రులలో పండ్లు, కూరగాయలతో అలంకరించిన దుర్గామాతను చూసి తరించండి.











## కళ తెచ్చే కనకాంబరం..



చిన్ననాటి జ్ఞాపకాల్ని గుర్తుచేసే పూల మొక్క కనకాంబరం. వాసన లేకపోయినా కంటికింపైన రంగుల్లో ఆకట్టుకుంట టాయివి. తేలిగ్గా ఉండి, మూడు నాలుగు రోజుల పాటు తాజాగా కనిపిస్తాయి. బతుకమ్మ పండక్కి ఈ పూలు దండల్లే ఆడపడచుల మనసుల్ని మురిపిస్తాయి. అయితే, సాధారణంగా కనకాంబరాలు అనగానే నారింజ, పసుపు రంగుల్లో ఉన్నవే ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ, నేరేడు, ఎరుపు లేత గులాబీ.. వంటి మరెన్నో వర్ణాల్లోనూ ఇవి దొరుకుతాయి. దాంతో ఒక్క బతుకమ్మ వేడుకలోనేకాదు..పెళ్లి, పేరంటం.. ఏదైనా సరే మూరైనా కనకాంబరాల మాల తలలో పెట్టుకోవాల్సిందే అనుకుంటారు ఒకప్పటితరం. ఇలా వీటని కేశాలంకరణకే కాదు, ఇతర అలంకరణలు, దేవుడి పటాలకు దండలుగానూ వాడుతుంటారు. అంతేనా, ఈ కనకాంబరం మొక్కల్లో ఔషదగుణాలు ఎక్కువట. ఆయుర్వేద వైద్యంలో దగ్గు, అల్సర్ నివారణా మందుల్లో వాడతారట. పుణెలోని మోడరన్ కాలేజీ నిర్వహించిన బయోటెక్నాలజీ పరిశోధనల్లో కనకాంబరాలకు సెల్‌ఫోన్‌పై పేరుకునే బ్యాక్టీరియాను తొలగించే శక్తి ఉందనీ తేలింది. □

# తెర

## నార్త్‌లో కాంతార 1 కి ఇంత ఓపెనింగ్స్ గ్యారెంటీనా?



పాన్ ఇండియా లెవెల్లో అవైటెడ్ గా ఉన్న పలు చిత్రాల్లో కన్నడ సెన్సేషనల్ చిత్రం కాంతార ప్రీక్వెల్ కూడా ఒకటి అని చెప్పాలి. దర్శకుడు, హీరో రిషబ్ శెట్టి తెరకెక్కించిన ఈ సినిమా ఈ దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది. అయితే హిందీలో గత చిత్రం వండర్స్ సెట్ చేసింది. దీనితో ఈసారి సినిమా కూడా అంతకు మించే పెర్ఫామ్ చేస్తుందని మొదట్లో చాలా మంది అనుకున్నారు కానీ మరీ అంత రేంజ్ లో కాకపోయినా కాంతార 1 కి నార్త్ బెల్ట్ లో డీసెంట్ ఓపెనింగ్స్ గ్యారెంటీ అన్నట్టు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

## మహాకాళి ఆశీస్సులతో 'పరాక్' అఫీషియల్ గా ప్రారంభం



శ్రీమురళి చిత్రం 'పరాక్' శ్రీ బండే మహాకాళి ఆశీస్సులతో ప్రారంభమైంది యంగ్ ఫిల్మ్ మేకర్ హాలేష్ కోగుండి శ్రీమురళి కొత్త చిత్రం 'పరాక్' కు దర్శకత్వం వహిస్తున్నారు.

శ్రీమురళి తొలిసారి దర్శకుడు హాలేష్ కోగుండిత'పరాక్' కోసం జతకట్టారు.

బగీరా విజయం తర్వాత, రోరింగ్ స్టార్ శ్రీమురళి 'పరాక్' కు సైన్ అప్ చేశారు. ఈ చిత్రం ముహూర్త వేడుక ఈరోజు బెంగళూరులోని బండి మహాకాళి ఆలయంలో జరిగింది, చన్నగిరి ఎమ్మెల్యే శివగంగ బసవరాజు ప్రారంభోత్సవం సందర్భంగా క్లాప్ కొట్టి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమురళి విలేకరులతో మాట్లాడుతూ.."పరాక్ ఒక వింటేజ్ స్టైల్ సినిమా. నా నెక్స్ట్ ప్రాజెక్ట్ కథ ఎంచుకోవడానికి దాదాపు 200 స్క్రిప్ట్‌లను విన్నాను. నేను గత రెండు సంవత్సరాలుగా'పరాక్' టీంతో ప్రయాణించాను. ఈ నెల నుండి షూటింగ్ ప్రారంభమవుతుంది. చరణ్ రాజ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తారు.

'పరాక్'చిత్రానికి హాలేష్ కోగుండి దర్శకత్వం వహిస్తారు. కొన్ని షార్ట్ ఫిలిమ్స్ కి పనిచేసిన తర్వాత ఖిపరాక్ఖి అతని తొలి ఫీచర్ ఫిల్మ్. ఈ చిత్రాన్ని బ్రాండ్ స్టూడియోస్ నిర్మిస్తోంది.

చరణ్ రాజ్ సంగీతం అందిస్తారు, సందీప్ వల్లూరి సినిమాటోగ్రఫర్, ఉల్లాస్ హైదూర్ ఆర్ట్ డైరెక్టర్. ఇంచార సురేష్ కాస్ట్యూమ్స్ డిజైనర్. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తారు మేకర్స్.



శ్రీముఖి

## మెగాస్టార్ బ్లాక్ బస్టర్ కౌబాయ్ 'కొదమసింహం'



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో సక్సెస్, జానర్ పరంగా చూస్తే ఒక ప్రత్యేకమైనదిగా "కొదమసింహం" సినిమాను చెప్పుకోవచ్చు. చిరంజీవి నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన "కొదమసింహం" సినిమాను రీ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు చిత్ర నిర్మాతలు. నవంబర్ 21వ తేదీన ఈ చిత్రాన్ని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్‌తో సరికొత్తగా రీ రిలీజ్ చేయబోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వర రావు ఈ ప్రకటన చేశారు.

మెగాస్టార్ చిరంజీవి కౌబాయ్‌గా నటించి ప్రేక్షకుల్ని అలరించిన "కొదమసింహం" సినిమాలో రాజ్‌కోటి మ్యూజిక్, మోహన్ బాబు కామెడీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. కె. మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీ విశ్వనాథ్ హీరోయిన్స్‌గా నటించారు. "కొదమసింహం' 'నప్రేక్షకుల్ని మరోసారి ఎంటర్ టైన్ చేసేందుకు రాబోతోంది.

## ఎపిక్ ఫాంటసీ డ్రామా 'గత వైభవ' టీజర్ రిలీజ్



ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవ. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు.

మేకర్స్ తాజాగా ఈ సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. చరిత్ర, పురాణాల నేపథ్యంలో రూపొందిన టీజర్ అద్భుతంగా వుంది. ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ పెర్ఫార్మెన్స్ లు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ సింపుల్ సుని కథని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేశారు. గ్రాండ్ విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ టీజర్ పై మంచి బజ్ క్రియేట్ చేశాయి. టీజర్ సినిమాపై చాలా క్యురియా సిటీ పెంచింది. నవంబర్ 14న ఈ చిత్రం విడుదల కానుంది. నటీనటులు: ఎస్ఎస్. దుశ్యంత్, అశికా రంగనాథ్, బ్యానర్: సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ ప్రొడ్యూసర్: దీపక్ తిమ్మప్ప, సునిస్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, లిరిక్స్, డైరెక్షన్: సింపుల్ సునిమ్యూజిక్: జూదా సాంధిసినిమాటోగ్రఫీ: విలియం జే డేవిడ్ ప్రొడక్షన్ డిజైన్: శివకుమార్, ఉల్లాస్ హైదూర్, రఘు మైసూరు, ఎడిటర్ : ఆశిక్ కుసుగొల్లి, విఎఫ్ఎక్స్ సూపర్వైజర్: నిర్మల్‌కుమార్

పీఆర్వో: వంశి - శేఖర్.

## శుక్రాచార్యులుగా అక్షయ్‌ఖన్నా ఫస్ట్‌లుక్

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వంలో ఆర్‌కెడి స్టూడియోస్ 'మహాకాళి' ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)లో తొలి చిత్రం హనుమాన్ పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ యూనివర్స్‌లో నెక్స్ట్ ఇన్‌స్టాల్మెంట్ మహాకాళి. దీనిని ఆర్‌కెడి స్టూడియోస్ బ్యానర్ పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మించారు. దుగ్గల్ సమర్పిస్తున్నారు. ప్రశాంత్ వర్మ క్రియేటర్, షోరన్నర్‌గా వ్యవహరిస్తుండగా, పూజ అపర్ణ కొల్లూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ఛావాలో ఔరంగజేబు పాత్రను అద్భుతంగా పోషించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళిలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇది ఆయనకి తెలుగులో తొలి చిత్రం. ఛావా విజయం తర్వాత ఆఫర్లు వెల్లువెత్తినప్పటికీ, కథ బలం, అతని పాత్ర డెప్త్ ద్వారా అక్షయ్ తన తెలుగు రిలీజ్ కోసం మహాకాళిని ఎంచుకున్నారు. అక్షయ్ పాత్రను పరిచయం చేస్తూ, సినిమాలోని అతని ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. హిందూ పురాణాలలో అసురుల గురువు శుక్రాచార్యుడు గా ఒక భారీ పర్వత కోట ముందు నిలబడి ఉన్నట్లు ప్రజెంట్ చేసిన లుక్ అదిరిపోయింది. తపోవ్రత వస్త్రాలు, చీకటినీ చీల్చే కాంతివంతమైన కళ్ళతో శుక్రాచార్యుడి రూపం అద్భుతంగా దర్శనమిస్తుంది. దేవతలూ - దానవులూ ఇద్దరి భవితవ్యాన్ని మలిచిన మహర్షిగా, ఆయనను చిత్రంలో అద్భుతమైన పాత్ర చూపించబోతున్నారు. శుక్రాచార్యుడు కేవలం ఋషి మాత్రమే కాదు, జ్ఞానం, విరోధం, విశ్వాధికారానికి ప్రతీకగా సజీవ చిహ్నంగా చూపించారు. సనాతన విద్యకు ఆచార్యుడు, మరణించిన వారిని బతికించగల మృతసంజీవని మంత్రం రహస్యం తెలిసిన శుక్రాచార్యుడు అసురుల ఆధ్యాత్మిక మార్గదర్శకుడు మాత్రమే కాదు, అపారమైన వ్యూహకర్త. ఈచిత్రానికి సంగీతాన్ని స్మరణ్ సాయి అందించగా, సినిమాటోగ్రఫీని సురేష్ రగుతు నిర్వహిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి వ్యవహరిస్తున్నారు. మహాకాళి చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటికే 50 శాతం షూట్ పూర్తి కాగా, డిసెంబర్ నాటికి మొత్తం ప్రొడక్షన్ పూర్తి చేస్తారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. విడుదల తేదీని త్వరలోనే



## 'రాజాసాబ్ 'ట్రైలర్ రిలీజ్




సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్న మూవీ. రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఈ ట్రైలర్ కోసం రెబల్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

వారివెయిటింగ్‌కు తెరదించుతూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో "రాజా సాబ్" ట్రైలర్ పండుగ ఫీస్ట్ ను అందిస్తూ రిలీజైంది. ఫన్, ఫియర్‌తోపాటు వింటేజ్ ప్రభాస్‌నుఆల్ట్రాస్టైలిష్‌గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్యఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్‌గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్‌తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం ఆసాధ్యం.'అభీ దేఖ్ లీజియో..' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్‌గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజాసాబ్‌లుక్‌లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి. మొసలితో ప్రభాస్ చేసిన ఫైట్, దుష్టశక్తులతో పోరాడే తీరు ట్రైలర్‌లో హైలైట్ గా నిలుస్తోంది. ఈ హారర్ ఎలిమెంట్స్ తో పాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్‌తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. "రాజా సాబ్" ట్రైలర్ లోని హై టెక్నికల్ వ్యాల్యూస్, సీజీ వర్క్స్ ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎంత అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మించిందో చూపిస్తున్నాయి. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి తను ప్రామిస్ చేసినట్లే రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో వింటేజ్ ప్రభాస్‌తో ఒక ఫుల్‌మీల్స్ లాంటి మూవీని హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా రూపొందించినట్లు ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 9న "రాజా సాబ్" వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంతోబాక్సాఫీస్‌రికార్డుల్లో రెబల్ స్టార్ ప్రభాస్ కొత్త రికార్డులు సృష్టించబోతున్నారు. భాస్, నిధిఅగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్, సంజయ్‌దత్, తదితరులు.

## 'శంకర వరప్రసాద్ గారు' తాజా సమాచారం




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. పూర్తి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో ఈ మూవీ అప్డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, దసరా పండుగ సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన మెగా అప్డేట్స్ ఇవ్వనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మెగా అప్డేట్స్ ఏమిటనేవి అక్టోబర్ 1న తెలియనున్నాయి.

## స్ట్రీమింగ్ కి వచ్చేసిన 'జూనియర్'

ఈ ఏడాది మన సౌత్ సినిమా దగ్గర మంచి డెబ్యూ ఇచ్చిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో కిరీటి రెడ్డి కూడా ఒకడు. మరి తాను హీరోగా యంగ్ అండ్ సెన్సేషన్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు రాధా కృష్ణ రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రం మాస్ యువతని మెప్పించి హిట్ అయ్యింది. ఇలా మొదటి సినిమా తోనే మంచి సక్సెస్ అందుకున్న ఈ జూనియర్ ఇప్పుడు ఏకంగా పది వారాల తర్వాత ఓటిటిలో సందడి చేసేందుకు వచ్చేసింది.

మరి ఈ సినిమా హక్కులు ఆహా, అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా అందులో ఈ చిత్రం నేటి నుంచి అందుబాటులోకి వచ్చేసింది. సో ఈ సినిమాని అప్పుడు మిస్ అయ్యి ఓటిటిలో చూద్దాం అనుకున్నవారు ఈ చిత్రాన్ని చూడొచ్చు. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని అందించగా వారాహి చలన చిత్ర బ్యానర్ వారు




### ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్' టీజర్ రిలీజ్

శుభ్ర ఆర్యన్ రమేష్ తో కలిసి విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రానికిప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా తమిళం, తెలుగు భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం టీజర్ ఈరోజు విడుదలైంది. ఒక థ్రిల్లింగ్ హత్య దర్యాప్తు, విష్ణు విశాల్ పాత్రను ఆసక్తికర ంగా పరిచయం చేస్తూ ఈ టీజర్ ప్రేక్షకులను డార్క్ అండ్ ఇంటెన్స్ వరల్డ్ ని తీసుకెళుతుంది. తనదైన శైలిలో విభిన్నమైన పాత్రతో, విష్ణు విశాల్ ఆకట్టుకున్నారు. 34 నెలల విరామం తర్వాత, విష్ణు విశాల్ ఈ శక్తివంతమైన టీజర్ తో సోలో లీడ్ గా కం బ్యాక్ ఇచ్చారు. రాట్ససన్' విజయం తర్వాత, విష్ణు విశాల్ మరోసారి ఖిఆర్యన్ఖి లో పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటించగా, సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్ అభిషేక్ జోసెఫ్ జార్జ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఒక యూనిక్ ఇన్వెస్టిగేటివ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందించబడిన ఈ చిత్రానికి దర్శకుడు ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. విష్ణు విశాల్ నటించిన నీ।ళి చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయిత. ఆర్యన్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ మ్యూజిక్ లాంచ్ అప్‌డేట్‌లు త్వరలో తెలియజేస్తారు.

ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## ప్రివెడ్డింగ్ షో నుంచి 'వయ్యారి' లిరికల్ వీడియో రిలీజ్




ట్రైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్ర ప్రీ వెడ్డింగ్ షో. బై 7.. , పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా సందీప్ అగరం, అశ్మితా రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్పనారావు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు .నవంబర్ 7న సినిమా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. టీజర్ వచ్చిన తరువాత సినిమాపై అంచనాలు పెరిగాయి. వెడ్డింగ్ ఫోటో గ్రాఫర్ చుట్టూ ఓ ప్రేమ కథ, ఓ వింత సమస్య, దాన్నుంచి జెనరేట్ అయ్యే కామెడీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక తాజాగా 'ప్రీ వెడ్డింగ్ షో ' నుంచి 'వయ్యారి వయ్యారి' అంటూ సాగే ఓ క్యాచీ లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సనారే సాహిత్యం అందరికీ అర్థమయ్యేలా, ఆకట్టుకునేలా ఉంది. ఇక యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ గాత్రం ఈ పాటకు మరింత ప్రత్యేకతను చేకూర్చింది. సురేష్ బొబ్బిలి బాణీ శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. 'వయ్యారి వయ్యారి' అంటూ సాగే ఈ పాటకు సంబంధించిన లిరికల్ వీడియో చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, లవ్ ట్రాక్ సినిమాలో హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. ఈచిత్రానికి కెమెరామెన్‌గా కె. సోమ శేఖర్, ఎడిటర్‌గానరేష్‌అడుప, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ప్రజుయ్ కొణిగారి పని చేశారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న మేకర్లు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించ నున్నారు. తారాగణం : తిరువీర్, టీనా శ్రావ్య, మాస్టర్ రోహన్ తదితరులు.

30-9-25 Tera page-8.qxd:30-9-25 Tera page-8.qxd 1/1/02 6:20 AM Page 1